Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 | సంచిక : 298 | శుక్రవారం | అక్టోబర్ 30, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No : 298 | Friday | 30 OCTOBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో..

సీఎం చంద్రబాబు పర్యటన



నీటమునిగిన పాలాలు... దెబ్బతిన్న కొబ్బరి చెట్లు పరిశీలన

» కోనసీమలో తుఫాన్ బాధిత రైతులకు ముఖ్యమంత్రి పరామర్శ » కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల్లో సీఎం ఏరియల్ సర్వే » ప్రాథమిక అంచనా ప్రకారం అర్నబ్ తుఫాన్‌తో రూ.4,600 కోట్ల నష్టం: సీఎం » రాష్ట్రానికి రేపు కేంద్ర బృందాలు... క్షేత్రస్థాయి పరిశీలనతో వాస్తవ నష్టం అంచనా : సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,ముమ్మిడివరం: అర్నబ్ తుఫాన్ కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పూర్తిస్థాయి అంచనాల అనంతరం ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందన్నారు. తుఫాన్ వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను వివరించామని తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు కేంద్ర బృందాలను శుక్రవారం రాష్ట్రానికి పంపనున్నట్లు కేంద్ర హోంమంత్రి తెలిపారని సీఎం అన్నారు. తుఫాన్ వల్ల ప్రాథమికంగా జరిగిన నష్టానికి సంబంధించిన నివేదికను ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు చెప్పారు. అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పర్యటించారు.

2 లో

కోనసీమ జిల్లాలోని వేట్లపాలెంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి, బాధిత రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అలాగే గచ్చకాయలపొర గ్రామంలో పునరావాస శిబిరాన్ని సందర్శించారు. అక్కడ వసతులు, ఏర్పాట్లను పరిశీలించారు. తుఫాన్ బాధితులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. వేట్లపాలెం గ్రామంలో నీట మునిగిన పొలాలను సందర్శించిన స్థానిక రైతులతో మాట్లాడారు. పంటకోతకు మరో 15 రోజులు మాత్రమే సమయం ఉండగా తుఫాన్ రావడంతో తీవ్రంగా నష్టపోయామని, దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.





ఆర్టీజీఎస్‌లో సమీక్షల పేరుతో చంద్రబాబు డ్రామా

అబద్ధాలు ప్రచారం చేస్తూ కేవలం ఆర్భాటం

» సీసీ కెమెరాల ద్వారా పంట నష్టం అంచనా ఎలా సాధ్యం?
» గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించండి
» రైతులు, ప్రజలకు తోడుగా, అండగా నిలబడండి
» వారితో ఉన్నామన్న తుపాన్ బాధితుల్లో కల్పించండి
» తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడండి
» పార్టీ నేతలు, నాయకులు, శ్రేణులకు వైయస్ జగన్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : అర్బబ్ తుపాన్ వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగినా, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం చూపుతోందని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు.ఆర్టీజీఎస్‌లో సమీక్షల పేరుతో డ్రామా చేస్తున్న సీఎం చంద్రబాబు, అబద్ధాలు ప్రచారం చేస్తూ కేవలం ఆర్భాటానికే పరిమితం అవుతున్నారని, ఆర్‌టీజీఎస్‌లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌తో పంట నష్టం అంచనా ఎలా సాధ్యం? అని నిలదీశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రజలు, రైతులకు తోడుగా, అండగా నిలబడాలని, వారితో ఉన్నామన్న భరోసా కల్పించాలని, తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడాలని వైయస్ జగన్ పిలుపునిచ్చారు. అర్బన్ తుపాన్ ప్రభావం, నష్టాలపై వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్, ఆ తుపాన్ ప్రభావిత జిల్లాల పార్టీ ల్యధ్యక్షులతో విషయాలు ఆరా తీశారు. పూర్తి వివరాలు తెలుసుకున్న ఆయన, పలు అంశాలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

వివరాలు 2లో..



తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

» డా.బిఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలకు 100 ప్రత్యేక బృందాలు » తొమ్మిది జిల్లాల నుంచి 475 మంది సిబ్బందితో టాస్క్ ఫోర్స్ » తాగు నీటి నాణ్యత పరీక్షలకు ప్రత్యేకంగా వాటర్ టెస్టింగ్ బృందాలు » రెండు జిల్లాలకు 48 మంది సాంకేతిక సిబ్బంది నియామకం » ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఏర్పాటు


ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అర్బబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచేందుకు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటయ్యాయి. తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు 475 మందితో కూడిన ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

2 పేజీలో..

ఈ రెండు జిల్లాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం మొత్తం 100 ప్రత్యేక బృందాలను కేటాయించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు 55 బృందాలు, పశ్చిమ గోదావరి జిల్లాకు

బంగాళాఖాతంలో అల్పపీడనం..

» కోస్తాంధ్రకు వర్ష సూచన !
» నవంబర్ 1, 2 తేదీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడటంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకో నున్నాయి. దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (APSDMA) వెల్లడించింది. ఈ వ్యవస్థ రానున్న 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. అనంతరం మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర పరిసరాల్లో వాయుగుండంగా మారే అవకాశముందని అంచనా వేసింది. కోస్తాంధ్రలో వర్షాలు -ఈ అల్పపీడనం ప్రభావంతో నవంబర్ 1, 2 తేదీల్లో కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల తీవ్రత, ఏయే ప్రాంతాలపై ఎక్కువ ప్రభావం ఉంటుందనే అంశాలపై రానున్న రోజుల్లో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తుఫాన్‌గా మారే అవకాశమెంత ?

వివరాలు 2లో..

చొక్కా మడత పెడతా అన్నందుకే ప్రజలు జగన్ మడత పెట్టారు

2 పేజీలో..



» రెచ్చగొట్టే ధోరణి విడనాడి ప్రజాస్వామ్యబద్ధంగా ఓట్లు అభ్యర్థించాలని జగన్ కు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హితవు.
» పుంగనూరు అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలి
» ప్రజాస్వామ్య పరిరక్షణకు స్థానిక ఎన్నికల్లో కూటమికి మద్దతివ్వాలి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, పుంగనూరు : అన్నమయ్య జిల్లా పుంగనూరు మున్సిపాలిటీలో ఏకగ్రీవంగా ఎన్నికైన కూటమి కౌన్సిలర్లకు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సహచర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి పుంగనూరు టీడీపీ కార్యాలయంలో ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని పుంగనూరు అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.


ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ‘చలో ఢిల్లీ మార్చ్’

» రాహుల్‌గాంధీ



ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడంతోపాటు ఓట్ల చోరీని అడ్డుకునేందుకు నవంబర్ 1న నిర్వహించనున్న ‘చలో ఢిల్లీ రామ్‌లీలా మార్చ్’లో ప్రజలంతా పాల్గొనాలని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గురువారం పిలుపునిచ్చారు.

- మిగతా 2లో..



మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పోలింగ్‌కు పటిష్ట పోలీసు బందోబస్తు





» డ్రోన్లు, సీసీటీవీలు, వీడియో చిత్రీకరణతో నిరంతర నిఘా » 36,351 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు » ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పోలింగ్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో పోలీసు బలగాలను మోహరించినట్లు తెలిపింది.పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

2 లో..



తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య
పనులకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

45 బృందాలను పంపనున్నారు. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల నుంచి మొత్తం 475 మంది సిబ్బందిని ఈ పనుల కోసం కేటాయించారు. క్షేత్రస్థాయిలో నాలుగేసి మంది సభ్యులతో బృందాలను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులను ముందుకు తీసుకువెళ్లనున్నారు. తుపాను కారణంగా గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో ఏర్పడిన నీటి నిల్వలను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్, క్లోరినేషన్ చేపట్టడం వంటి పనులకు ఈ ప్రత్యేక బృందాలు ప్రాధాన్యం ఇవ్వనున్నాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, జనావాసాల మధ్య నీరు నిలిచిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టనున్నాయి. భారీ వర్షాలు, వరద నీటి కారణంగా గ్రామాల్లో అపరిశుభ్ర పరిస్థితులు ఏర్పడి అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందస్తు నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేసేలా ఏర్పాట్లు చేశారు.

తాగు నీటి నాణ్యత పరీక్షలకు ప్రత్యేక బృందాలు : తుపాను ప్రభావిత గ్రామాల్లో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక వాటర్ టెస్టింగ్ బృందాలను కూడా ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. అందుకోసం కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలకు కలిపి 48 మంది సాంకేతిక సిబ్బందిని కేటాయించారు. ఈ బృందాల్లో డీఈ, ఏఈలు, కెమిస్టులు, మైక్రోబయాలజిస్టులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉంటారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తాగునీటి వనరులు, సరఫరా అవుతున్న నీటి నాణ్యతను అక్కడికక్కడే ఈ బృందాలు పరీక్షిస్తాయి. నీటి పరీక్షల్లో నాణ్యతకు సంబంధించిన ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించనున్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తారు. నీటి సరఫరాలో గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్దేలా చర్యలు చేపట్టనున్నారు. కలుషిత నీటి కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ బృందాలు ఏర్పాటయ్యాయి.తుపాను ప్రభావిత గ్రామాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ముఖ్యంగా తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న రెండు జిల్లాల్లో స్థానిక సిబ్బందికి అదనంగా ఇతర జిల్లాల నుంచి ప్రత్యేక బృందాలను పంపడం ద్వారా సహాయక, పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల్లో నీటి నిల్వలు తొలగించడం, మురుగు శుభ్రం చేయడం, తాగునీటి నాణ్యతను నిరంతరం పరిశీలించడం ద్వారా ప్రజారోగ్యానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం
చంద్రబాబు పర్యటన

పంటల బీమా చేయించారా లేదా అని ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీమా సౌకర్యం కల్పించినట్లు అధికారులు వివరించారు. దిగుబడి తగ్గితే బీమా ద్వారా పరిహారం అందుతుందని, రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వీలైనంత త్వరగా పరిహారం మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. తుఫాన్ కారణంగా కొబ్బరి చెట్లకు ఉన్న మువ్వ మొత్తం రాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని కొబ్బరి రైతులు వివరించారు. కొబ్బరి చెట్టుకు రూ.1,500, ఆయిల్‌పామ్ చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

బాధితులకు భరోసా... సమస్యల పరిష్కారానికి ఆదేశాలు
వేట్లపాలెంలో రైతులతో మాట్లాడిన అనంతరం ముఖ్యమంత్రి గచ్చకాయలపొర గ్రామంలో తుఫాన్ బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాన్ని పరిశీలించారు. బాధితులను పరామర్శించి వారికి అందుతున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులు ముందస్తుగా అప్రమత్తం చేసి తమను సహాయక శిబిరాలకు తరలించారని బాధితులు తెలిపారు. తుఫాన్ కారణంగా తాము నివసిస్తున్న పాకలు కూలిపోయాయని పలువురు మహిళలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పడిపోయిన పాకలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు నిబంధనల ప్రకారం పట్టాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. బోట్లకు రిజిస్ట్రేషన్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మత్స్యకారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, రిజిస్ట్రేషన్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం సమర్థంగా పనిచేసిందని ప్రశంసించిన ముఖ్యమంత్రి, అక్కడక్కడా ఉన్న సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే బాధితులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల ప్యాకెట్‌తో పాటు ఖర్చుల కోసం నగదు అందిస్తామని చెప్పారు.

30 వేల మందితో సమన్వయం : తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం రేయింబవళ్లు పనిచేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. సుమారు 30 వేల మంది అధికారులను సమాయత్తం చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత మేర తగ్గించడమే లక్ష్యంగా పనిచేశామని చెప్పారు. గతంలో సంభవించిన తుఫాన్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామన్నారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ ప్రభావంతో కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు పరిస్థితులను పర్యవేక్షించామని, రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ఆర్టీజీఎస్) ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో సమన్వయం చేసుకున్నామని వివరించారు. తుఫాన్ కారణంగా కూలిపోయిన చెట్లను తొలగించి రహదారులపై రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. టెక్నాలజీని వినియోగించి చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు. తుఫాన్ ప్రభావంతో కోనసీమ జిల్లాలోనే సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి వెయ్యి మంది విద్యుత్ సిబ్బందిని పంపించాలని కోరినట్లు తెలిపారు. అవసరమైతే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా సిబ్బందిని రప్పిస్తామని చెప్పారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి వీలైనంత త్వరగా సరఫరాను పునఃప్రారంభిస్తామని స్పష్టం చేశారు. టెలికమ్యూనికేషన్ వ్యవస్థను కూడా పునరుద్ధరిస్తున్నట్లు వివరించారు. తుఫాన్లు రావని, ప్రభుత్వం అతిగా జాగ్రత్తలు తీసుకుంటోందని కొందరు విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపడుతున్న సహాయక చర్యలపైనా రాజకీయంగా మాట్లాడేవారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. ప్రజల రక్షణ, సంక్షేమమే ప్రభుత్వానికి ముఖ్యమని పేర్కొన్నారు.

దీర్ఘకాల సమస్యలకూ పరిష్కారం : తుఫాన్ బాధితులను పరామర్శించేందుకు క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు కూడా తన దృష్టికి వచ్చాయని ముఖ్యమంత్రి చెప్పారు. పూడిక పేరుకుపోవడంతో నీరు సముద్రంలోకి వెళ్లక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చేపల వేటకు వెళ్లేందుకు మత్స్యకారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రకృతి విపత్తుల సమయంలోనే కాకుండా సాధారణ రోజుల్లోనూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన అందించడమే తన లక్ష్యమన్నారు. అర్నబ్ తుఫాన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అదనపు భారాన్ని మోపిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బాధితులకు సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్‌ను గత ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

విద్యుత్ శాఖ సిబ్బందికి సీఎం అభినందన : కాట్రేనికోన మండలంలోని వివిధ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంలోతుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్ని దగ్గరుండి పరిశీలించారు. చెయ్యేరులో మార్గమధ్యలో కాన్వాయ్ దిగి విద్యుత్ పునరుద్ధరణ పనులు పరిశీలించారు. వీలైనంత వేగంగా మరమ్మతులు చేసి గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు నిరంతరంగా శ్రమిస్తోన్న కార్మికులు, విద్యుత్ శాఖ సిబ్బందిని సీఎం అభినందించారు. ఈ పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీజీఎస్‌లో సమీక్షల పేరుతో చంద్రబాబు డ్రామా

ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..
అర్బన్ తుపాన్ ఇంకా పూర్తిగా తగ్గలేదు. ఎక్కడా నష్టం అంచనా జరగలేదు. ఎక్కడా పూర్తిగా సహాయ కార్యక్రమాలు లేవు. విద్యుత్ సరఫరా కూడా పునరుద్ధరణ లేదు. వాలంటీర్లు లేకపోవడం వల్ల గ్రామాల్లో పరిస్థితి దారుణంగా మారింది. ఆర్బీకేలు లేవు. ఉచిత పంటల బీమా లేదు. దీంతో వ్యవస్థలన్నీ దిగజారిపోయాయి. ఇంత జరుగుతున్నా చంద్రబాబు ఏమంటున్నారు. సీసీ కెమెరాల ద్వారా పంట నష్టం అంచనా చేస్తున్నారంట. ఇక్కడ ఆరీటీజీఎస్‌లో కూర్చుని మానిటర్ చేస్తే సరిపోతుందా? మరోవైపు పంట నష్టాలపై ఇష్టానుసారం లెక్కలు చెబుతున్నారు. ఒకసారి వరి పంట 1.70 లక్షల ఎకరాల్లోనూ, ఉద్యాన పంటలు 24 వేల ఎకరాల్లోనూ నష్టపోయాయని చెబుతారు. మళ్లీ సాయంత్రానికి ఆ లెక్కలన్నీ మారిపోతున్నాయి. ఎక్కడా సీరియస్‌నెస్ లేదు.

ప్రాథమిక సమాచారం ప్రకారం దాదాపు 12 లక్షల ఎకరాల్లో తీవ్ర నష్టం జరిగింది. కోనసీమ, ఉభయ గోదావరి, అనకాపల్లి జిల్లాల్లో వరి పంట నష్టం చాలా ఎక్కువగా ఉంది. వరి పంట ఇప్పుడు పొట్టకొచ్చింది. తుపాన్ వల్ల పంటలు మునిగిపోగా, రైతులకు చాలా నష్టం కలుగుతోంది. ఉచిత పంటల బీమా లేక నష్టం మరింత ఎక్కువైంది. ఇంకా కొబ్బరి, అరటి.. ఆక్వాకు చాలా నష్టం కలిగింది. ఏరియేటర్లు నడవక ఆక్వా పంట దెబ్బ తింది.

ఇవన్నీ కళ్లెదుటే కనిపిస్తున్నా, నష్టం పెద్దగా జరగలేదని ప్రచారం చేస్తున్నారు. అస్సలు పట్టించుకోవడం లేదు. వరి పంటలో ఎకరాకు రూ.40 వేలు, అరటిపై ఎకరాకు రూ.2 లక్షలు, ఆక్వా ఎకరాకు దాదాపు రూ.45 లక్షల వరకు నష్టపోతున్నా, ప్రభుత్వం చాలా తక్కువగా చూపే ప్రయత్నం చేస్తోంది.

గత ఏడాది మొంథా తుపాన్ వల్ల కలిగిన నష్టంలో దాదాపు రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పటికీ, ఇంకా ఇవ్వలేదు. సున్నా వడ్డీ పంట రుణాలు లేవు. ఉచిత పంటల బీమా లేదు. మొన్నటిదాకా కరవు. ఇప్పుడు తుపాన్. రెండింటి వల్ల రైతులకు చాలా నష్టం కలిగింది. తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో బలవన్మరణాలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు, ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి, అంటే 2024 జూన్ నుంచి ఒక్క రూపాయి సాయం చేయలేదు. నాడు మన ప్రభుత్వ హయాంలో ఏదైనా సీజన్‌లో పంట నష్టం జరిగితే, ఆ తర్వాత పంటకు ఉచిత విత్తనాలు ఇచ్చాం. ఇప్పుడు అది లేదు. అన్నదాత సుఖీభవలో మూడేళ్లలో రూ.60 వేలు ఇస్తామని చెప్పి కేవలం రూ.19 వేలు ఇచ్చి, రూ.41 వేలు బకాయి పడ్డారు. ఆర్బీకేలతో పాటు, ఈ--క్రాప్ నిర్వీర్యం చేశారు. సున్నా వడ్డీ పంట రుణాలు లేవు.

మరో వైపు కేజీ బియ్యం రూ.80 నుంచి రూ.90 వరకు ఉంది.
మొత్తం సిండికేట్‌గా మారి బియ్యం ఎగుమతి చేస్తున్నారు. సీజ్ ది షిప్ అన్నారు. సీజ్ లేదు. షిప్ లేదు. నాదెండ్ల మనోహర్. చినబాబుకు కమిషన్లు. వ్యాపారం చేసేది పయ్యావుల కేశవ్ తదితరులు. కృష్ణా, గోదావరి డెల్టాలో పండించిన పంటలు చేతికి రాక, ఇంకా నష్టం జరుగుతోంది. దీంతో బియ్యం ధరలు ఇంకా ఎంత పెరుగుతాయో అన్న భయం అందరిలో ఉంది. మనం ప్రతి అడుగులో తుపాన్ బ్యాధితులైన ప్రజలు, రైతులకు అండగా ఉండి, చేయి పట్టుకుని నడిపించాల్సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా జోన్--1 లో ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. అయినా ప్రతి చోటా మనం ప్రజలు, రైతులకు అండగా నిలబడాలి. రంగు మారిన ధాన్యం, తడిసిన ధాన్యం కొనిపించే ప్రయత్నం చేయాలి. తుపాన్ వస్తే ఒక్కరూ చనిపోకూడదు అంటారు. ఇక్కడ 8 మంది చనిపోయినా, చంద్రబాబు మాత్రం అంతా సవ్యంగా ఉందంటాడు. ఆర్‌టీజీఎస్‌లో కూర్చుని సీసీ కెమెరాల్లో చూసి, పంట నష్టం తెలుసుకున్నా అంటాడు. మొత్తం సహాయ కార్యక్రమాలు చూశానంటాడు. అందుకే ఇంత దారుణమైన పాలన గతంలో ఎక్కడా చూడలేదన్న వైయస్ జగన్.. గ్రామాల్లో రైతులు, ప్రజలకు తోడుగా, అండగా ఉండాలని, ఈ విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని దిశా నిర్దేశం చేశారు.

మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పోలింగ్‌కు
పటిష్ట పోలీసు బందోబస్తు

36,351 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు.. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల భద్రత కోసం మొత్తం 36,351 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. ఇందులో జిల్లాల్లో అందుబాటులో ఉన్న 32,276 మంది పోలీసు సిబ్బందితో పాటు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) నుంచి 2,730 మంది, ఇతర విభాగాల నుంచి 1,345 మంది సిబ్బందిని సమీకరించారు.

ఈ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించే పోలీసు బలగాల వివరాలు ర్యాంకుల వారీగా:
ఎస్పీలు - 34, అదనపు ఎస్పీలు - 52, డీఎస్పీలు - 152
సీఐలు/ఆర్ఐలు - 662, ఎస్ఐలు/ఆర్ఎస్ఐలు - 1,564
ఏఎస్ఐలు/ఏఆర్ఎస్ఐలు - 2,111, సివిల్ హెడ్ పోలీసు కానిస్టేబుళ్లు/ఏఆర్‌హెచ్‌సీలు - 4,505, సివిల్ పోలీసు కానిస్టేబుళ్లు/ఏఆర్‌పీసీలు - 17,017, హోంగార్డులు - 6,179

ఎన్నికల బందోబస్తులో భాగంగా వివిధ విభాగాలకు కేటాయించిన బలగాల వివరాలు..
రూట్ మొబైల్స్ - 1,543 బృందాలు/యూనిట్లకు 3,103 మంది
స్ట్రైకింగ్ ఫోర్సెస్ - 481 బృందాలకు 1,479 మంది
స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్ - 347 బృందాలకు 1,394 మంది
ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు - 405 బృందాలకు 415 మంది. చెక్‌పోస్టులు/స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ - 414 బృందాలకు 2,516 మంది రోడ్ ఓపెనింగ్ పార్టీలు - 933 మంది బ్యాలెట్ బాక్సుల స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రత - 111 కేంద్రాలకు 4,655 మంది పంపిణీ కేంద్రాల వద్ద బందోబస్తు - 525 మంది. ఇతర విధులు, షాడో పార్టీలు, డీఎస్పీ, అదనపు ఎస్పీ, ఎస్పీ రిజర్వ్ పార్టీలు, శాంతిభద్రతల పికెట్లు - 5,405 మంది. కమ్యూనికేషన్ విభాగం - 500 మంది, ఇలా 32,276 మంది పోలీసు సిబ్బందితోపాటు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) నుంచి 2,730 మంది, ఇతర విభాగాల నుంచి 1,345 మంది సిబ్బంది తో మొత్తంగా 36,351 మందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసిందని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

సున్నితమైన, అతి సున్నితమైన కేంద్రాలపై ప్రత్యేక నిఘా...
రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,372 పోలింగ్ స్టేషన్ లొకేషన్ల పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. వీటిలో అతి సున్నితమైన 671 కేంద్రాలకు 3,355 మంది, సున్నితమైన 1,233 కేంద్రాలకు 4,943 మంది పోలీసు సిబ్బందిని కేటాయించారు.

ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు..పోలింగ్ సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిం చినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్య కలాపాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించింది.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి...ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం పిలుపునిచ్చింది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరింది.ప్రతి ఓటరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తుందని స్పష్టం చేసింది.



బంగాళాఖాతంలో అల్పపీడనం..

ప్రస్తుతం అల్పపీడనంగా ఉన్న వాతావరణ వ్యవస్థ క్రమంగా బలపడి వాయుగుండంగా మారే అవకాశాలను వాతావరణ నిపుణులు పరిశీలిస్తున్నారు. ఇది తుఫాన్‌గా మారుతుందా? ఏ దిశగా పయనిస్తుంది? తీర ప్రాంతాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? అనే విషయాలపై ప్రస్తుతానికి స్పష్టమైన అంచనాకు రావడం సాధ్యం కాదు. రానున్న రోజుల్లో వెలువడే వాతావరణ బులెటిన్ల ద్వారా దీనిపై మరింత సమాచారం అందే అవకాశం ఉంది. ఇటీవల అర్నబ్ తుఫాన్ కారణంగా ఏర్పడిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో, తాజాగా మరో అల్పపీడనం ఏర్పడటం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ అల్పపీడనం తప్పనిసరిగా తుఫాన్‌గా మారుతుందని చెప్పలేమని, దాని తీవ్రత, కదలికలు, తదుపరి వాతావరణ పరిణామాలను బట్టి ప్రభావం అంచనా వేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. అల్పపీడనానికి సంబంధించిన పరిణామాలను ఇస్రో/ఐఎండీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ప్రజలు అధికారిక వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ, అధికారులు సూచించే జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ
కోసం 'చలో ఢిల్లీ మార్చ్'

ఈ మార్చ్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు చేపడుతున్న ఉద్యమమని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరుతో విసిగిపోయిన వారంతా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. పోలీసులు, లాఠీచార్జీలకు భయపడకుండా రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని రాహుల్ గాంధీ సూచించారు. అలాగే రాజకీయ విభేదాలను పక్కనపెట్టి విద్యార్థి సంఘాలన్నీ ఈ మార్చ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశం, ప్రజల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ఆలోచనలు, దృక్పథాలు ప్రమాదంలో ఉన్నాయని భావించేవారంతా తమతో కలిసి రావాలని కోరారు. దేశ ఆత్మను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకే ఈ యాత్రను నిర్వహిస్తున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

చొక్కా మడత పెడతా అన్నందుకే ప్రజలు జగన్ మడత పెట్టారు

ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల ప్రగతి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును కాపాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

గత మూడు దశాబ్దాల రాజకీయ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారు : గత మూడు దశాబ్దాలుగా పుంగనూరులో కొనసాగిన రాజకీయ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గతంలో ప్రజలకు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కూడా లేని పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణం ఏర్పడిందని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ నిర్ణయాన్ని వెల్లడించి, అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. పుంగనూరులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ నాయకత్వం మార్పును యువతతో పాటు ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి అన్నారు. నేటి యువత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, మెరుగైన మౌలిక సదుపాయాలను ఆశిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందని, గ్రామాల్లో రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, మెరుగైన రహదారి సదుపాయాలు, తాగునీటి సమస్య పరిష్కారం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రజాస్వామ్యంలో బెదిరింపులకు తావులేదు : వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చొక్కా మడత పెట్టా.. అంటూ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మంత్రి విమర్శలు చేశారు. రాజకీయాల్లో బెదిరింపులు, సవాళ్లు విసరడం కంటే ప్రజల ముందుకు వెళ్లి చేసిన అభివృద్ధి పనులను వివరించి ఓట్లు కోరడం ముఖ్యమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, వారి తీర్పును ప్రతి రాజకీయ పార్టీ గౌరవించాలని స్పష్టం చేశారు.రాజకీయాల్లో అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు ప్రేరేపించే ధోరణులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రజలు తమ ఓటు ద్వారా జగన్ ఒకసారి మడత పెట్టినా ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు.

ఆరు జడ్పీటీసీ స్థానాల్లో కూటమి విజయమే లక్ష్యం : పుంగనూరు నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌చార్జ్ వై. మధుసూదన్ నాయుడు నాయకత్వంలో కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరు జడ్పీటీసీ స్థానాలతో పాటు ఎంపీటీసీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని, కార్యకర్తలకు లేదా ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలి : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామాలకు అభివృద్ధి నిధులు, మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థుల విజయం దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతిని వేగవంతం చేయడానికి స్థానిక సంస్థలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రజలు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన కౌన్సిలర్లకు అభినందనలు : పుంగనూరు మున్సిపాలిటీలో ఏకగ్రీవంగా ఎన్నికైన కూటమి కౌన్సిలర్లకు ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సహచర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వై. మధుసూదన్ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, అక్టోబర్ 30, 2026

తుపాను అనంతర పరిశుభ్రతే ప్రజారోగ్యానికి తొలి రక్షణ!

❖ ప్రతి వీధి పరిశుభ్రంగా.. ప్రతి గ్రామం ఆరోగ్యంగా ఉండాలి
❖ తుపాను అనంతర పనుల్లో నిర్లక్ష్యానికి తావులేదు
❖ క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
అర్నబ్ తుపాను ప్రభావం తగ్గిన నేపథ్యంలో తుపాను అనంతరం పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణ, ప్రజల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఆదేశించారు. తుపాను ప్రభావం ముగిసినా అప్రమత్తత తగ్గించకూడదని, పారిశుధ్య లోపాల కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు పటిష్టంగా చేపట్టాలని స్పష్టం చేశారు. నగర, గ్రామీణ ప్రాంతాల్లో తుపాను కారణంగా ఎక్కడైనా చెత్తాచెదారం, బురద పేరుకుపోయినా, నీరు నిల్వ ఉన్నా యుద్ధప్రాతిపదికన తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా విజయవాడ నగరపాలక సంస్థ , జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో), జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఏ ంహెచ్వో) సమన్వ యం తో పనిచేయాలని ఆదేశించారు. రహదారులు, నివాస ప్రాంతాలు, మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి వనరుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసర మైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించడం వంటి చర్యలను నిరంతరం చేపట్టాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తుపాను అనంతర పరిస్థితుల్లో వ్యాధుల వ్యాప్తి అవకాశాలను పర్యవేక్షించాలని, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన కల్పించాలని, అవసర మైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే పరిస్థితులను గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. శుభ్రపరిచిన నీటి ట్యాంకుల సంఖ్య, వినియోగించిన బ్లీచింగ్ పౌడర్ పరిమాణం, తొలగించిన ఘన వ్యర్థాల పరిమాణం టన్నుల్లో, వినియోగించిన ఫాగింగ్ యంత్రాల సంఖ్య, ఫాగింగ్ నిర్వ హించిన ప్రాంతాల సంఖ్య వంటి వివరాలతో నివేదికలను సమర్పించాలన్నారు. తుపాను అనంతర పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.

అధైర్యపడవద్దు.. ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది: కలెక్టర్

గుణదలలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన

రైతులకు శాస్త్రవేత్తల కీలక సూచనలు, సలహాలు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
'ఆర్నబ్' తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు విజయవాడ శివారు గుణదల ప్రాంతంలో (మధురానగర్ వెనుక భాగం) నేలకొరిగిన వరి పంట పొలాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ మాట్లాడుతూ.. తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేసి రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పంట పొలాల్లో నిలిచిన మురుగునీటిని వెంటనే బయటకు తోడేలా తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం, ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు, వ్యవ సాయ అధికారులు పాల్గొన్నారు. నేలకొరిగిన వరి పైరును కాపాడుకునేందుకు శాస్త్రవేత్తలు రైతులకు పలు సాంకేతిక సూచనలు చేశారు. గింజ మొలకెత్తకుండా, నాణ్యత దెబ్బతినకుండా ఉండేందుకు పొలాల్లో 5% ఉప్పు నీటి ద్రావణాన్ని వెంటనే పిచికారీ చేయాలి. తెగుళ్లు, ఫంగల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు టిల్ట్ లేదా హెక్సాకోనాజోల్ వంటి మందులను పిచికారీ చేసుకోవాలి. నీటిలో పడిపోయిన వరి దుబ్బులను పైకి లేపి, నిలబెట్టి కట్టే ప్రయత్నం చేయడం ద్వారా గింజ రంగు మారకుండా, మరింత నష్టం వాటిల్లకుండా కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గరికపాడు కెవికె ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎ.సుబ్బిరామి రెడ్డి, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.రవి కిషోర్, క్రాప్ ప్రొడక్షన్ ఎస్ఎంఎస్ డాక్టర్ పి ఎం శివప్రసాద్, ప్లాంట్ ప్రొడక్షన్ ఎస్ఎంఎస్ డాక్టర్ ఎన్.రాజశేఖర్, వ్యవసాయ శాఖ టెక్నికల్ ఏవో ఎస్.వాణి, గుణదల వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, వి.వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

- నీటి నమూనాల పరీక్షను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:



అర్నబ్ తుపాను ప్రభావం తొలగిన నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తుపాను అనంతర పారిశుధ్య చర్యలు, సురక్షిత తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సా రించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. తుపాను అనంతరం గ్రామాల్లో తాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని, ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందిం చేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో పర్యటించారు. స్థానిక వాటర్ ట్యాంకు వద్ద నీటి నమూనాల పరీక్షల విధివిధానాలను పరిశీలించారు. తాగునీటి నమూనాల పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారు, నీటి నాణ్యతను నిర్ధారించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి అనే అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి నాణ్యతకు ప్రజల ఆరోగ్యానికి విడదీయలేని సంబంధం ఉందని, కలుషిత నీటి వినియోగం వల్ల విరేచనాలు, ఇతర వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా తుపాను అనంతరం వర్షపు నీరు, మురుగునీరు తాగునీటి వనరుల్లో కలిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థలోని ట్యాంకులు, పైపులైన్లు, ఇతర వనరులను క్రమం తప్పకుండా తనిఖీ చేయడంతోపాటు, అవసరమైన చోట్ల నీటి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం, అవసరమైన చోట్ల నిబంధనల ప్రకారం క్లోరినేషన్ చేపట్టడం, నీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ వెంట తిరువూరు ఆర్డీవో ఎ.కుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

"ఇంద్రకీలాద్రిపై శాస్త్రోక్తంగా సంకష్టహర చతుర్థి గణపతి హోమం"



ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి:
మానవులను సమస్త కష్టాల నుండి గట్టెక్కించే సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో సంకష్టహర చతుర్థి గణపతి హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. గణనాథుడికి అత్యంత ప్రీతిపాత్రమైన తిథులలో చవితి ప్రధానమైనదని, సంకటహర చతుర్థి పూజను నిష్ఠతో ఆచరించడం ద్వారా జాతకంలోని గ్రహదోషాలు, సమస్యలు సమసిపో యి సర్వకార్య సంకటములు తొలగి విజయాలు చేకూరు తాయనే పురాణోక్తిని అనుసరించి దేవస్థాన యాగశాలలో ఈ విశేష పూజలు జరిగాయి.ఆలయ వైదిక కమిటీ ఆధ్వర్యంలో అర్చకస్వాములు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, దివ్యాభిషేకాలు నిర్వహించి, శాస్త్రోక్తంగా హోమ కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. లోక క్షేమాన్ని, భక్తజనుల ఆయురారోగ్య ఐశ్వర్యాలను కాంక్షిస్తూ సాగిన ఈ హోమంలో పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



పెదప్రోలులో తుఫాను పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన విక్కుర్తి

దెబ్బతిన్న పంటల పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు గ్రామంలో గురువారం తుఫాను పునరావాస కేంద్రాన్ని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పరిశీలించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాల్లోని చిన్నారులు, వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అధికారులు సూచించిన విధంగా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్న తర్వాతే తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని బాధితులకు విజ్ఞప్తి చేశారు.ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో వీచిన బలమైన ఈదురుగాలులు, కురిసిన భారీ వర్షాలకు మోపిదేవి మండలంలోని బొబ్బర్లంక, కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామాల్లో వందలాది ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. పసుపు, కంద తదితర వాణిజ్య పంటలకు కూడా నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో గురువారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు స్థానిక టీడీపీ నాయకులు, రైతులతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన అరటి చెట్లు, దెబ్బతిన్న అరటి గెలలు, పసుపు, కంద తదితర పంటల పరిస్థితిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటలకు జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సాగు కోసం పెట్టుబ డులు పెట్టి, పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టపోవాల్సి రావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా అరటి సాగుపై ఆధారపడిన రైతులకు వందలాది అరటి తోటలు దెబ్బతినడం వల్ల భారీ నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని అరటి సాగు కోసం రైతులు చేసిన పెట్టుబడులు, ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ ఖర్చులు వృథా అయ్యే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు పసుపు, కంద వంటి వాణిజ్య పంటలు దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు . సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, దెబ్బతిన్న అరటి తోటలు, పసుపు, కంద తదితర పంటలను పరిశీలించి నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని సూచించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను పారదర్శకంగా నమోదు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ పర్యటనలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పంటల నష్టంకు ఆర్థికసహాయం అందించనున్న ప్రభుత్వం





ప్రజాభూమి, కృష్ణాజిల్లా బ్యూరో:
తుఫాను ప్రభావం వల్ల కృష్ణా జిల్లాలో పంట నష్టం అపారంగా జరిగింది. వ్యవసాయాధికారులు పంట నష్టం అంచనా వేయడానికి, ఏఏ మండలాల్లో ఏఏ పంటలకు నష్టం జరిగిందీ తెలుసుకోవడానికి బృందాలుగా ఏర్పడి అంచనా వేస్తున్నారు. పునరావాస కేంద్రాలలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా తాగునీరు, ఆహారం సకాలంలో అందిస్తున్నారు. అందుకు ప్రభుత్వ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది, స్వచ్ఛందంగా పలువురు ముందు కొచ్చి సహాయం చేస్తున్నారు.చాలా చోట్ల విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఈ రోజు, రేపటికల్లా కృష్ణాజిల్లా అంతటా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరగడానికి అధికారులు, సిబ్బంది శ్రమిస్తున్నారు.
తుఫానువల్ల ఇళ్లకు ఏ మేరకు నష్టం వాటిల్లిందీ అధికారులు అంచనా వేస్తున్నారు. వరిపొలాల్లో నీరు నిల్వ వుండకుండా తోడించు కోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.పంటల నష్టం వల్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం ఖచ్చితంగా సహాయం అందిస్తుందని చెబుతున్నారు.నష్టపరిహారం: పత్తి, గోధుమ పంటలకు ఎకరాకు 25 వేలు, చెరకు పంటకు 25 వేలు, వరి పంటకు 20 వేలు, సజ్జ, మినుము, పెసర, మొక్కజొన్న, రాగి, శనగ, సోయాబీన్, పొద్దుతిరుగుడుకు 15 వేలు, అరటి, పసుపు, మామిడి, డ్రాగన్ ఫ్రూట్‌కు ఎకరాకు 35 వేలు, కూరగాయలు, బొప్పాయి, టమాటా, పైనాపిల్‌కు 25 వేలు, తమలపాకు తోటలకు ఎకరాకు 75 వేలు, కొబ్బరి, ఆయిల్‌పామ్ ఒక్కో చెట్టుకు 15 వేలు చొప్పున సహాయం అందించనున్నట్లు తెలుస్తున్నది.

తుఫాన్ బాధితులకు అండగా కూటమి అభ్యర్థి నాగరాజు

11వ వార్డులో ప్రజలకు పాల ప్యాకెట్ల పంపిణీ







మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి
అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్న నేప థ్యంలో మానవతా దృక్ప థంతో స్పందించిన మచిలీపట్నం నగరం లోని 11వ వార్డు కూటమి అభ్యర్థి నాగరా జు వార్డు ప్రజలకు పాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ము ఖ్యంగా చిన్నపిల్లలకు పాలు అందక ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టి, అవసరమైన వారికి పాలు అందజేసేలా ఏర్పాట్లు చేశారు.తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేని వర్షాలు, వరద నీటి సమ స్యలు, రవాణా అంతరాయాల వల్ల నిత్యావసర వస్తువుల సమీకరణలో ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో చిన్నారులకు అవసరమైన పాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కో వడం ద్వారా వార్డు ప్రజలకు కొంత ఉపశమనం కల్పించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారో గ్యంతో బాధపడుతున్న వారు ఇబ్బం దులు ఎదుర్కోకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆపద సమయంలో ఒకరికొకరు తోడుగా నిలిచి, మానవతా విలువలను చాటుకోవాలని పిలుపునిచ్చారు.తుఫాన్ వంటి విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు సాధ్యమైనంత సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన సూచించారు.ప్రజలకు అవసరమైన సమయంలో స్పందించి పాల ప్యాకెట్లను పంపిణీ చేయడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం!

నగదు పోగొట్టుకున్న కూలీకి తిరిగి అందజేత

రిపోర్టర్ బొడ్డు లింగయ్య నిజాయితీకి అభినందనలు..



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :
ఒకవైపు తుఫాను ప్రభావం.. మరోవైపు కూలి పనులు చేసుకుంటేనే కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి.. అలాంటి సమయంలో కష్టపడి సంపాదించిన నగదు చేతి నుంచి జారిపోతే ఆ బాధ వర్ణనాతీతం. అయితే, పోగొట్టుకున్న డబ్బు తిరిగి చేతికి అందడంతో ఆ నిరుపేద కూలీ ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. తనకు దొరికిన నగదును సొంతం చేసుకోవాలనే ఆలోచన చేయకుండా బాధ్యతగా వ్యవహరించిన రిపోర్టర్ నిజాయితీని పలువురి ప్రశాంశించారు.ఆర్నబ్ తుఫాను ప్రభావంతో మచిలీపట్నంలో వర్షాలు కురిసిన నేపథ్యంలో, వర్షం తగ్గిన సమయంలోనూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాంబాబు అనే వ్యక్తి రెండు రోజులు చేసిన పని కూలి తీసుకుని తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ నింపించుకునేందుకు రెవెన్యూ పెట్రోల్ బంకు వద్దకు వెళ్లాడు. పెట్రోల్ నింపించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో ఆయన వద్ద ఉన్న రూ.6 వేల నగదు పొరపాటున జారి పడిపోయాయి. తన వద్ద ఉన్న డబ్బులు పోవడంతో బాధితుడు ఆందోళన చెందాడు.ఇదే సమయంలో పెట్రోల్ కోసం బంకు వద్దకు వెళ్లిన రిపోర్టర్ లింగయ్య కు ఆ నగదు కనిపించింది. ఆ డబ్బు ఎవరో కష్టపడి సంపాదించినదని భావించిన ఆయన, నగదును తన వద్ద ఉంచుకోకుండా వెంటనే పెట్రోల్ బంకు యాజమాన్యానికి అప్పగించారు. పోగొట్టుకున్న వ్యక్తికి నగదును తిరిగి అందజేయాలనే ఉద్దేశంతో బంకు యాజమాన్యం కూడా బాధ్యతగా వ్యవహరించింది. బాధితులు పెట్రోల్ బంకు వద్దకు వచ్చి జరిగిన విషయాన్ని బంకు యాజమాన్యం కు వివరించాడు ఈ క్రమంలో గురువారం పెట్రోల్ బంకు యాజమాన్యం సమక్షంలో రిపోర్టర్ లింగయ్య చేతుల మీదుగా రూ.6 వేల నగదును బాధితుడు రాంబాబుకు తిరిగి అందజేశారు. పోగొట్టుకున్న డబ్బు తిరిగి అందడంతో రాంబాబు సంతోషం వ్యక్తం చేశారు. తన కష్టాన్ని అర్థం చేసుకుని నగదును తిరిగి అందించడంలో సహకరించిన రిపోర్టర్ లింగయ్య కు, పెట్రోల్ బంకు యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.డబ్బు సంపాదించడం కంటే.. ఎదుటివారి కష్టాన్ని గుర్తించి తిరిగి అందించడం గొప్ప గుణమని ఈ ఘటన చాటిచెప్పింది.

జిల్లా కోర్టు సెంటర్ సాయిబాబా టెంపుల్ దగ్గర రెండవ రోజు కూడా తగ్గని వర్షపు నీరు



మచిలీపట్నం, ప్రజా భూమి ప్రతినిధి
నగరంలోని జిల్లా కోర్టు సెంటర్‌లో వర్షపు నీరు రెండో రోజు కూడా తగ్గక పోవడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. నీటిలో గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులు అప్ర మత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని, పాదచారులు నీటిలో నడిచేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని స్థానికులు సూచిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిలిచిన నీటిని తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అవనిగడ్డ మూడవ వార్డులో విక్కుర్తి జయలక్ష్మి ఎన్నికల ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
అవనిగడ్డ మూడవ వార్డులో అవనిగడ్డ మండల కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిని విక్కుర్తి జయలక్ష్మి, స్థానిక జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి గుడివాక శేషు బాబుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలు సుకుని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఓట్లు అభ్యర్థిం చారు.
ఈ సందర్భంగా వారు స్థానికులతో మాట్లాడి, కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ, తమకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



అవనిగడ్డ మండల అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 30 అక్టోబర్ 2026



తుఫాన్ నష్టాలను అంచనా వేసి

రైతులకు పరిహారం ఇవ్వాలి

- పెనికేరు, పినపల్ల, చింతలూరు, సూర్యారావుపేటలో పంట నష్టాల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

అర్నబ్ తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పెనికేరు, పినపల్ల, చింతలూరు, సూర్యారావుపేట గ్రామాల్లో పర్యటించిన ఆయన తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు, కౌలు రైతులను పరామర్శించారు. పంట నష్టాల కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పంట నష్టాలను అంచనా వేయాలని కోరారు. నష్టపోయిన అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని, కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిహారం మంజూరులో జాప్యం చేయకుండా తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కష్టకాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని చిర్ల జగ్గిరెడ్డి భరోసా ఇచ్చారు.

బత్తుల లక్ష్మీ బాల కోటేశ్వరికి బ్రహ్మరథం

- ప్రచారంలో ప్రజల నుండి అనూహ్య స్పందన



ప్రజాభూమి ప్రతినిధి నూజీవీడు

నూజీవీడు మున్సిపల్ ఛైర్మెన్ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మీ బాల కోటేశ్వరి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. నూజీవీడు మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులలో ఆమె ఇంటింటికి ప్రచారం చేపట్టగా ప్రజలు ఆమెకి ఎక్కడి కక్కడే బ్రహ్మరథం పడుతున్నారు. బత్తుల లక్ష్మీ బాల కోటేశ్వరికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుంది. నిన్నటి వరకు పోటీ ఏమి ఉండదు ఏవో నామమాత్రంగా ఓట్లు చీల్చుతారనే ప్రచారం నుండి ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా ఆమె ప్రస్తుతం నిలుస్తున్నారు. సంఘ సేవకురాలు దివంగత బత్తుల వీరమ్మ వారసురాలుగా ఆమె రాజకీయ ఆరగేట్రం చేశారు. నూజీవీడు మున్సిపల్ ఛైర్మెన్ పదవి ఎస్సీ జనరల్ అయ్యింది. అసలైన హిందు మాల మహిళ అయిన బాల కోటేశ్వరి ఛైర్మెన్ గా ఎన్నికయితేసమర్థవంతమైన నీతి నిజాయితీ గల పాలనను అందిస్తారనే అభిప్రాయం ప్రజలలో వ్యక్తం అవుతుంది. హిందూ మాలగా ఉంటూ శుభమాల సంస్థలో అనేకమంది పేద విద్యార్థులకు డ్రస్సులు పుస్తకాలు కొనివ్వడంతో పాటు, నూజీవీడుకి రిటైర్డ్ అయిన వచ్చిన తర్వాత రెండు సంవత్సరాలపాటు బాలోత్సవంనిర్వహించడమే కాకుండా ఆమె మాతృమూర్తి బత్తుల వీరమ్మ పేరు మీద ఉన్న చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రతి ఉగాదికి సాహిత్య సేవా పురస్కారాలు నగదు బహుమతి ఇవ్వడమే కాకుండా స్వచ్ఛంద సేవా సంస్థ అయినటువంటి మానవతా సంస్థలో కూడా ఒక భాగంగా ఉంటూ ఎక్కడ ఎవరికి ఏ సహాయం అవసరమో కావలసిన వారిని ఆదుకుంటూ ఆమె మాతృమూర్తి బాటలోనే నడుస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో ఉన్న హిందూ మాల సత్రానికి ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడి అక్కడ కూడా తనదైన శైలిలో ఎంతోమందికి సహాయ సహకారాలు చేస్తూ సత్రం యొక్క అభివృద్ధికి కృషి చేస్తూ ఉన్నారు. ఇలా చెప్పుకుంటే ఎన్నో సేవా కార్యక్రమాలను ఆమె నిత్యం కొనసాగిస్తున్నారు. సేవాబావం కలిగిన బత్తుల లక్ష్మీ బాల కోటేశ్వరికి మున్సిపల్ ఛైర్మెన్ గా ఎన్నికయితే ఎటువంటి అవినీతికి చోటులేకుండా అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తు అందరికి ఆదర్శంగా నిలుస్తారని ప్రజల మనోగతంగా ఉంది. ఉన్నత విలువలు కలిగిన లక్ష్మీ బాల కోటేశ్వరికి అన్నీ వర్గాల మద్దతు పార్టీలకి అతీతంగా లభిస్తుంది. వచ్చే నెల 1 వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు మద్దతుతో విజయడంకా మోగించడం పక్కా అని పట్టణ వాసులు తమ ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ప్రచారంలో కాంగ్రెస్ జెడ్పిటిసి అభ్యర్థి సుశీల

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



తాళ్లపూడి కాంగ్రెస్ జెడ్పిటిసి అభ్యర్థి కొడమంచిలి సుశీల స్వగ్రామం పైడిమెట్టలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

కుటుంబ సభ్యులు వెంట రాగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. సుశీల భర్త కొడమంచిలి చంద్ర శేఖర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు. రాష్ట్రంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కొరకు పార్టీ జెండా చేత పట్టుకుని శేఖర్ ప్రచారం చేసేవారు. తాళ్లపూడి జెడ్ పి టి సి ఎస్ సి మహిళకు కేటాయించడం తో కాంగ్రెస్ పార్టీ శేఖర్ నిబద్ధతను గుర్తిస్తూ కొడమంచిలి సుశీలకు పార్టీ మ్యాండెట్ అందించింది.

దీంతో ఆమె ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని నిలబెట్టడానికి కొడమంచిలి చంద్ర శేఖర్ కృషి చేస్తున్నారని చెప్పవచ్చు.

ఆర్నాబ్ తుఫాన్ బీభత్సం.. అపార నష్టం చిత్ర మాలిక

ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు

బంగాళా ఖాతం లో ఏర్పడ్డ ఆర్నాబ్ తీవ్ర తుఫాన్ దెబ్బకు రైతాంగానికి కాకుండా అందరికీ కోలుకోలేని నష్టం మిగిల్చింది. 27వ తేదీ ఆరు గంటలకు ప్రారంభమైన తుఫాన్ ప్రభావం 28వ తేదీ సాయంత్రం 6గంటల వరకు విలయ తాండవం చేసింది.


ఏకంగా 140 కిలోమీటర్ల స్పీడుతో వీచిన భికర గాలులు ప్రకృతి బీభత్సం సృష్టించింది. ఎక్కడ చూసినా కొబ్బరి చెట్లు గాలులు దెబ్బకు విరిగిపడ్డాయి. కొన్ని చెట్లు కోకటివేలతో పడిపోయాయి. అరటి చెట్లయితే నామరూపాలు లేకుండా పడిపోయాయి. ఒకటి రెండు నెలల్లో పంట చేతికొచ్చే పంట చేతికొచ్చే వరిచేలు నెలకొరిగి పోయాయి. ఇక రొయ్య, చేప సాగు రైతు లకు తుఫాన్ భీబత్సం భారీ నష్టం కలుగ చేసింది. ఈ తీవ్ర వాయుగుండ ప్రభావం రైతంగానికి నష్టం వేల కోట్లు రూపాయలు ఉంటుంది అని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పంటల బీమా వర్తింప చేయాలనిరైతంగం కోరుతున్నారు. భారీ వృక్షాలు కోకటివేలతో పడిపోవడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. వాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా విద్యుత్ లేకపోవడంతో ప్రజలంతా అంధకారంలోనే మగ్గాల్సి వస్తుంది వెంటనే విద్యుత్తు పునరుద్ధరించాలని కోరుతున్నారు.



కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో సంచలనం

- నగరాన్ని సుందరంగా,అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి లివిన్ క్రిస్టియన్, కార్పొరేటర్ అభ్యర్థి హేమంత్ కుమార్‌కు మద్దతుగా రాజనాల రామ్మోహన్రావు ప్రచారం

ప్రజాభూమి ఏలూరు



నగరంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీయాల్లోనూ సంచలనం సృష్టించవచ్చని ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు స్పష్టం చేశారు.నగర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి,పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.నగరంలోని విద్యానగర్ ప్రాంతంలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఏలూరు కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి బురదగుంట లివిన్ క్రిస్టియన్,కార్పొరేటర్ అభ్యర్థి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని,హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు మాట్లాడుతూ ఏలూరు నగరాన్ని సుందరంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు అవినీతి రహిత నగరంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.నగర అభివృద్ధిపై స్పష్టమైన ఆలోచన, ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన యువకుడు, ఉత్సాహవంతుడైన మేయర్ అభ్యర్థి లివిన్ క్రిస్టియన్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు.నగరంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు,అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.యువ నాయకత్వానికి ప్రజలు మద్దతుగా నిలిస్తే ఏలూరు నగరాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.నగర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తంపై ఓటు వేసి మేయర్ అభ్యర్థి బురదగుంట లివిన్ క్రిస్టియన్‌తో పాటు కార్పొరేటర్ అభ్యర్థి హేమంత్ కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని రాజనాల రామ్మోహన్రావు పిలుపునిచ్చారు.ఏలూరులో కాంగ్రెస్ పార్టీ విజయం రాష్ట్ర,జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామాలకు దారితీస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారాన్ని పక్కనపెట్టి ప్రజాసేవలో కూటమి శ్రేణులు

- మంత్రి నిమ్మల పిలుపుతో తుఫాన్ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



ఆర్నాబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించి బాధితులకు అండగా నిలిచారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోను, కష్టకాలంలో ఉన్న బాధితులకు అండగా నిలిచేలా సేవా కార్యక్రమాల నిర్వహించాలని కూటమి శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం కంటే విపత్తు సమయంలో బాధితులకు సేవ చేయడమే ముఖ్యమని దిశానిర్దేశం చేశారు. దీంతో పాలకొల్లు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కూటమి అభ్యర్థులతో పాటు నాయకులు, కార్యకర్తలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. యలమంచిలి మండలంలోని మేడపాడు, ఆర్య పేట గ్రామాల్లో కూటమి శ్రేణులతో కలిసి మంత్రి నిమ్మల బాధితుల ఇళ్లకు వెళ్లి భోజన పొట్లాలను పంపిణీ చేశారు. తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఇటువంటి కష్టకాలంలో ఎన్నికల ప్రచారాన్ని పక్కనపెట్టి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుతో పార్టీ శ్రేణులు, కూటమి అభ్యర్థుల సైతం పాల్గొంటున్నారన్నారు. అవసరమైనచోట్ల భోజనాలు ఏర్పాటు చేయడం, రహదారులపై పడిన చెట్ల , విద్యుత్ స్తంభాల తొలగింపు పనుల్లో కూటమి శ్రేణులు అధికార యంత్రాంగానికి సహకరిస్తున్నారు అన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయి తాగునీటి, ఇతర అవసరాలకు ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో జనరేటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందేలా అవసరమైన సహాయం అందించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. విపత్తు సమయంలో ప్రజలకు అండగా నిలిచి సేవా కార్యక్రమాలు చేపట్టిన కూటమి శ్రేణులను మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు

- పోస్టల్ బ్యాలెట్ ముద్రణ, బ్యాలెట్ పెట్టెల శుభ్రతపై ప్రత్యేక దృష్టి



ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

నవంబర్ 5న జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముమ్మరంగా చేపడుతున్నట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి ఈ.వి. విలియమ్స్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఎన్నికల కోసం వినియోగించే బ్యాలెట్ పెట్టెలను శుభ్రం చేయించడం, వాటిని ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేయడం వంటి పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన సామగ్రిని ముందుగానే సిద్ధం చేసి, నిర్దిష్ట తేదీన ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు విలియమ్స్ వివరించారు.

చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- పెదపాడు ఎస్సై ఆర్ శ్రీను



ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు.

ఏలూరు జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత పకడ్బందీగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు పోలీస్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో ముందస్తు చర్యలలో భాగముగా పెదపాడు ఎస్సై ఆర్. శ్రీను పోలీస్ సిబ్బంది సమస్యాత్మక గ్రామమైన అప్పన్నవీడు లో ప్రత్యేక ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యంలో సర్వసాధారణమని, ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల కోసం పచ్చని పల్లెటూర్లలో రాజకీయ పార్టీల పేర్లు చెప్పుకుంటూ వర్గాలుగా విడిపోయి పరస్పర వైషమ్యాలు పెంచుకోవడం మంచిది కాదని హితవు పలికారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అందరూ సంయమనం పాటించాలని కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, డబ్బు లేదా కానుకలు పంచడం, అక్రమంగా మద్యం రవాణా చేయడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.హైపర్‌సెన్సిటివ్ ప్రాంతంగా గుర్తించిన అప్పన్న వీడు గ్రామంలో ఎలాంటి అశాంతికి తావులేకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని భరోసా కల్పించారు. ప్రజలు ఎవరి ఒత్తిళ్లకు లేదా బెదిరింపులకు లోనుకాకుండా, నిర్భయంగా మరియు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసేవారు లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ట్రబుల్ మేకర్లపై ప్రత్యేక నిఘా ఉంచామని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులందరూ అధికారులతో సహకరించి, అప్పన్న వీడు గ్రామంలో ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని పెదపాడు ఎస్ఐ ఆర్ శ్రీను కోరారు.

జపాన్ ఏషియన్ పారా గేమ్‌లో రవి కార్తీక్‌కు మూడు పతకాలు

- స్వదేశానికి చేరుకున్న పారా స్విమ్మర్‌కు అభినందనలు

ప్రజా భూమి బ్యూరో ఏలూరు జిల్లా



జపాన్‌లో జరిగిన ఏషియన్ పారా గేమ్స్ -- 2026 స్విమ్మింగ్ పోటీల్లో బుడిగిన రవి కార్తీక్ అద్భుత ప్రతిభ కనబరిచి భారతదేశానికి మూడు పతకాలు సాధించడం గర్వకారణమని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. స్విమ్మింగ్ విభాగంలో రెండు రజత పతకాలు, ఒక కాంస్య పతకం సాధించి మొత్తం మూడు పతకాలతో దేశ కీర్తిని చాటిన రవి కార్తీక్ జపాన్ నుంచి భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. రవి కార్తీక్ సాధించిన విజయాలు, స్విమ్మింగ్‌లో ఆయన ప్రతిభ, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పతకాలు అందించినందుకు కుటుంబ సభ్యులు అభినందించారు. రవి కార్తీక్ సాధించిన ఘనతకు అభినందిస్తూ నేడు పత్రికా ముఖంగా పలు విషయాలు వివరించనున్నట్లు తెలిపారు.

ఆర్నబ్ తుఫాన్ అరటి రైతుల పాలిట శాపంలా మారింది

ప్రజా భూమి ప్రతిదీ పెదపాడు

అర్నబ్ తుఫాన్ జిల్లావ్యాప్తంగా గత రెండురోజులుగా బలమైన గాలులతో కూడిన వర్షం వల్ల జిల్లాలో అరటి పంట నెలకొరిగింది,జిల్లాలో ఒక్క పెదవేగి మండలం లొనే ఉద్యాన శాఖ అధికారుల సర్వే అంచనాల ప్రకారం జరిపిన తాజా సర్వే లో సుమారు 100 ఎకరాలు అరటి పంట బలమైన గాలులు వేయడం వల్ల దెబ్బతిందని పెదవేగి హార్టికల్చర్ అధికారి రత్నమాల తెలిపారు,మండలం లో మరో రెండు రోజుల పాటు అరటి పంట నష్టాల పై సర్వే నిర్వహించనున్నామని రత్నమాల చెప్పారు,ఆర్నాబ్ తుఫాన్ వ్యవసాయ రంగానికి చాలా ఉపయోగకరంగా మారిందన్నారు,బలమైన గాలుల వల్ల మాత్రమే ఒక్క అరటి రైతు నష్టపోయాడని,తుఫాను రావడం వల్ల పొడిబారిన నేలలు నీటి ఊరట పొందాయన్నారు,ఆర్నబ్ తుఫాన్ వల్ల ఒక్క అరటి పంటకు తప్ప మిగతా అన్ని పంటలకు నీటి కొరత తీరి తెప్పరిల్లుతాయని హెచ్ ఓ రత్నమాల అన్నారు, మొక్క జొన్న రైతులు తమ పొలాలను దుక్కి చేసుకోవడానికి ఆర్నబ్ తుఫాన్ ఒక వరంలా ఏర్పడిందన్నారు,ఈ తుఫాన్ వల్ల నెలలో తేమ శాతం పెరగడమే కాకుండా భూగర్భ జలాల పెరిగి బోరుబావులు రీఛార్జి జెఅతాయన్నారు, ఎల్ ని నో ప్రభావం వల్ల ఎండిపోతున్న పంటలకు అడుగంటిపోతున్న భూగర్భ జలాలకు ఆర్నాబ్ తుఫాన్ ఒక వరమే గాని శాపం కాదని పెదవేగి మండల హార్టికల్చర్ అధికారి రత్నమాల తెలిపారు.అరటి పంట నష్టాల పై పూర్తి స్థాయి సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిస్తామని హెచ్ ఓ తెలిపారు,పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామం లో పోలవరం కుడికాలువ సమీపం లో పూజారి రాంబాబుకు చెందిన సుమారు 7 ఎకరాలలో సాగుచేసిన అరటి పంట ఆర్నాబ్ తుఫాన్ వల్ల



వీచిన బలమైన గాలులకు పూర్తిగా నేలకొరిగింది,జిల్లా వ్యాప్తంగా తుఫాన్ వల్ల దెబ్బతిన్న అరటి పంట పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజాభూమి
కోనసీమ
5
శుక్రవారం 30 అక్టోబర్ 2026

పంట నష్టపోయిన కౌలు రైతులను తక్షణమే ఆదుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్

ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా.



అర్నబ్ తుఫాను వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ,కౌలు రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించిఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం భీమడోలు మండలంలోని పూళ్ళలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం నాయకులు పర్యటించి తుఫాను వల్ల జరిగిన పంట నష్టాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను, కౌలు రైతులని అడిగి పంట నష్టం వివరాలను సేకరించారు.నీట మునిగిన పంటతో తమను ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను రైతుల వెన్ను విరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే దశలో తుఫాను రావడం వలన పంట దెబ్బతిని రైతులు, కౌలు రైతులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వరి పంటకు ఎకరాకు రూ.40 వేలకు పైగా పెట్టుబడి పెట్టారని చెప్పారు. వరి పంట నేల వాలిపోవడంతో కోత ఖర్చులు విపరీతంగా పెరిగిపోతాయని, రైతుకు అదనపు పెట్టుబడి అవుతుందన్నారు. పంట నష్టాలు వెంటనే నమోదు చేసి తక్షణం నష్టపరిహారం చెల్లించేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంట నష్టాల నమోదులో కౌలు రైతుల పేర్లనే నమోదు చేయాలన్నారు. పంటల బీమా పథకం ప్రీమియం చెల్లింపుతో నిమిత్తం లేకుండా అమలు చేయాలన్నారు. వరి పంటకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంటల వారీ నష్టపరిహారం నష్టపోయిన రైతుకు ఏ మూలకు చాలదని, పెట్టుబడికి అనుగుణంగా పరిహారం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కో కన్వీనర్ వెజ్జు రామచంద్రమూర్తి, రైతు సంఘం మండల అధ్యక్షులు సనపల వెంకన్న, నష్టపోయిన కౌలు రైతులు జోగిరెడ్డి ఈశ్వరరావు, ఈదుపల్లి నాగేశ్వరరావు, కాసాని రామారావు, మట్టా సత్తియ్య, మద్దిరాల శ్రీనివాసరావు, ఇంజేటి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



జీలుగుమిల్లిలో జోరందుకున్న కూటమి అభ్యర్థుల ప్రచారం

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రంలో కూటమి పార్టీల ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రానున్న ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జీలుగుమిల్లి ఎంపీటీసీ అభ్యర్థిని కారం సుజాత, జడ్పీటీసీ అభ్యర్థిని కుంజా నాగమణి గురువారం ఇంటింటా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయికృష్ణ, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమం సాగింది. ముందుగా స్థానిక గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ యాజ్ఞా శాస్త్రి నివాసానికి వెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆయన ఆచీర వచనాలు అందజేశారు. ప్రచారంలో భాగంగా కూటమి నాయకులు, అభ్యర్థులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. కూటమి తరఫున పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థిని కారం సుజాత, జడ్పీటీసీ అభ్యర్థిని కుంజా నాగమణి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు కోరుతూ ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకోవడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. మండల కేంద్రంలో సాగిన ఇంటింటి ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను కలుసుకున్నారు. ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కార్యాచరణ రూపొందిస్తున్నారు. జీలుగుమిల్లిలో కూటమి అభ్యర్థుల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటుండటంతో స్థానికంగా ఎన్నికల సందడి నెలకొంది. ఈ ప్రచారంలో నాయకులు పసుపులేటి ప్రసాద్, కోల మధు, చిర్రి శ్రీను, ఉలవల శివ, డేవిడ్ రాజు, యువ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కక్కిరాల మురళి, యువ మోర్చా దారా మధు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని అతలా కుతలం చేసిన అర్నబ్ తుఫాన్

ప్రజాభూమి, ప్రతినిధి
వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో రైతాంగాన్ని ఆర్నబ్ తుఫాన్ అతలాకుతలం చేసింది. ఈ తుఫాన్ కారణంగా మిర్చి అపరాలు పొగాకు పంటలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయి. ఇప్పటివరకు వర్షాలు లేక ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు రైతాంగం ఆయిల్ ఇంజన్లతో పంట పొలాలను తడుపుకొని బ్రతికించుకున్నారు. ఈ విధంగా తడుపుకున్న పొలాల్లో మంగళ బుధవారాల్లో కురిసిన తుఫాను వర్షాలకు పెద్ద మొత్తంలో నీరు నిలిచి పంటలు దెబ్బతిన్నాయి. రైతాంగం అతివృష్టి అనావృష్టి కారణంగా వరుస నష్టాల బారిన పడి, అప్పుల పాలు అవుతున్నారు.

అధిక వర్షాలు నేపథ్యంలో వరి, మినుము

పంటల రక్షణకు ప్రత్యేక సూచనలు

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి జె. భవాని వరి, మినుము పంటలను పరిశీలించి, ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన పంటల రక్షణ చర్యలను వివరించారు. ప్రస్తుతం గింజ పాలుపోసుకునే దశలో ఉన్న వరి పంటలో నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపించాలని సూచించారు. వర్షాలకు వరి పంట నేలకొరిగినప్పుడు పాము పొడ తెగులు, మానిపండు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, వాటి నివారణకు సంబంధిత శిలీంధ్రనాశక మందులను వ్యవసాయ నిపుణుల సూచనల మేరకు సిఫారసు చేసిన మోతాదులో పిచికారీ చేయాలన్నారు. కాయ తయారీ నుంచి కోత దశలో ఉన్న మినుము పంటలోనూ మురుగు నీటిని బయటకు పంపించాలని, అధిక వర్షాల వల్ల ఏర్పడే ఇనుము ధాతు లోపం నివారణకు లీటరు నీటికి అన్నభేది 5 గ్రాములు, నిమ్మ ఉప్పు అర గ్రాము కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. వారం రోజుల అనంతరం 19:19:19 ఎరువును ఒక శాతం లేదా పొటాషియం నైట్రేట్‌ను 1--2 శాతం ద్రావణంగా పిచికారీ చేయాలని సూచించారు. వేరుకుళ్లు, ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు హెక్సాకోనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికోనజోల్ 1 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని వివరించారు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పంటల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం బాధ్యులు, సహాయకులు వడ్డీ కాసులు, అపర్ణ, సూర్య కౌశిక్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థ ఎలక్షన్‌లో గెలుపే దిశగా నియోజకవర్గంలో

ప్రతి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి

- పోలవరం మాజీ శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



జగనన్న సంక్షేమ పాలన ప్రభుత్వం తిరిగి రావాలంటే ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అంటే ఈ స్థానిక సంస్థల ఎలక్షన్లు మొదటి అడుగు వైఎస్ఆర్సిపి కి వేయాలని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు. ఈరోజు రాష్ట్రంలో చూసినట్టయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండున్నర సంవత్సరాలు వచ్చిన ప్రజలకు చేసింది ఏమీ లేదని చంద్రబాబు నాయుడు, వారి కుమారుడు లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రజలకు మాటలు తప్ప ఏమి చేయడం లేదని దుయ్యబట్టారు. గ్రామాలలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పిటిసి, అభ్యర్థులు గ్రామాలలో ప్రచారానికి వెళ్ళేటప్పుడు ప్రతి ఇంటి వద్ద కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు ఇస్తానన్న ఆరు క్యారెట్లు ఇవ్వలేకపోయారని వాటి గురించి క్షుణ్ణంగా ప్రజలు తెలియజేయాలని కార్యకర్తలుకు తెలియజే శారు. ఆడపడుచులకు ఇస్తానన్న నెలకు 1500, చదువు కున్న యువతీ యువకులకు నిరుద్యోగబృది వాలంటరీ లకు 10000/ జీతం ఇస్తానని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీసం వారి వైపు చూడలేదని ఎద్దేబ చేశారు. నారా లోకేష్ ప్రజలకు సంక్షేమం అందించకుండా కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై కేసులు పెట్టడమే తప్ప రాష్ట్రానికి సంక్షేమం అనేది అందించలేదని తెలియజే శారు. ఈ కూటమి ప్రభుత్వ అధికారం రాష్ట్రాన్ని విడిచి గద్దె దింపాలి అంటే ఈ పోలవరం నియోజకవర్గం గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తిరిగి రావాలి అంటే స్థానిక సంస్థల ఎలక్షన్ లో మన విజయమే మొదటి అడుగు వేయాలని కోరారు. పోలవరం నియోజకవర్గంలో ప్రతి నాయకులకు కార్యకర్తలకు ప్రతి అడుగులోను వెంటండి తోడుంటానని మీ విజయానికి దోహదపడతానని తెలియజేశారు. ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ కూడా జగనన్న కోసం ప్రజా సంక్షేమం పాలన కోసం వెన్నంటే ఉండి నడిచిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు బాలరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

వేలేరుపాడులో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

ప్రజా భూమి ప్రతినిధి వేలేరుపాడు



ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ పార్టీలన్నీ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కూటమి సిపిఐ తో పొత్తు పెట్టుకోగా, వైసిపి, ప్రజాపందాతో పొత్తుకుదురుచుకుంది ఈ రెండు పార్టీలే ప్రధాన పోటీదారులైనప్పటికీ, జనసేన అధ్యక్ష కార్యదర్శులు వేరువేరు వర్గాలుగా చేరి ఒక వర్గం కూటమితో అభ్యర్థులను బరిలో దింపగా, మరో వర్గం సొంతంగానే బరిలో నిలిచారు. ఈ విధంగా వేలేరుపాడు లో ఎన్నికల ప్రచారాలు ఊపొందుకున్నాయి.

స్థానిక సంస్థల ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఏలూరు జిల్లా ఎస్పీకె. ప్రతాప్ శివ కిషోర్, దిశా నిర్దేశం చేశారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ, ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజీవీడు సబ్ డివిజన్ల పరిధిలోని పోలీసు అధికారులతో ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.



ముందస్తు సమాచార సేకరణ

ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశమున్న వ్యక్తులు, సమస్యాత్మక ప్రాంతాలు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించి, అందుకు అనుగుణంగా భద్రతా ప్రణాళిక రూపొందించాలన్నారు. మున్సిపల్ ఎన్నికలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

గతంలో ఎన్నికల సమయంలో ఘర్షణలు లేదా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చెయ్యాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే చర్యలు, ఓటర్లను భయపెట్టడం, ప్రలోభాలకు గురిచేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి వాటిపై చట్టప్రకారం చర్యలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ హబీబ్ భాషాతో పాటు సంబంధిత డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



ఏలూరులో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం

- 62 డివిజన్లలో కూటమి అభ్యర్థులకు అఖండ మెజారిటీ అందించండి : మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు

ప్రజాభూమి ఏలూరు

నగర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారని కూటమి మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు.కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 23, 28వ డివిజన్ల పరిధిలోని వంగాయగూడెం, రామకృష్ణపురంలో కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు కస్తూరి సాయి తేజస్విని, పల్లి విజయ్‌లకు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకుని తనతో పాటు 62 డివిజన్లలో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జనసేన నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఏలూరు మేయర్ అభ్యర్థిపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి : రెడ్డి అప్పలనాయుడు

- గ్లాస్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి



ప్రజాభూమి ఏలూరు

నగర ప్రజల మనసుల్లో ఉన్న నాయకుడిని మేయర్ అభ్యర్థిగా ఎన్నుకోవడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని జనసేన మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు అన్నారు.గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో నారా శేషు తదితర నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రత్యర్థి పార్టీ నాయకులు తనపై నిరాధార ఆరోపణలు, రాజకీయ దిగజారుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.ప్రత్యర్థి నాయకులు చేసిన ఫిర్యాదులను కోర్టు తిరస్కరించిందని పేర్కొన్నారు.ఆదివారం జరగనున్న ఏలూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిగా తన ఎన్నికల గుర్తు గ్లాస్ అని,పింక్ రంగు బ్యాలెట్ పేపర్‌లో మూడో గుర్తుగా గ్లాస్ ఉంటుందని తెలిపారు.ఓటర్లు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.జనసేన కార్పొరేటర్ అభ్యర్థుల బ్యాలెట్ పేపర్లు తెలుపు రంగులో ఉంటాయన్నారు.

"కోట" మండలంలో వర్షపాతం 78 మిల్లీమీటర్లు

- పంట నష్టాలు సచివాలయంలో నమోదు చేస్తారు
- నేలకొరిగిన వరిచేలు
- ఏవో డి ముత్యాలరావు



ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట

కామవరపుకోట మండలంలో ఆర్నాబ్ తుఫాను వలన 77.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని, అదేవిధంగా తుఫాను వలన ఈదురు గాలులు వీయడం వల్ల వరి పంట నేల వారిందని మండల వ్యవసాయ అధికారి డి ముత్యాల రావు తెలిపారు. రావికంపాడు, కామవరపుకోట మరియు అంకాలంపాడు గ్రామాలలో పడిపోయిన వరి పంట పొలాలను పరిశీలన చేశారు. ప్రస్తుతం వరి పంట గింజ గట్టిపడే దశ నుండి కోత కోసే దశ లో ఉన్నాయని, ఈ దశలో నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. పడిపోయిన వరి పంట పొలాలలో నీరు నిలబడకుండా జాగ్రత్తలు వహించాలని, వరి గింజలు మొలక రాకుండా 5% ఉప్పు ద్రావణం పంటపై పిచికారి చేయాలని తెలిపారు. తెగుళ్లు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందని వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకుని సస్యరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. పంట నష్టం జరిగిన రైతుల వివరాలు ఆయా రైతు సేవ కేంద్రాల పరిధిలో నమోదు చేయడం జరుగుతుందని, రైతులు వారి యొక్క పంట నష్ట వివరాలను రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియపరచాలని తెలిపారు. ప్రస్తుతం మండల పరిధిలో 105 ఎకరాలు వరి పంట నష్టానికి గురికావడం జరిగిందని, ప్రాథమిక నష్ట అంచన వివరాలు ఉన్నత అధికారులకు సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు ఆయా గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 30 అక్టోబరు 2026

పుట్లూరు పంచాయతీలో వైసీపీ అభ్యర్థుల విస్తృత ప్రచారం

ఓటర్లను అడుగుతున్న ఎంపీటీసీ అభ్యర్థి భూమిరెడ్డి గారి రాధమ్మ.

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలం మండలశీ లోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం సందడిగా సాగింది. వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు వీధిలో పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపి, ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. సంక్షేమ పథకాలు అందాలంటే తప్పకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో నాగిరెడ్డిపల్లి లో రాజకీయ సందడి నెలకొంది. ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి

- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

ప్రజాభూమి ప్రతినిధి,
అనంతపురం



మున్సిపాలిటీ ఎన్నికల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. గురువారం గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను, రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రాలను అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ తో కలిసి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని పలు సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద ఏవిధమైన జాగ్రత్త చర్యలు తీసుకున్నారు, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, తహసిల్దార్ పుణ్యవతి, ఎలక్షన్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా ఎన్నికల బరిలో మట్ట అజిత్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
వార్డు అభివృద్ధే ధ్యేయంగా మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మట్ట అజిత్ తెలిపారు. హిందూపురం పట్టణంలోని 25వ వార్డులో ఆయన జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారం లో భాగంగా వార్డులో పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ, వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలోకి దిగినట్లు చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను తెలుసుకొని, అభివృద్ధి పనులకు వప్రాధాన్యం ఇవ్వడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తెలిపిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను బాధ్యతగా తీసుకుంటానని అజిత్ తెలిపారు. ప్రజలు తనపై ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానన్నారు. వార్డులో అవసరమైన పనులను ప్రజల సూచనలతో గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు ప్రయత్నిస్తానని వివరించారు. ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా వార్డు పరిస్థితులను మరింత స్పష్టంగా తెలుసుకుంటున్నానని అజిత్ అన్నారు. సమస్యల పరిష్కారంలో స్థానికుల భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొన్నారు. వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల అనంతరం కూడా ప్రజల మధ్య ఉంటూ, వారు తెలిపిన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 25వ వార్డులో టీడీపీ అభ్యర్థి ఇందాద్, వైఎస్సార్సీపీ అభ్యర్థి కల్పనతో పాటు అజిత్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. వార్డులో 2,500 మందికి పైగా ఓటర్లు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి కోసం తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎంపీ అంబిక

ప్రజాభూమి ప్రతినిధి,
అనంతపురం



అనంతపురం నగరంలోని బుడ్డప్ప నగర్‌లో గురువారం కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా మాట్లాడుతూ 26వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గుజ్జల అలివేలుని, బీజేపీ మేయర్ అభ్యర్థి అజయ్ బాబు యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటుతో మద్దతు ఇవ్వాలని కోరుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, పుల్లన్న, మోహన్, బంధుక రాజా, లవ్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, డాక్టర్ గణేష్, అశ్విని, అనిత, నల్ల ఓబన్న, వెంకటరాముడుతో పాటు స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా ఆపేది ఎవరు....?

ప్రభుత్వ భూములను వదలని ఇసుకాసురులు..! - చోద్యం చూస్తున్న మైనింగ్ రెవెన్యూ అధికారులు...!





ప్రజా భూమి యల్లనూరు

యల్లనూరు మండల పరిధిలోని చిత్రావతి నది కోడుమూర్తి గ్రామానికి అతి సమీపంలో ఉన్నందున అక్రమ ఇసుక రవాణా సాగించడం లో అక్రమార్కులు నువ్వా నేనా అంటూ పోటా పోటీగా సొమ్ము చేసుకుంటున్నారు. చిత్రావతి ఒడ్డున గ్రామానికి సంబంధించిన కొంతమంది వ్యవసాయ రైతుల నుంచి భూములను కొనుగోలు చేశామని మాకు సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకున్న తర్వాతే ఇసుక రవాణా చేస్తున్నట్లు చెబుతున్నారు ఎవరైనా గ్రామ ప్రజలు అడిగితే తప్పుడు సమాచారం చెబుతూ వారిని కూడా బోల్తా కొట్టిస్తున్నారు ఇది రవాణా సాగిస్తున్న యాజమాన్యం వారు చెప్పు కొస్తున్న మాట,ఇదిలా ఉంటే కొనుగోలు చేసేది ఒకచోట ఇసుక తరలిస్తున్నది మరోచోట ఇది చాలాదంటూ ఏకంగా చిత్రావతి నదిలో నే మిషనరీ తో తిప్పర్ల ద్వారా ఇసుక రవాణా సాగిస్తున్నారు ఈ విషయం తెలిసిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది టిప్పర్ ఇసుక ధర 1000 రూపాయలు అంటూ గ్రామంలో కొంతమంది రైతులకు ఆశలు ఉసిగొల్పడంతో నది ఒడ్డున పొలం మాకు ఉందంటూ ఒకరిపై ఒకరు పరస్పరం దాడులు చేసుకొని పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన పోలీసు వారు మాకు ఎటువంటి సంబంధం లేదు వెళ్లి తాసిల్దారు కార్యాలయంలో మీ సమస్యలు పరిష్కరించుకోండి అంటూ మందలించడం జరిగింది కొంతమంది రైతులు తాసిల్దార్ వారికి ఇసుక బంజరు భూముల్లో, చిత్రావతి నదిలో రవాణా సాగిస్తున్నారని అర్జీలు ఇచ్చిన గ్రామ విఆర్ఓ కు సమస్య పరిష్కరించాలని పంపగా ఎన్నోమార్లు ఇసుక రవాణా ఆపాలి అంటూ ఎంత మొర పెట్టుకున్నా వినకుండా వీఆర్వో సరసింహులు పై కూడా ఇసుక యాజమాన్యాల వారు దురుసుగా ప్రవర్తించారని సాక్షాత్తు ఆయనే చెప్పడం జరిగింది సర్వే నెం. 269-3.34 సెంట్ల భూమి ప్రభుత్వం వారికి చెందినది అని చెప్పిన నువ్వేంటి మాకు చెప్పేది మేము తాసిల్దార్, మైనింగ్ వారితోనే మాట్లాడుకుంటాం మేము ఆపము అంటూ గ్రామ రెవెన్యూ అధికారి అని చూడకుండా ఆయనను హేళన చేస్తూ మాట్లాడడం జరిగింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు అనధికారికంగా చేపట్టిన ఇసుక రవాణా ఆపాలంటూ గ్రామస్తులు, ప్రజలు కోరడమైనది.

ఎమ్మెల్యే 'నందమూరి' ని కలిసిన వివిధ సంఘాల ప్రతినిధులు!

-అఖండ మెజార్టీనివ్వండి -హిందూపురం రూపురేఖలు మారుస్తాం

-'పురం' ప్రజల అభిమానం మరువలేనిది - నేతలను కోరిన బాలయ్య





ప్రజాభూమి, హిందూపురం టౌన్
మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను వివిధ సంఘాల నేతలు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. హిందూపురం లోని ఎమ్మెల్యే నివాసంలో వివిధ సంఘాలకు చెందిన ప్రముఖ నాయకులు బాలకృష్ణను కలిసి తమ మద్దతును ప్రకటించారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరగా.. తప్పకుండా గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని బాలయ్యకు భరోసా ఇచ్చారు ఆయా సంఘాల నేతలు. హిందూపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బాలయ్య భరోసా ఇచ్చారు. ఇప్పటికే వందలాది కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో విస్తృతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో హిందూపురం పట్టణాన్ని నెంబర్ వన్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. హిందూపురంలో కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా తాము పనిచేస్తున్న విషయం మీకందరికీ తెలిసిందేనన్నారు ఎమ్మెల్యే బాలకృష్ణ. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. హిందూపురం ప్రజలు తెలుగుదేశం పార్టీ పట్ల చూపుతున్న ఆదరణ ఎన్నటికీ మరువలేమన్నారు. హిందూపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పురిడి మంజునాథ్ ను ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి అభ్యర్థులు పోటీ చేస్తున్న స్థానాల్లో కౌన్సిలర్లుగా ఘనవిజయాన్ని చేకూర్చాలని విన్నవించారు. హిందూపురం మున్సిపల్ చైర్మన్ స్థానంతో పాటు 52 వార్డుల్లోనూ కూటమి జెండా ఎగరవేయాలి అన్నారు. త్వరలోనే వివిధ నిధులతో హిందూపురం పట్టణాన్ని అత్యంత సుందరీకరణంగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా హిందూపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో పురోభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. ఇందుకోసం ఎంత నిధులనైనా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. హిందూపురంను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరచి రూపు రేఖలు మారుస్తామని బాలకృష్ణ పేర్కొన్నారు. ప్రజలు బాగా ఆలోచించి కూటమి అభ్యర్థుల ఘన విజయానికి దోహదపడాలని బాలకృష్ణ కోరారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను కలిసిన వారిలో బ్రాహ్మణ, ఆర్యవైశ్య సంఘం, వాల్మీకి, లింగాయత్, నాయి బ్రాహ్మణ తదితర వివిధ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలి

-నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు -చెక్ పోస్ట్, ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్
అక్రమ పద్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.కే.వి.డి ప్రసాద్, సత్యసాయి జిల్లా ఎక్సైజ్ అధికారి బి.నర్సింహులు ఆదేశించారు. మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గురువారం పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ముందుగా తూముకుంట చెక్‌పోస్టును సందర్శించి, అక్కడ జరుగుతున్న వాహనాల తనిఖీలను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెక్‌పోస్ట్ మీదుగా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత సరిహద్దులోకి అనుమతించాలని స్పష్టం చేశారు. తదానంతరం తూముకుంట ప్రాంతంలోని మిథనాల్ ఫ్యాక్టరీలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. తదానంతరం ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసి, స్టేషన్‌లోని రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై





సమీక్ష నిర్వహించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.అలాగే ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణా జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలని, అక్రమ మద్యం రవాణా మరియు విక్రయాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో నిబంధనల ప్రకారం బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనుమానాస్పద వాహనాల తనిఖీలు, అక్రమ మద్యం రవాణా నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. అలాగే హిందూపురం పట్టణము నందు ఉన్న కల్లు డిపోను తనిఖీ నిర్వహించి శాంపిల్స్ సేకరించడమైనది.ఒక వ్యక్తి అక్రమంగా కల్లు కలిగి ఉండగా అరెస్ట్ చేసి అతడి నుండి 05 కల్లు సీజ్ చేసి రిమాండ్ కు పంపడమైనది. ఇతర రాష్ట్రాల మద్యం కేసులు 11 నమోదు చేసి, 11 మంది వ్యక్తుల మీద కేసులు నమోదు చేసి 38.09 లీటర్ల మద్యం, రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. 34 బైండోవర్ కేసులు, 9 మద్యం శాంపిల్స్, 24 కల్లు శాంపిల్స్ సేకరించినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య వివరించారు.

మద్యం విక్రయాల బంద్

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం నుండి మద్యం విక్రయాలనుబంద్ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు అన్ని మద్యం దుకాణాలు బంద్ చేయడంజరుగుతుందని తెలిపారు. హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీలోని మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలకు సీళ్లు వేయడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైయస్సార్సీపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా డాక్టర్ సాకే శైలజనాథ్



ప్రజాభూమి, పుట్లూరు.
పుట్లూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి, ఎస్ గూడూరు, సి .వెంగన్నపల్లి , గోపరాజుపల్లి గ్రామాలలోగురువారం వైయస్సార్సీపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్, పుట్లూరు మండల జడ్పిటిసి అభ్యర్థి మిద్దె నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలను, జడ్పిటిసి అభ్యర్థి మిద్దె నారాయణస్వామిని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే ఒక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అందిస్తుందని, మాట తప్పని మడమ తిప్పని ఏకైక నాయకుడు మన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని, ఇప్పటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. వైయస్సార్ సిపి అభ్యర్థులకు ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటుతో మద్దతు ఇవ్వాలని కోరుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
శుక్రవారం 30 అక్టోబరు 2026

పులివెందుల టిడిపి పట్టణ అధ్యక్షునిగా వెంకి నియామకం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల టిడిపి పట్టణ అధ్యక్షునిగా వెంకటేశ్వర్ రెడ్డి (వెంకీ) ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించినట్లు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి తెలిపారు.తెలుగుదేశం పార్టీలో చురుకుగా వ్యవహరిస్తూ, పార్టీ కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్న వెంకటేశ్వర్ రెడ్డిని (వెంకీ)ఈ పదవికి నియమించడం వట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి వెంకీ కృషి చేస్తారని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

సిద్ధవటంలో ముమ్మర వాహన తనిఖీలు..

-అక్రమ మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు!



ప్రజాభూమి, సిద్ధవటం:

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. నవంబర్ 5న జరగనున్న పొన్నపోలు, టక్కోలి గ్రామాల ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సిద్ధవటం మండల కేంద్రంలో వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. గురువారం సాయంత్రం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. కడప–పోరుమామిళ్ల రహదారిలోని బండి కనుమ సమీపంలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం విక్రయాలు లేదా రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నారాయణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్‌కు ఓటేయండి

మూడు గ్రామాల్లో దూసుకుపోయిన కూటమి ప్రచారం

- మద్దతుగా రవితేజ రెడ్డి పర్యటన



ప్రజాభూమి, పులివెందుల:

పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ.కొత్తపల్లె, వోటునూతలపల్లె, కనపల్లె గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ.కొత్తపల్లె మాజీ సర్పంచ్ గంగాధర్ యాదవ్ సతీమణి బొంగగాని భారతి యాదవ్ కు మద్దతుగా ఈ ప్రచారం సాగింది.ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జగుట్ట రవితేజ రెడ్డి, పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్తల జగన్ మోహన్ రెడ్డి, ఈ.కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ్ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, యోగానంద రెడ్డి, జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామాల్లో ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నాయకులు వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేసే కూటమి అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్ కు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

భక్తిశ్రద్ధలతో శిరిడి సాయినాథునికి విశేష పూజలు-ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్త మాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాథునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభి షేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించ డం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గురప్పగారి పల్లిలో మద్దిమానుగురప్ప స్వామికి ప్రత్యేక పూజలు

ఆలయంలో స్వామివారి కొలువుదీరు..

భక్తులకు అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం గురప్పగారిపల్లిలో వెలసిన శ్రీ మద్దిమానుగురప్ప స్వామి దేవస్థానంలో గురువారం (అక్టోబర్ 29) ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు స్వామివారిని తాత్కాలికంగా పక్కనే ఉన్న అన్నదాన సత్రంలోని నూతన ఆలయ ప్రాంగణానికి మార్చారు. గురువారం తెల్లవారుజామున 4 గంటల నుంచే వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. అనంతరం బాలాలయ పూజలు, హోమాలు, కలశ పూజ, నవగ్రహ పూజ, గణపతి పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు.



పూజల అనంతరం స్వామివారిని ఆవాహన చేసి పక్కనే ఉన్న అన్నదాన సత్రంలో ఏర్పాటు చేసిన నూతన ఆలయంలోకి మార్చారు. అనంతరం నూతన ఆలయంలో స్వామివారికి నివేదన, మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, సభ్యులు బాలి రెడ్డి, బాబు, కొండమ్మ, గోపాలమ్మ, రాజశేఖర్, గురుస్వామి, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి, బాలశేఖర్‌తో పాటు గురప్పగారిపల్లి భక్తులు, రంగసముద్రం గ్రామపంచాయతీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన



ప్రజాభూమి, సిద్ధవటం: నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం సిద్ధవటం మండలం జంగాలపల్లె ఎస్సీ కాలనీలో కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు వ్యవసాయ శాఖ సమన్వయంతో క్షేత్ర బచావో అభియాన్, వేరుశనగ పొలం దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విచక్షణా రహితంగా రసాయన ఎరువులు వినియోగించడం వల్ల నేల ఆరోగ్యంతో పాటు మానవ ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని తెలిపారు. నేల పరీక్షల ఆధారంగా పంట అవసరాలకు అనుగుణంగా సమతుల్య ఎరువులు వాడాలని సూచించారు. దీనివల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని వివరించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, ఎరువుల సమర్థ వినియోగమే క్షేత్ర బచావో అభియాన్ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయి మహేశ్వరి, శ్రీవల్లి, డీఆర్‌సీ పద్మజ, బయోటెక్ కిసాన్ హబ్ ప్రాజెక్ట్ వైపి ఆర్. గిరీష్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

వికలాంగుల నేత రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు - దివ్యాంగులకు బ్యాగుల పంపిణీ



ప్రజాభూమి, పులివెందుల:

వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి 51వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తోటి దివ్యాంగులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులు రఘునాథరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి,దివ్యాంగ లకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించా లని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం రఘునాథరెడ్డి మాట్లాడుతూ – గత 30 సంవత్సరాలుగా తనపై నమ్మకంతో ఎంతో మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దివ్యాంగులకు నిత్యావసరాలు, దుస్తులు, గృహోపకరణాలు తదితర రూపాల్లో సహాయ సేవా కార్యక్రమాలు చేపట్టారని, వారి స్ఫూర్తితో తాను కూడా ప్రతి ఏటా జన్మదినం సందర్భంగా తోటి వికలాంగులకు చేయూతనందించేందుకు ప్రయత్నిస్తు న్నానన్నారు.పంచాయతీ నుండి పార్లమెంటు వరకు అన్ని చట్టసభల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ లభించి, వారికి రాజ్యాధికారం లభించిన రోజే తన అసలైన పుట్టినరోజు అని పేర్కొన్నారు.తదనం తరం రఘునాథరెడ్డి ఆర్థిక సహాయంతో 40 మంది దివ్యాంగులకు స్కూలు బ్యాగులు, లగేజ్ బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు అందించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘ సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లె చిన్న రామకోటి, మహమ్మద్ రఫీ, రెడ్డెప్ప, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దమ్మనపల్లి పంచాయతీలో టీడీపీ ఎంపీటీసీ ప్రచారం జోరు



ప్రజా భూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి లక్కిలేని సురేష్ తరఫున ప్రచారం జోరుగా సాగింది. బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మంచూరి సూర్యనారాయణరెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యనమల సుధాకర్, పోరుమామిళ్ల జడ్పీటీసీ హబీమున్నీసా, టీడీపీ నాయకులు చెన్ను రమణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి లక్కినేని సురేష్ ను గెలిపించాలని ప్రజలను కోరుతూ నాయకులు ప్రచారం నిర్వహించారు.

గ్లాస్ గుర్తుకు ఓటు వేసి జనసేన జడ్పీటీసి అభ్యర్థి విద్యావతిని గెలిపించాలి

ఇంటింటి ప్రచారంలో కూటమి నాయకులు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కలసపాడు మండల జడ్పీటీసీ జనసేన అభ్యర్థి భావనాసి విద్యావతిని గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం కట్టకిందపల్లె, రామచంద్రాపురం, చింతలపల్లి తదితర గ్రామాల్లో పర్యటిస్తూ ఓటర్లను కలిసి జనసేన అభ్యర్థి విజయానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు ఈశ్వర్ రెడ్డి, రవి, చింతలపల్లి ఎంపీటీసీ రామకృష్ణ, పోరుమామిళ్ల ఎంపీటీసీ శీలం శెట్టి లక్ష్మమయ్య, వెంకటేష్, చంద్రహాస్, రమణయ్య పాల్గొన్నారు. అలాగే టీడీపీ నాయకులు, కలసపాడు ఎంపీపీ ముట్టే చెన్నయ్య, దుగ్గిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి, పాములేటి, శేషయ్య తదితరులు పాల్గొని కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేశారు. ఇంటింటి ప్రచారం ద్వారా ఓటర్లను కలిసి గ్లాస్ గుర్తుకు ఓటు వేసి భావనాసి విద్యావతిని గెలిపించాలని నాయకులు కోరారు.

వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మను గెలిపించండి

- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మాజీ జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి విజ్ఞప్తి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట శివమ్మను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిం చాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటికీ వెళ్లి వైసీపీ అభ్యర్థికి మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో వేంపల్లె మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని వైసీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని, ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. వెంకట శివమ్మను జడ్పీటీసీగా గెలిపించి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి బహుమతిగా అందించాలని, ప్రజా తీర్పును వైసీపీకి అనుకూలంగా ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట మాజీ జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు మునేష్, రామాంజనేయ రెడ్డి, కొత్తూరు రెడ్డెయ్య, మోహన్, పోతిరెడ్డి శంకరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జేఎంజే కళాశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని కడప--చెన్నై జాతీయ రహదారి పక్కన ఉన్న జేఎంజే కళాశాల విద్యార్థులు నెట్‌బాల్ క్రీడలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 28న నిర్వహించిన అండర్-14, అండర్-17 జిల్లా స్థాయి నెట్‌బాల్ ఎంపికల్లో కళాశాలకు చెందిన యువన్ కుమార్, అయ్యన్న, సాయి లోకేష్, జయప్రభ, అజయ్, మనోజ్ఞ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ రాగిణి గురువారం తెలిపారు. విద్యార్థుల్లో పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఉపాధ్యాయుడు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా మధ్యాహ్న భోజనం..

- విద్యార్థుల ఆవేదన



ప్రజాభూమి, సిద్ధవటం: పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ, ఆశించిన స్థాయిలో భోజనం అందడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించిన మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉందని విద్యార్థులు తెలిపారు. కోడిగుడ్లు సరిగా లేకపోవడంతో పాటు, స్మార్ట్ కిచెన్ ద్వారా సరఫరా చేస్తున్న భోజనం రుచికరంగా లేకపోవడంతో తినలేకపోయామని పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు భోజనాన్ని పారేసినట్లు తెలిపారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతను వివరణ కోరగా, మధ్యాహ్న భోజనం, కోడిగుడ్ల నాణ్యతపై విద్యార్థులు ఫిర్యాదు చేశారని, ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

వైఎస్సార్సీపీ జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం

- శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం ప్రచారం ప్రారంభం- అభ్యర్థి వెంకట శివమ్మను గెలిపించాలని సతీష్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి





ప్రజాభూమి, వేంపల్లె:

స్థానిక పట్టణంలో జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్సీపీ అభ్యర్థి వెంకట శివమ్మను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, వేంపల్లి మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టి, ఆమెను గెలిపించాలని సతీష్ కుమార్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రాజకీయ నాయకులు పనిచేయాలని సూచించారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో జరిగేలా అధికారులు తమ విధులను నిజాయితీగా నిర్వహించి ప్రజలకు సహకరించాలని కోరారు. నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు సెల్యూట్ చేస్తున్నానని సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, నాయకులు ఆర్. వేణు, షబ్బీర్ వలి, రాజ్ కుమార్, కటిక చంద్రశేఖర్, మునీర్, హబిబుల్లా, తిరుమల రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 30 అక్టోబరు 2026

రేణిగుంట మండలంలో జడ్పీటీసి, ఎంపిటిసి ప్రచారంలో బొజ్జల సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమిపాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించడంతోనే ఎంతో అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిఅన్నారు. గురువారం రేణిగుంట మండలం గుత్తివారిపల్లి గ్రామంలో ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల ప్రచారాన్ని మండల గ్రామ ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి గ్రామంలో గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జడ్పీటిసి అభ్యర్థి తేజోవతి, ఎంపీటీసీ అభ్యర్థి మునిభూషణ్, కూటమి నాయకు లతో కలసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమిపాలనలోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర సంవత్సరంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశానని తిరిగి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, మునస్వామి నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి , నియోజకవర్గ టిడిపి యువత ప్రధాన కార్యదర్శి కాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిపవన్ కుమార్ ముదిరాజ్, నాదమునిరెడ్డి, వెంకటరమణ, రాజశేఖర్ రెడ్డి,పద్మనాభం, బిజెపి మండల అధ్యక్షుడుప్రేమ్ కుమార్ మురళి, మురగయ్య, మేకల రమేష్, ఆర్ వెంకటాద్రి. బ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

పాకాల ఆర్టీసీ బస్టాండ్ లో మహిళా శక్తి యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం....

వరిచయం లేని వ్యక్తుల నందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...



ప్రజాభూమి ప్రతినిధి,
పాకాల (చంద్రగిరి)

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక పాకాల ఆర్టీసీ బస్టాండ్ లో మహిళా శక్తి యాప్ గురించి డి.ఎస్.పి ఆదేశాలతో పాకాల సి.ఐ టి.చిన్న గోవిందు సూచనలతో పాకాల ఎస్.ఐ పరివేక్షణ లో హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ విద్యార్థులకు,మహిళలకు అవగాహన కల్పించారు.మహిళలు,బాలికల భద్రతకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేసారు.విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం,దాని ద్వారా అత్యవసర సమయంలో మహిళలు,బాలికలు తక్షణ సహాయం పొందే విధానం గురించి వివరించారు. ఈవ్‌టీజింగ్,బాల్య వివాహాలను అరికట్టడంలో కూడా యాప్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. వ్యక్తిగత భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎవరైనా ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తించినా వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్ తదితరాల్లో వచ్చే ఫేక్ న్యూస్, అనుమానాస్పద లింకులు,పరిచయం లేని వ్యక్తుల సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యార్థులకు పోక్సో చట్టం,బాలల పై లైంగిక వేధింపుల నుంచి రక్షణ,మహిళల భద్రత కోసం సెల్ఫ్ డిఫెన్స్ అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు,పోలీస్ సిబ్బంది రెడ్డప్ప,శీను పాల్గొన్నారు.

హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్. షాను తనిఖీలు



ప్రజా భూమి ప్రతినిధి నగరి

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్. షాను, నగరి రూరల్ సీఐ వి. భాస్కర్ తో కలిసి గురువారం నగరి రూరల్ సర్కిల్ పరిధిలోని హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యంత సమస్యాత్మక (హైపర్ సెన్సిటివ్) ప్రాంతాలైన పన్నూరు జడ్పీహెచ్ హైస్కూల్, నింద్ర జడ్పీహెచ్ హైస్కూల్, కొప్పేడు దళితవాడ పాఠశాలలతో పాటు ఇతర పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు, ఓటర్ల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, సీసీ కెమెరాల నిఘా తదితర అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలు మరియు వాటి పరిసర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీల్లో నగరి రూరల్ సీఐ వి. భాస్కర్, నింద్ర ఎస్ఐ ఎన్. మల్లికార్జున, విజయపురం ఎస్ఐ వెంకట సుబ్బయ్య మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల దినోత్సవ సందర్భంగారంగంపేట లో మెడికల్ క్యాంపు నిర్వహించిన ఎం. మహేష్ కుమార్..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం చంద్రగిరి మండల పరిధిలోని కళ్యాణి డ్యామ్ పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏ. రంగంపేట



గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి యొక్క ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు వివరించి, ఈ దినోత్సవం యొక్క ఉద్దేశ్యం మరియు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ మరియు సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేష్ కుమార్ , అడిషినల్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. రాజగోపాల్ రెడ్డి , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ శిక్షణ కళాశాల సిబ్బంది, యూనిట్ మెడికల్ ఆఫీసర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శిక్షణ కళాశాల ప్రజా సేవ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ మరియు సామాజిక బాధ్యత పట్ల తన నిబద్ధతను చాటుకుంది.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా పరిశీలించాలి - కౌంటింగ్ అరేంజ్మెంట్స్ క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలి

రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికలలో ఎన్నికల కమిషన్ సూచనల మేరకే విధులు నిర్వర్తించాలి

నవంబర్ మూడో తేదీ లోపు పోలింగ్ సంబంధించిన మెటీరియల్ అన్నియు సిద్ధం చేసుకోవాలి

నవంబర్ 5వ తేదీన జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికలు-జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికలలో ఎన్నికల కమిషన్ సూచనల మేరకే మీ విధులు నిర్వర్తించాలి అని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జడ్పీ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎన్నికలకు సంబంధించిన ఇతర అధికారులకు ఎన్నికల వేళ అనుసరించాల్సిన తీరు, విధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ కే మోహన్ కుమార్, ట్రైనింగ్ కలెక్టర్ వెంకటేష్, రవికుమార్ నాయుడు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి కౌంటింగ్ సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేసి, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు , కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు తదితర సిబ్బంది తమకు కేటాయించిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్‌ను నియమించి, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి మండలాల వారీగా కౌంటింగ్ గదులు, టేబుళ్లను ముందుగానే సిద్ధం చేయాలని, జెడ్పీటీసీ బ్యాలెట్ పేపర్లు తెలుపు రంగులో, ఎంపీటీసీ బ్యాలెట్ పేపర్లు గులాబీ రంగులో ఉండే విధంగా వాటిని గుర్తించి వేర్వేరుగా విభజించి సంబంధిత కౌంటింగ్ టేబుళ్లకు పంపిణీ చేయాలని తెలిపారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న మండలాల్లో అవసరాన్ని బట్టి సమాంతర కౌంటింగ్ నిర్వహించి, ప్రతి రౌండ్ కౌంటింగ్ పూర్తయిన వెంటనే తదుపరి రౌండ్‌ను ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అభ్యర్థులు, వారి అధీకృత కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన ఉద్యోగులు, పోలీసు సిబ్బంది తదితరులు నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు



నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణ పూర్తయిన వెంటనే పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా వారి అధీకృత ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ పేపర్లను పరిశీలించి, ముద్రణ, నంబరింగ్ తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ధారించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను నిర్దేశిత సురక్షిత గదిలో భద్రపరిచి, నిబంధనల ప్రకారం సీల్ వేయాలని, సీసీటీవీ నిఘా మరియు అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు. అలాగే, ఎన్నికలకు ముందుగానే స్ట్రాంగ్ రూమ్‌లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, బ్యాలెట్ బాక్సుల భద్రతకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీటీవీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నియంత్రణ తదితర అంశాలను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలన్నారు. సాధారణ బ్యాలెట్ పేపర్ల ముద్రణను ఎన్నికల సంఘం నిర్దేశించిన నమూనా, మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని, ముద్రణ అనంతరం రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీఓలు బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల పేర్లు, ఎన్నికల గుర్తులు, నంబరింగ్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల సంఘం, న్యాయస్థానాల మార్గదర్శకాలను పాటిస్తూ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఓ బ్యాలెట్ బాక్సుల తరలింపు, బ్యాలెట్ తరలింపు, పోలింగ్ మెటీరియల్ వినియోగం, సరిచూసుకోవడం, మాకోపోలింగ్, నియమాలు, ఏజెంట్ల విషయం లో నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్వోలు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రధాని పాల్గొననున్న డీజీపీలు, ఐజీపీల కాన్ఫరెన్స్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

వసతి, భద్రత, మౌలిక సదుపాయాల కల్పన పనులను సకాలంలో పూర్తి చేయాలి-ల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

డిసెంబర్ మొదటి వారంలో తిరుపతిలో నిర్వహించనున్న డీజీపీలు, ఐజీపీల కాన్ఫరెన్స్‌కు హాజరు కానున్న. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించి, వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ . . కాన్ఫరెన్స్‌కు హాజరయ్యే అధికారులు, అతిథుల వసతి కోసం ప్రభుత్వ, ప్రైవేట్ వసతి గృహాలు, హోటళ్లు, హోమ్‌స్టేల వివరాలను సేకరించి, రిజర్వేషన్ల ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవసరమైన మరమ్మతులు, పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా



పూర్తి చేయాలని ఆదేశించారు. అలుమ్ని గెస్ట్‌హౌస్‌లలో మిగిలి ఉన్న పనులను కూడా త్వర గా పూర్తి చేసి, అన్ని వసతి ప్రదేశాలను వినియోగానికి సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. కాన్ఫరెన్స్ నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, రహదారుల నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయం, పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సంబం ధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తమకు కేటాయించిన బాధ్యతల మేరకు ముందస్తు కార్యాచరణ రూపొందించుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించాలని తెలిపారు. ఏర్పాట్లలో ఏవైనా లోపాలు లేదా సమస్యలు గుర్తిస్తే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే, ఐసర్ ఐఐటీ ఇండియన్ కులినరీ ఇన్‌స్టిట్యూట్ లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించేందుకు సంయుక్త క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించాలని నిర్ణయించారు. ఆయా సంస్థల అధికారులు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. కాన్ఫరెన్స్ నిర్వహణకు సంబంధించి ఏ అంశంలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా, అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నర్సింహులు, అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, శ్రీలత, రామకృష్ణ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శారదాదేవి, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్ రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ రాజా నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఈ మధుసూదన్, ఐబీ అధికారి శిరీష, సీఐఎస్ఎఫ్ అధికారి అనురాగ్ యాదవ్, విమానాశ్రయ డైరెక్టర్ భూమినాథన్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు, ఐసర్ జాయింట్ రిజిస్ట్రార్ కోహ్లీ, ఐఐటీ రిజిస్ట్రార్ కృష్ణకుమార్, ఇండియన్ కులినరీ ఇన్‌స్టిట్యూట్ అధికారి తిరులోగ్, డీఎస్పీలు, వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'ఫ్యాన్' జోరు.. ప్రచార హోరు

- **గ్రామగ్రామాన వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల విస్తృత ప్రచారం**
- **అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు**
- **వైఎస్ జగన్ మార్కు సంక్షేమ పాలనను వివరిస్తూ ముందుకు..**

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

స్థానిక సంస్థల ఎన్నికల పోరు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం పతాక స్థాయికి చేరింది. గ్రామీణ ప్రాంతాల్లో 'ఫ్యాన్' గుర్తు జోరు స్పష్టంగా కనిపిస్తోంది. వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల శ్రేణులు, అభిమానులు, పార్టీ మాజీ మండల నేతలతో కలిసి గ్రామగ్రామాన విస్తృతంగా పర్యటిస్తున్నారు. మంగళహారతులు, బాణానంచా పేలుళ్లు, అభిమానుల నినాదాల నడుమ ప్రచార పర్వం ఎంతో సందడిగా సాగుతోంది.

-ఇంటింటికీ సంక్షేమ ఫలాలు...

వైఎస్సార్‌సీపీ హయాంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అభ్యర్థులు ఓటర్లకు వివరిస్తున్నారు. "ప్రతి ఇంటికీ అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందాలన్నా, గ్రామాల్లో అభివృద్ధి సజావుగా సాగాలన్నా అది ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే



సాధ్యం" అని అభ్యర్థులు స్పష్టం చేస్తున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ, రైతన్నలకు అందించిన రైతు భరోసా, చేయూత, ఆసరా వంటి పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు.

-అరాచక పాలనకు చరమగీతం పాడాలి!

ప్రచారంలో పాల్గొంటున్న ఓటర్లు, స్థానికులు చంద్రబాబు నేతృత్వంలోని అరాచక పాలనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ఈ ప్రజావ్యతిరేక పాలనకు తగిన రీతిలో బుద్ధి చెప్పి చరమగీతం పాడాలని పిలుపునిస్తున్నారు.గ్రామాల్లో అడుగుపెడుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభిస్తోంది. ప్రతి ఒక్కరి ముఖంలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానం, వైఎస్ జగన్‌పై నమ్మకం ప్రస్ఫుటంగా కనిపిస్తుండటంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, అత్తూరు దామోదర్ రెడ్డి, ఏవి బ్రహ్మానందరెడ్డి, వల్లేటి ధిల్లీ రాణి, భాను కుమార్ రెడ్డి, మాదాను మురగయ్య, రాజేంద్రప్రసాద్, మహేందర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ముచ్చెల్లి భాస్కర్ రెడ్డి, దొరస్వామి, మునెమ్మ, కుప్పం భాస్కర్ యాదవ్, నెల్లేపల్లి వెంకటేష్, ప్రాణాల శంకర్ రెడ్డి, హిమాల్ రెడ్డి, లోకేష్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, గురుస్వామి రెడ్డి, ముక్కోటి, యద్దల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అరవ జయపాల్ కు జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

సీనియర్ కవి, జర్నలిస్టు, సామాజిక కార్యకర్త, "ప్రజా కళావేదిక" ఛైర్మన్ అరవ జయపాల్ కు జాతీయ ఉత్తమ జర్నలిస్టు అవార్డు దక్కింది. ఎం.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులోని డాక్టర్ విజయకుమార్ ఆసుపత్రి సమావేశ మందిరంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఫౌండేషన్ అధ్యక్షులు లీలా మోహనకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయలక్ష్మి, ప్రముఖ రచయితలు సాధనాల వెంకటస్వామి నాయుడు, డాక్టర్ సి. నారాయణస్వామి, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు, కవి వలిపి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక తిరుపతి జిల్లా అధ్యక్షునిగా, రాయలసీమ కమిటీ అధ్యక్షునిగా, రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శిగా అరవ జయపాల్ విశేష సేవలందిస్తున్నారు. మూడు దశాబ్దాలుగా విద్య, సాహిత్య, సాంస్కృతిక, జర్నలిజం, సామాజిక సేవా రంగాల్లో తన వంతు సేవలందిస్తున్నారు. "ప్రజా కళావేదిక" వ్యవస్థాపక చైర్మన్ గా పలురంగాల్లో విశేష కృషిసాగిస్తున్న అనేకమందికి అవార్డులిచ్చి ప్రోత్సహిస్తున్నారు. ప్రతినెలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురు జర్నలిస్టులు, కవులు, కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. అరవ జయపాల్ కు జాతీయస్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



తన సేవలను గుర్తించిన ఎం వి ఫౌండేషన్ కు జయపాల్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు
9
శుక్రవారం 30 అక్టోబరు 2026

నేటి నుంచి మోహన్ బాబు యూనివర్సిటీలో "మోహన్ మంత్ర"..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:
మోహన్ బాబు యూనివర్సిటీలో ప్రతి సంవత్సరం నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మక మైన జాతీయ స్థాయి టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ పేరుతో "మోహన మంత్ర' శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని వైస్ ఛాన్సలర్ వివి రమణ, రిజిస్ట్రార్ సారథి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఛాన్సలర్ మంచు మోహన్ బాబు, ప్రో చాన్సలర్ మంచు విష్ణు, డైరెక్టర్ వినయ్ మహేశ్వరి లు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. నృజనాత్మకత నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను, టెక్నికల్ ఇన్నోవేషన్స్‌ను వెలికితీసి ప్రపంచానికి పరిచయం చేయడానికి ఈ వేదికను ఏర్పాటు చేయనున్నట్లు వారు



వెల్లడించారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, టెక్నికల్ ప్రాజెక్ట్‌లు, కోడింగ్ కాంపిటీషన్స్ తో పాటు నృత్యం, సంగీతం, ఫ్యాషన్ షో, షార్ట్ ఫిలిం మేకింగ్, వివిధ రకాల ఆటలు, విభిన్న సాంస్కృతిక పోటీల ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడం, ఫ్లాష్ మాబ్, లెట్స్ నాచో డాన్స్ పోటీ, బ్యాండ్ బ్యాటిల్, టగ్ ఆఫ్ వార్, గల్లీ క్రికెట్, ఇండస్ట్రీ ఇన్నోవేషన్ వర్క్‌షాప్‌లు, టెక్ ఎక్స్‌పో, ఆర్సీ కార్ రేస్, ఈ-స్పోర్ట్స్, మోటో షో, రకెట్ రష్, యుక్తి హ్యాకాథన్, షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ స్క్రీనింగ్, లైవ్ బ్యాండ్ ప్రదర్శన వంటి పలు ఈవెంట్స్ జరగనున్నాయి. అలాగే రెండవ రోజు వెల్కం, డాన్స్ వామ్-అప్, బ్యాండ్ బ్యాటిల్ ఫైనల్స్, ఇండస్ట్రీ ఇన్నోవేషన్ షోకేస్, టగ్ ఆఫ్ వార్, గల్లీ క్రికెట్ ఫైనల్స్, క్లే మోడెల్లింగ్, లైఫ్ సేవర్ లాబ్, డ్రోన్-ఎక్స్ ఛాలెంజ్, బ్రిడ్జ్-ఓ-మానియా, హ్యాక్-స్ప్రింట్, క్యాడ్ మాస్టర్స్ ఫైనల్ రౌండ్, షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ ఫైనల్ డిస్‌ప్లే, ఓపెన్ మైక్, రాంప్ వాక్, డిజే షో వంటి ఎన్నో ఆసక్తికరమైన సాంస్కృతిక, సాంకేతిక, వినోదాత్మక ఈవెంట్లు నిర్వహణ ఈ కార్య క్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అలాగే విద్యా ర్థులు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు, వారిలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, టీమ్‌వర్క్, భావప్రక టన స్వేచ్ఛను పెంపొందించడానికి ఈ కార్యక్ర మం సహాయపడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కాలేజీలు, యూనివర్సిటీల నుంచి వేలాది మంది విద్యార్థులను ఒక్కచోటుకి చేర్చి, వారి మధ్య సాంస్కృతిక, విజ్ఞాన మార్పిడికి ఒక వేదికను అందించడం, విద్యార్థులకు చదువు తో పాటు ఉత్సాహాన్ని, వినోదాన్ని పంచుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే ఒక వేదుకే ఈ 'మోహన మంత్ర'. అని అన్నారు.

మేయర్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్లు, ఓట్ల లెక్కింపునకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిరంతర నిఘాఉండాలి.
- ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు చర్యలుచేపట్టాలి.
- భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలులేకుండా అన్ని శాఖలు సమన్వయంతోపనిచేయాలి.
- ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలి.

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి,
తిరుపతి నగరపాలక సంస్థ స్థానిక ఎన్నికలు--2026 నిర్వహణలో భాగంగా మేయర్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించిన ప్రక్రియతో పాటు ఓట్ల లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్., జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తిరువతిలోని ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లు, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్,ఐఏఎస్., జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర నిఘా ఉండేలా చూడాలని, భద్రతా





ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని, విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భద్రత, రిసెప్షన్ ఏర్పాట్లు, ఇతర సౌకర్యాల కల్పనలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నజావుగా జరిగేలా భద్రతా విధులను సమర్థవంతంగా నిర్వహించాల్సిన ఆవశ్యకతను అధికారులకు వివరించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిరంతర నిఘా కొనసాగించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలు అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, ఎన్నికల డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఎన్నికల సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

రెండు ఎంపీటీసీ సెగ్మెంట్లలో యుగంధర్‌రెడ్డి విస్తృత ప్రచారం.. అభివృద్ధికి కట్టుబడి ఉంటానని హామీ

ప్రజా భూమి ప్రతినిధి: వరదయ్యపాలెం
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుందిఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ-2 అభ్యర్థి, ఎంపీపీ అభ్యర్థి యుగంధర్‌రెడ్డి వరదయ్యపాలెం ఎంపీటీసీ-1 అభ్యర్థి నవాబ్‌తో కలిసి రెండు ఎంపీటీసీ సెగ్మెంట్లలో విస్తృతంగా పర్యటిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, వరదయ్యపాలెంను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

మండల అభివృద్ధికి బాధ్యత తీసుకుంటా!

ఎన్నికల్లో గెలిచి పదవులు చేపట్టడమే తన లక్ష్యం కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రధాన ఉద్దేశమని యుగంధర్‌రెడ్డి తెలిపారు. తన ఎంపీటీసీ సెగ్మెంట్‌కే పరిమితం కాకుండా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. మండలాన్ని దత్తత తీసుకున్న భావనతో పనిచేస్తానని, అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడకుండా వరద య్యపాలెంను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు





కృషి చేస్తానని వెల్లడించారు.

గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో యువతకు అవకాశాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు గ్రామస్థాయిలో ప్రజలకు చేరాలంటే స్థానిక సంస్థలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మండలంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రయత్నిస్తానని తెలిపారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతోపాటు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, నిధులను సమర్థవంతంగా వినియో గించుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

వరదయ్యపాలెం ఎంపీటీసీ-1 అభ్యర్థి నవాబ్‌తో కలిసి రెండు ఎంపీటీసీ సెగ్మెంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న యుగంధర్‌రెడ్డి, కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో గెలుపును పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తామని పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే మండలం అభివృద్ధి చెందుతుందని, మండలం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం ప్రగతి సాధిస్తుందని ఆయన అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

పల్లమాల ఎంపీటీసీ పరిధిలో టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

తిమ్మభూపాలపురం, పార్లపల్లి పంచాయతీల్లో కరపత్రాల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినా యుడు కండ్రిగ మండలంలోని పల్లమాల ఎంపీటీసీ వరిధిలో తెలుగుదేశం పార్టీ ఎన్నిక ల ప్రచారం నిర్వహిం చింది పల్లమాల ఎంపీ టీసీ పరిధిలోని బూత్ నంబర్ 1కు సంబంధించి తిమ్మభూపాలపురం, పార్లపల్లి పంచాయతీల్లో టీడీపీ ఎంపీపీ, జడ్పీటీసీ అభ్యర్థులకు మద్దతుగా పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎం. సుధాకరనాయుడు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకరనాయుడు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి స్థానిక సంస్థల ఎన్నికలు కీలకమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తిమ్మభూపాలపురం, పార్లపల్లి పంచాయతీల్లో ప్రజలను కలుస్తూ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్నారై పార్థ, మాజీ గ్రంథాలయ శాఖ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



బొర్రా వేణుకు జాతీయ జర్నలిస్టుల పురస్కారం

ఎం.వి.రావు ఫౌండేషన్ జాతీయ పురస్కారం-2026కు ఎంపిక

ప్రజా భూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన జర్నలిస్టు, ఏపీడబ్ల్యూజేఎఫ్ సత్యవేడు నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బొర్రా వేణుకు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. పత్రికా రంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఎం.వి.రావు ఫౌండేషన్ ప్రకటించిన జాతీయ జర్నలిస్టుల పురస్కారం-2026కు ఆయన ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఆయనకు పురస్కారాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.



బివిన్. కండ్రిగ మండల ప్రజాశక్తి విలేకరిగా, జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బొర్రా వేణు, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతోపాటు వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తున్నారు. బొర్రా వేణుకు జాతీయ స్థాయి పురస్కారం లభించడం పట్ల సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండల జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు

కూటమి ఎంపీటీసీ టిడిపి అభ్యర్థి ఉగ్రాణం గురునాథం రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి!
చంద్రగిరి ఒకటవ సెగ్మెంట్ కూటమి ఎంపీ టీసీ టిడిపి అభ్యర్థి ఉగ్రాణంగురునాథంరెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించాలని టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక కూటమి నాయకులతో కలిసి సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికీ





తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ నందర్భంగా కూటమి తెలుగుదేశం పార్టీ చంద్రగిరి మండల జడ్పిటిసి అభ్యర్థి కొండే పాటి మధుమతిని కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ముద్రించి చంద్రగిరి ఒకటవ సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి ఉగ్రాణం గురునాథం రెడ్డి మరియు చంద్రగిరి మండల జడ్పిటిసి అభ్యర్థి కొండేపాటి మధుమతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో కూటమినాయ కులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ప్రజా భూమి ప్రతినిధి:
వరదయ్యపాలెం
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండ లంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో పోలీసు సిబ్బంది అప్రమత్తమ య్యారు. ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో జరిగేలా వరదయ్యపాలెం సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రధాన బజారులో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎస్సై మల్లికార్జున్ తన సిబ్బందితో ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహిస్తూ ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎవరూ గొడవలకు దిగకుండా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రశాంతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా నిరంతరం నిఘా కొనసాగిస్తామని, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

51, 49వ వార్డుల్లో కూటమి అభ్యర్థుల విస్తృత ప్రచారం

-సంక్షేమ పథకాలు, అభివృద్ధే ప్రధాన అజెండా

-అవకాశమిస్తే ఆదర్శ వార్డులుగా తీర్చిదిద్దుతామని హామీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం పట్టణంలోని 51, 49వ వార్డుల్లో కూటమి అభ్యర్థులు మంచాల రూప, మంచాల మారుతి, టిడిపి నాయకులు పామిశెట్టి శేఖర్ గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, బాలయ్య అభిమానులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తమకు అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. 51వ వార్డు కూటమి అభ్యర్థిమంచాల రూప నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డులోని పలుప్రాంతాల్లోపర్యటించారు. ప్రతిఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసు కుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తనను గెలిపిస్తే వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉ ంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెబుతూ ఓటర్ల మద్దతు కోరారు. అదేవిధంగా 49వ వార్డు కూటమి అభ్యర్థి మంచాల మారుతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శేఖర్‌తో కలిసి వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల మద్దతుతో గెలుపొందితే వార్డును సమగ్రంగా అభివృద్ధి చేసి, పురపాలక సంఘంలోనే ఆదర్శవంతమైన వార్డుగాతీర్చిదిద్దడమేతన లక్ష్యమని ప్రజలకు వివరించారు. వార్డులోని సమస్యలను గుర్తించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని పేర్కొంటూ ఓటర్లనుఆకట్టుకునే ప్రయత్నం చేశారు. రెండు వార్డుల్లోనూ అభ్యర్థులు ఇంటింటి ప్రచారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 10

శుక్రవారం 30 అక్టోబరు 2026

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన నంద్యాల కొండా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల:



పులివెందుల మున్సిపాలిటీలోని 39వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి, కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రొద్దుటూరు టీడీపీ నాయకుడు నంద్యాల కొండా రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, పులివెందులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారు.రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పులివెందుల అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.40 ఏళ్ల చరిత్రకు ముగింపు పలికి, కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల ఇంకా అభివృద్ధి చెందుతుందని, ప్రతి వార్డులో మౌలిక వసతులు మెరుగుపడతాయని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జడ్పీటీసీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవి ఎన్నికల ప్రచారం ప్రారంభం

– గాజు గ్లాస్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కూటమి నాయకుల విజ్ఞప్తి

ప్రజాభూమి, వేంపల్లె



ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవి గురువారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా స్థానిక పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించిన అనంతరం అలిరెడ్డిపల్లి గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను కలిసి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తలు డా. హరీష్, దాసరి రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు గాలి హరిప్రసాద్, సుష్మ, నామా వేమకుమార్, మహమ్మద్, చైతన్య కుమార్, ఫయాజ్, రాజా నాయక్, నాగ సుబ్బారాయుడు, మనోజ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చామలూరు, గూగూడు గ్రామాల్లో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

ఇంటింటా వర్యటనలు.. సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన

ప్రజా భూమి నార్పల



నార్పల మండలంలోని చామలూరు, గూగూడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ, తమను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నారు.చామలూరు గ్రామంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులు ఆలం శిరీష, ఆలం వెంకటనరసానాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరుతున్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఓటర్లకు వివరిస్తున్నారు. అదేవిధంగా గూగూడు గ్రామంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి పత్తిపాటి నాగలక్ష్మి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం వంటి అంశాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థులతో కలిసి ప్రచారంలో పాల్గొంటూ ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు కృషి చేస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఇంటింటి ప్రచారానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నార్పలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ప్రచార జోరు

జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులతో ఇంటింటా వర్యటనలు..
ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థన

ప్రజా భూమి నార్పల



నార్పల మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి శివానంద రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థులు స్వాతిలత రెడ్డి, ప్రసన్నకుమారి రెడ్డి, గవ్వల సాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ తమకు మద్దతు తెలిపి ఎన్నికల్లో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా అభ్యర్థులు ప్రజలతో మమేకమవుతూ వారి మద్దతును కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మండల కేంద్రంలో ఓటర్లను నేరుగా కలుస్తూ అభ్యర్థులు తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి

-మంచి మెజారిటీతో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవాలి
-నాయకుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హిందూపురం పురపాలక సంఘంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలుపొందేలా నాయకులు సమష్టిగా కృషి చేయాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని దిశానిర్దేశం చేశారు. హిందూపురంలోని తన నివాసంలో గురువారం మున్సిపల్ ఎన్నికలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ఆయన నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. తొలుత పురపాలక సంఘ పరిధిలోని వాల్మీకి, మైనారిటీ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ తదితర సామాజిక వర్గాల నాయకులతో విడివిడిగా సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని బాలకృష్ణ సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పట్టణంలోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ఓటర్లను కలవాలని, ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు. కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితం కాకుండా ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని, అన్ని సామాజిక వర్గాల నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరం హిందూపురం రూరల్ మండలానికి చెందిన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో పాటు మండల నాయకులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రతి ఇంటికీ చేరవేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. అభ్యర్థులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలతో పాటు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు సమష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని బాలకృష్ణ వివరించారు. సామాజిక వర్గాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులను కలుపుకొని ఎన్నికల వ్యూహాలను అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ఎంపీపీ అభ్యర్థి మంజునాథ్, హిందూపురం రూరల్ మండల కన్వీనర్ రాము, ఎంపీటీసీ అభ్యర్థులు, జడ్పీటీసీ అభ్యర్థి, వివిధ సామాజిక వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా వ్యవహరించాలి

-కౌంటింగ్ సిబ్బందికి కమిషనర్ మల్లికార్జున సూచన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. నవంబర్ 1వ తేదీన మున్సిపల్ ఎన్నికల పోలింగ్, నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కమిషనర్ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు సిద్ధగిరి శ్రీనివాస్, నుదర్శన్ రెడ్డి సిబ్బందికి ఓట్ల లెక్కింపు విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియలో సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు నిర్వహించాల్సిన విధులు, పాటించాల్సిన నిబంధనలు, ఓట్ల లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మాస్టర్ ట్రైనర్లు వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలోనూ నిర్దిష్ట విధానాలను అనుసరించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ, ఓట్ల లెక్కింపులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కౌంటింగ్ సమయంలో ఓట్ల లెక్కింపును జాగ్రత్తగా పరిశీలించడం, లెక్కించిన ఓట్ల వివరాలను సక్రమంగా నమోదు చేయడం, లెక్కింపునకు సంబంధించిన రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. విధుల నిర్వహణలో ఏవైనా సందేహాలు ఎదురైతే సొంత నిర్ణయాలు తీసుకోకుండా సంబంధిత ఉన్నతాధికారుల సూచనలు తీసుకోవాలని వివరించారు. కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి సిబ్బంది తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ముందస్తు శిక్షణ ఇవ్వడం ద్వారా కౌంటింగ్ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించవచ్చని, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించాలి

-ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు తీసుకొచ్చిన ఘనత జగనన్నదే -వార్డుల్లో దీపిక, షాజియా విస్తృత ప్రచారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక కోరారు. గురువారం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షాజియాతో కలిసి పట్టణంలోని కొల్లకుంట, ఇందిరమ్మ కాలనీ, కొట్నూరు తదితర ప్రాంతాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం తమ పార్టీకి రెండు కళ్ల వంటివన్నారు. జగనన్న ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, ప్రభుత్వ సేవల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి వార్డుకు సచివాలయాన్ని ఏర్పాటు చేయడంతోపాటు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే తీసుకొచ్చామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్ల వ్యవస్థను నిర్వీర్యం చేసి, సంక్షేమ పథకాల అమలును గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దీపిక, షాజియా ప్రచారానికి కొట్నూరులోని రెండో వార్డుకు చేరుకోగానే స్థానిక నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతోపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వేణు రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోండి
-ఎంపీడీవో అలివేలమ్మ

పుట్లూరు మండలంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎలక్షన్ డ్యూటీకి వెళ్లే ప్రభుత్వ ఉద్యోగులు నవంబర్ 3 న పోలింగ్ తేదీ మార్పు చేయడం వలన నవంబర్ 5 న పోలింగ్ నిర్వహించడం జరుగుతుంది కాబట్టి పోస్టల్ బ్యాలెట్ ఓటును అక్టోబర్ 30,31 మరియు నవంబర్ 1 తారీకు నా పుట్లూరు మండల ప్రజా పరిషత్ పుట్లూరు ఆఫీస్ నందు ఈ3 రోజులు ఓటు హక్కు ఉపయోగించుకోవలసినదిగా ఎంపీడీవో తెలిపారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని అహోబిలాపురం పాఠశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగుల కోసం గురువారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించారు. పులివెందుల మున్సిపాలిటీలోని 40 వార్డులకు సంబంధించి అధికా రులు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. చైర్‌పర్సన్ అభ్యర్థులకు 154 ఓట్లు, వార్డు సభ్యుల అభ్యర్థులకు 92 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల విధుల కారణంగా తమ సొంత వార్డుల్లో ఓటు వేయలేని ఉద్యోగుల కోసం ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



పాతూరు కూరగాయల మార్కెట్‌లో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పాతూరు కూరగాయల మార్కెట్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్టూరి రమేష్, 11వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి నసీమా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకేఎన్ ఫయాజ్ అభ్యర్థులతో కలిసి ప్రజలను అభ్యర్థించారు. మార్కెట్‌లో వ్యాపారులు, స్థానిక ప్రజలతో మాట్లాడిన రమేష్, నగరంలో మౌలిక సదుపాయాలు, శానిటేషన్, రోడ్లు, నీటి సరఫరా వంటి అంశాలపై ప్రాధాన్యతతో పనిచేస్తామని అన్నారు. అనంతపురం నగర సమగ్ర అభివృద్ధికి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అభ్యర్థి నసీమా మాట్లాడుతూ.. 11వ డివిజన్ ప్రజల సమస్యలను దగ్గరగా గమనించి పరిష్కరిస్తానని, వారి అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక అవసరాలపై దృష్టి సారించి ప్రజలకు న్యాయమైన సేవలు అందించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రచారంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 11

శుక్రవారం 30 అక్టోబరు 2026

తుపాను ప్రభావంపై క్షేత్రస్థాయిలో సబ్ కలెక్టర్ సమీక్ష

- రహదారులు, విద్యుత్ సరఫరా, రాకపోకలపై ప్రత్యేక దృష్టి
- పర్యాటక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు





ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

అర్నబ్ తుపాను ప్రభావంతో చింతూరు డివిజన్ పరిధిలో కురుస్తున్న వర్షాల నేపథ్యం లో రహదారుల పరిస్థితులు, విద్యుత్ సరఫరా, ప్రజల రాకపోకలు, పర్యాటకుల భద్రతపై ఐట ీడీఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ చిట్టపులి నరేంద్ర పడాల్ గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. మోతు గూడెం ప్రాంతంతో పాటు నేలకోట, కొత్తపల్లి, దేవరపల్లి తదితర ప్రాంతాలను సందర్శించిన సబ్ కలెక్టర్.. తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి, విద్యుత్ కనెక్టివిటీ, రాకపోకలకు ఎదురవు తున్న ఇబ్బందులు, ప్రజల భద్రతకు సంబం ధించిన అంశాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులపై సంబంధిత అధికారు లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండే తులసిపాక, సోకిలేరు వ్యూ పాయింట్లను కూడా ఆయన సందర్శించారు. వర్షాల నేపథ్యంలో పర్యాటకు ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు, పర్యాటకులు వెళ్లకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అధికారులకు కీలక ఆదేశాలు

తుపాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ నరేంద్ర పడాల్ ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారే రహదారులు, లోతట్టు ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రహదారులపై నీరు నిలిచిపోవ డం, చెట్లు కూలడం లేదా ఇతర అడ్డంకుల కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాల న్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రదేశాలకు ప్రజలు, పర్యాటకులు వెళ్లకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు శాఖల మధ్య సమన్వయంతో వెంటనే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అర్నబ్ తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, అత్యవసరం కాని ప్రయాణాలను నివారించాలని సబ్ కలెక్టర్ సూచించారు. అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ముఖ్యంగా వర్షాల సమయంలో వాగులు, వంకలు, నీరు ప్రవహించే రహదారులు, ఇతర ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ పర్యటనలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ చిట్టపులి నరేంద్ర పడాల్‌తో పాటు ఓఎస్డీ (అడ్మినిస్ట్రేషన్) జావలి, డీఎస్పీ ఉదయ్ పావని తదితరులు పాల్గొన్నారు.

భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు

గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

రానున్న గోదావరి మహా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల భద్రత, రాకపోకలు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా చింతూరు డీఎస్పీ ఉదయ పావని, సీఐ కృష్ణ గురువారం వి.ఆర్.పురం మండలంలోని గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించారు. మండలంలోని వడ్డిగూడెం, శ్రీరామగిరి ప్రాంతాల్లో ఉన్న పుష్కర ఘాట్లను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై స్థానిక పోలీసు అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, నిరంతర నిఘా, భక్తుల రద్దీని నియంత్రించడం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఘాట్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. అలాగే భక్తులు గోదావరిలో స్నానాలు చేసే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్ల పరిసరాల్లో రద్దీ నియంత్రణ, పార్కింగ్, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం తదితర అంశాలపై కూడా పరిశీలన చేశారు. గోదావరి మహా పుష్కరాలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. పుష్కరాలకు వచ్చే ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన భద్రతా చర్యలను అమలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం ఎస్ఐ సాదిక్‌తో పాటు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్నాబ్ తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లాలో 97.23 మి.మీ. సగటు వర్షపాతం నమోదు
- 13 చెట్ల తొలగింపు పనులు పూర్తి.. 5 కల్వర్టుల వద్ద పునరుద్ధరణ పనులు పెండింగ్
- 199 సహాయ శిబిరాలు ఏర్పాటు
- మారేడుమిల్లి, చింతూరు భద్రాచలం ఘాట్ రోడ్డు లో భారీ వాహనాలకు, నాలుగు చక్రాల వాహనాలకు రవాణా నిషేధం అమలు.. తదుపరి ఆదేశాల వరకు కొనసాగింపు
- జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

ఆర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో పోలవరం జిల్లా వ్యాప్తంగా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అత్యవసర సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. గురువారం, అక్టోబర్ 29వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు అందిన నివేదిక ల ప్రకారం జిల్లాలో సగటున 97.23 మిల్లీమీ టర్ల వర్షపాతం నమోదైందని వెల్లడించారు. జిల్లాలోని 12 మండలాల్లో 199 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి గ్రామాలు ప్రభావిత మైనట్లు, ప్రజలను తుఫాను ఆశ్రయాలకు తర లించాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు నివేదికలు







లేవని, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పేర్కొన్నారు.

రోడ్ల పునరుద్ధరణకు చర్యలు

జిల్లాలో 13 చోట్ల చెట్లు కూలిన ఘటనలు నమోదుకాగా, అన్నింటినీ తొలగించి రాకపోక లను పునరుద్ధరించినట్లు తెలిపారు. 11 కల్వ ర్టులు తెగిపోయినట్లు నివేదికలు అందగా, ఆరింటి వద్ద పనులు పూర్తయ్యాయని, మరో ఐదు చోట్ల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సి ఉందని వెల్లడించారు. రెండు చోట్ల రహదారు లకు ఆటంకాలు ఏర్పడినట్లు నివేదికలు అం దాయని, వాటిని తొలగించేందుకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి

తుఫాన్ ప్రభావంతో జిల్లాలో 153 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు గుర్తించగా, 104 స్తంభాలకు సంబంధించిన సమస్యలను పరిష్క రించినట్లు నివేదికలు అందాయని తెలిపారు. మిగిలిన 49 స్తంభాలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒక ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు నివేదిక అందిందని, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లు లేవని పేర్కొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లాలో చెట్లు తొలగించే బృందాలు, జేసీబీలు, టిప్పర్లు, పవర్ సా యంత్రాలను అందుబాటు లో ఉంచినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అవస రాలకు అనుగుణంగా వాటిని వినియోగించా లని సూచించారు. ఏర్పాటు చేసిన సహాయ శిబిరాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో గుర్తించిన 2,452 మంది గర్భిణులు, 2,505 మంది పాలిచ్చే తల్లుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు.తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేవరకు అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని, రహదారుల పునరుద్ధరణ, విద్యుత్ సరఫరా, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల ని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ స్పష్టం చేశారు.

తుఫాను ప్రభావంతో పంటల పరిశీలన..

రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు





ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో అడ్డతీగల మండలంలో రెండు రోజులుగా సుమారు 150 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైన నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను పరిశీలించారు. మండల సహాయ వ్యవసాయ సంచాలకులు సావిత్రి, మండల వ్యవసాయ అధికారి సీహెచ్ శివ శ్రీనివాస్ తిమ్మాపురం, గుంటువానిపాలెం, కొత్తూరు, వీరవరం గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా వరి, పత్తి, మినుము పంటలను పరిశీలించి, అధిక వర్షాల వల్ల పంటలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పత్తి, మినుము పంటల్లో అధికంగా చేరిన వర్షపు నీరు బయటకు వెళ్లేలా మురుగు నీటి కాలువలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.అలాగే అధిక తేమ కారణం గా పంటలకు పురుగులు, తెగుళ్లు సోకే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటల్లో ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని పేర్కొన్నారు. తుఫాను ప్రభావిత పరిస్థితుల్లో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా పంట నష్టాన్ని కొంతవరకు నివారించవచ్చని అధికారులు సూచించారు.

మర్రిపాలెం ఎంపీటీసీ పరిధిలో

కూటమి అభ్యర్థి ఇంటింటి ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం మర్రిపాలెం ఎంపీటీసీ పరిధిలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థి ముర్రం చిన్న నరసన్న దొర ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ప్రచారంలో భాగంగా అభ్యర్థి ముర్రం చిన్న నరసన్న దొరతో కలిసి నాయకులు,కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



వడ్డిగూడెంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు

ఘన విజయం అందించండి

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి బంధం విజయలక్ష్మి, పిట్ట రామారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం పంచాయతీ పరిధిలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. వడ్డిగూడెం గ్రామంలో ముత్యాల గౌతం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్నికల ప్రచారంపై చర్చిం చారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థిగా బంధం విజయలక్ష్మి, ఎంపీటీసీ అభ్యర్థిగా పిట్ట రామారావు పోటీ చేస్తున్నారని నాయకులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి, తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు సమష్టిగా పనిచేసి ఇంటింటికీ వెళ్లి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సమస్యలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు కూడగట్టాలని సూచించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని నాయకులు కోరారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి అభ్యర్థుల గెలుపు కోసం ఓటు అభ్యర్థించాలని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు---ప్రజా బలానికి నిదర్శనం కావాలని, బంధం విజయలక్ష్మి, పిట్ట రామారావులకు భారీ మెజారిటీ అందించాలని సమావేశంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలను కోరారు.

దేవీపట్నంలో వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం

-ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి



ప్రజా భూమి ప్రతినిధి-దేవీపట్నం

మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపిం చాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని నాయకులు ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో దేవీపట్నం మండల వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ శరభవ రం, దేవారం మాజీ ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, మాజీ జడ్పీటీసీ సిరసం పెద్దబ్బాయి దొర, మాజీ ఎంపీటీసీ కర్రి అబ్బాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోసు బాపన్నమ్మ, మాజీ సర్పంచులు పోసి రెడ్డి, కర్రి అబ్బాయి రెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుపై పడిన చింతచెట్టు.. విరిగిన విద్యుత్ స్తంభం

-విద్యుత్ సిబ్బంది చొరవతో పునరుద్ధరించిన విద్యుత్ సరఫరా





ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం

గంగవరం మండలం గొరగుమ్మి ఉయ్యాలమడుగు గ్రామాల మధ్య రహదారిపై చింతచెట్టు కూలిపడటంతో విద్యుత్ స్తంభం విరిగిపోయింది దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది ఈ విషయాన్ని గమనించిన స్థానికులు డిప్యూటీ ఎంపీడీవో కె.గోపన్న దొరకు సమాచారం అందించారు ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజే శారు సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు అనంతరం గ్రామస్తుల సహకారంతో రోడ్డుకు అడ్డుగా పడిన చెట్టు కొమ్మలను తొలగించారు విరిగిపోయిన విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు విద్యుత్ సిబ్బంది ఎంతో శ్రమించి మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో ఉయ్యాలమడుగు,బడదాం గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగినట్లు స్థానికులు తెలిపారు సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించిన విద్యుత్ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లైన్ మెన్ రామకృష్ణ,విద్యుత్ శాఖ సిబ్బంది,పీసా కార్యదర్శి కోసూరి రాజారెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను గాలులకు రోడ్డుపై పడిన చెట్టు తొలగింపు

-పంచాయతీ సిబ్బంది,గ్రామస్తుల చొరవతో రాకపోకలకు ఇబ్బందులు తొలగింపు

ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం



అర్నబ్ తుఫాను ప్రభావంతో వీచిన బలమైన గాలుల కారణంగా గంగవరం మండలం స్వర్ణ--లక్కొండ నుంచి గొరగుమ్మి వెళ్లే రహదారిపై చెట్టు పడిపోయింది దీంతో రాకపోకలకు అంతరాయం కలగకుండా పంచాయతీ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టారు పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో రోడ్డుపై పడిన చెట్టు కొమ్మలను తొలగించారు దీంతో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారిని అందుబాటులోకి తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజ దుర్గ,పీసా అధ్యక్షులు చిన్నయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు తుఫాను ప్రభావంతో రహదారులపై చెట్లు పడినప్పుడు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, అక్టోబర్ 30, 2026

12

తుఫాను అనంతరం..ఉదయించిన ఆశాకిరణం!

రెండు రోజుల చీకటిని చీల్చుకొని...

మచిలీపట్నం ప్రజా భూమి ప్రతినిధి



రెండు రోజులుగా కమ్ముకున్న కారుమబ్బులు... కుండ పోత వానల కల్లోలం... గాలుల గర్జనలో గజగజలాడిన జనజీవనం... చీకటితో నిండిపోయిన వీధులు... నీటిమడుగులైన రహదారులు... ప్రకృతి ప్రకోపానికి సాక్ష్యంగా నిలిచిన నగరం...అయినా... ప్రకృతి ఎంతగా పరీక్షించినా, మనిషి ఆశను మాత్రం ఓడించలేకపోయింది!రెండు రోజుల నిరీక్షణకు తెరదించుతూ... మబ్బుల ముసుగును చీల్చుకుంటూ... వెండి కిరణాలను నేలపై పరుస్తూ... తూర్పు దిక్కున సూర్యుడు ఉదయించాడు!చీకటి శాశ్వతం కాదని... కష్టం శాశ్వతం కాదని... ప్రతి కన్నీటి వెనుక ఓ చిరునవ్వు ఉంటుందని... ప్రతి తుఫాను వెనుక ఓ ప్రశాంతత ఉంటుందని... నిశ్శబ్దంగా సందేశమిచ్చాడు ఆ భానుడు!తడిసిన నేలపై సూర్యకిరణాలు ముత్యాల్లా మెరిశాయి... నీటితో నిండిన వీధుల్లో కొత్త వెలుగులు విరిశాయి... గూడు చేరిన పక్షులు మళ్లీ రెక్కలు విప్పాయి... నిశ్శబ్దమైన లోకం మళ్లీ జీవం పోసుకుంది!తుఫాను వెళ్లిపోయింది... మిగిలింది ప్రకృతి నేర్పిన పాఠం! చీకటి తొలగిపోయింది... మిగిలింది ఆశల వెలుగు!నిన్నటి బీభత్సం ఒక జ్ఞాపకం... నేటి సూర్యోదయం ఒక కొత్త అధ్యాయం... ప్రతి ఉదయం ఒక కొత్త ఆరంభమని, ప్రతి చీకటి వెనుక వెలుగు దాగి ఉంటుందని చెబుతూ ఉదయించాడు ఆ సూర్యుడు!ఓ సూర్యదేవా... నీ కిరణాలు కేవలం వెలుగునే కాదు, తుఫానుతో తల్లడిల్లిన హృదయాలకు ధైర్యాన్ని, నష్టపోయిన జీవితాలకు ఆశను, అలసిపోయిన మనసులకు ఆత్మవిశ్వాసాన్ని అందించాలి! తుఫాను అనంతరం ఉదయించిన సూర్యుడా... నీవు ఆకాశంలో వెలిగే భానుడివి మాత్రమే కాదు, చీకటిని దాటిన ప్రతి హృదయంలో మళ్లీ చిగురించే ఆశాకిరణానివి!

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

ఆర్జబ్ తుఫాన్ నష్టం పరిశీలించిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ప్రజాప్రతినిధి అవనిగడ్డ



మోపిదేవిఆర్జబ్ తుఫానుకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం మోపిదేవి మండలం కోసూరువారిపాలెంలో దెబ్బతిన్న అరటి తోటలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఉద్యానవన శాఖ సిబ్బంది పంట నష్టం ప్రాథమిక అంచనాలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో అరటి, టమాటా, బొప్పాయి తోటలతో పాటు వివిధ దశల్లో ఉన్న వరిపైరుకు కలిగిన నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేయిస్తోందన్నారు. రైతులకు పంట నష్ట పరి హారంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటన జారీ చేశారని తెలిపారు. రైతులు అధైర్యప డవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. తుఫాన్ గాలులకు నియోజకవర్గంలో వంద విద్యుత్ స్థంభాలు పడిపోయినట్లు తెలిపారు. ఇప్పటికే 90 శాతం పైగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని, ఇంకా ఏటిమొగ, ఎదురుమొండికి సాధ్యమైనంత వేగంగా పునరుద్ధరిస్తామని తెలిపారు. రైతాంగ నియోజకవర్గమైన అవనిగడ్డ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకత శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. నష్టపోయిన రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచి ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన ప్రాజెక్టుల కంటే ముందు అన్ని పంట కాలువలు, మురుగు కాలువలు ప్రతి ఏటా క్రమం తప్పకుండా పూడిక తీయించాలని కోరారు. నియోజకవర్గంలో కోడూరు, నాగాయలంక మండలాల్లో కీలకమైన జెట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటు పులిగడ్డ నుంచి విజయవాడ వరకు కరకట్ట రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం పట్ల సీఎం, డిప్యూటీ సీఎంలకు ధన్యవాదములు తెలిపారు. సముద్రపు కరకట్ట అభివృద్ధికి కూడా డిజాస్టర్ మేనేజ్ మెంట్ నిధుల నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం పనిచేస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించండి

కోడూరులో ఉత్సాహంగా ప్రారంభమైన జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

అవనిగడ్డ, కోడూరు ప్రజాభూమి ప్రతినిధి



అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోడూరు మండలంలోని మొదటి సెగ్మెంట్‌లో కూటమి బలపరిచిన అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఉత్సా హంగా ప్రారంభమైంది.కోడూరు మొదటి సెగ్మెంట్ నుంచి జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండవీటి సునీత, కోడూరు మండల జెడ్పీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున బరిలో ఉన్న బొలిశెట్టి అరుణశ్రీలకు మద్దతుగా కూటమి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ అభ్యర్థులకు ఆశీస్సులు అందించి, ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా సహకరించాలని కోరుతున్నారు.ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థి కొండవీటి సునీ తకు గాజు గ్లాసు గుర్తుపై, జెడ్పీటీసీ అభ్యర్థి బొలిశెట్టి అరుణశ్రీకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కూటమి అభ్యర్థుల విజయంతో మండల అభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కోడూరు మండలానికి చెందిన జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లారు.

మత్స్యకారులకు భోజనం, అల్పాహారం ఏర్పాటు చేసిన గోపు సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:

తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారులకు అండగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ నిలిచారు. కానూరులోని తుఫాను షెల్టర్‌లో మత్స్యకారుల కోసం ఆయన వ్యక్తిగతంగా బుధవారం రాత్రి భోజనం, గురువారం ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. తుఫాను సమయంలో మత్స్యకారులకు ఆహార ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో ఈ ఏర్పాట్లు చేశారు. బాధితులకు భోజన ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, బొమ్మిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణకు శ్రమిస్తున్న అధికారులు..

- నష్టం ఎక్కడెక్కడ జరిగిందీ తెలుసుకుంటున్న అధికారులు

- అవసరమైన, తగిన సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్



.ప్రజాభూమి, కృష్ణాబ్యూరో:

మంగళవారం సాయంత్రం కృష్ణా జిల్లా తుఫానుకు ముందు ప్రశాంత వాతావరణంలా వుంది. జిల్లాలో అక్కడక్కడా చెదురుమదురుగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో సాయంత్రం ఆరైంది. వాతావరణం ప్రశాంతంగా వుంది. మెయిన్ రోడ్డు రద్దీగా వుంది. నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనుగోలుదారులతో సందడిగా వుంది. ఇళ్లకు వెళ్ళేవారు వెళ్లిపోతున్నారు. అ ప్ ట్‌కి సాయంత్రం ఆరు గంటల పదిహేను నిమిషాలయింది. సన్నటి చినుకులు రాలుతున్నాయి. వర్షం పెద్దదవుతుందన్న ఆందోళనతో త్వర త్వరగా వెళ్లిపోతున్నారు. సన్నటి చినుకులు పెద్దవయ్యాయి. అంతే, కొద్దిసేపట్లో వాతావరణంలో మార్పులు వచ్చాయి. జోరున వర్షం. ఈదురు గాలులు బలంగా వున్నాయి. ఉరుములు, మెరుపులు లేవు! నిమిషాల్లో మెయిన్ రోడ్డులో వున్న దుకాణ్యాలు మసేశారు. మెయిన్ రోడ్డు నిర్మానుష్యమయింది. పెనుగాలులకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. రైళ్లు, బస్సులు, ఆటోలు ఆగిపోయాయి. సినిమాల ప్రదర్శనలు లేవు.. చీకటి.. చిక్కటి చీకటి. ఈదురుగాలులు చలి.. శబ్దం.. లయ తప్పని వర్షం శబ్దం. జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ మదు రోజుల నుంచి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ.. జిల్లా అధికారులను, ప్రభుత్వ సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదు. వేగంగా వీచిన ఈదురు గాలులు, వర్షం వల్ల నగరంతోపాటు, మున్సిపాలిటీలు, గ్రామాలలో పలుచోట్ల చెట్లు విరిగిపడిపోయాయి. విద్యుత్ స్థంబాలు విరిగిపడివపోవడం, నేలకొరగడం జరిగింది. మంగళవారం రాత్రి నుంచే విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన సిబ్బందితో విధులు నిర్వహించటం మొదలుపెట్టారు. విద్యు త్ పునరుద్ధరణకు శ్రమించసాగారు. మంగళవారం సాయంత్రం నుంచి మొదలైన వర్షం బుధవారం కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తూనే వుంది. బలమైన గాలులు వీస్తూనే వున్నాయి. అధికారులు ఎక్కడెక్కడ నష్టం జరిగిందీ.. వరితోపాటు ఏఏ పంటలకు ఏ మేరకు నష్టం జరిగిందీ తెలుఉకోవడానికి వ్యవసాయ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా నలుమూలల్లో పర్యటించసాగారు! ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్ట ర్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖా ధికారి శివరామ ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది బియ్యం, నిత్యావసర సరుకులు, గ్యాస్ కు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురయి నా తక్షణమే చర్యలు తీసుకోవడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాలలో, మండల కేంద్రాలలో అత్యవసర ఫోన్లు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన సూచనలు ఇస్తున్నారు. నగరంలో వర్షంవల్ల రోడ్లమీద నీరు నిలిచింది. పలుచోట్ల రోడ్లు గుంతలుపడ్డాయి. చెట్లు విరిగిపడ్డాయి. ప్రజా జీవితం స్తంభించింది. బుధవారం కూడా వర్షం కురుస్తూనే వుంటుందని, ఈదురు గాలులు కూడా వుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు రావద్దని అధికారులు చెబుతున్నారు. గురువారం నాటికి వాతావరణం అన్ని విధాలా అనుకూలిస్తుందన్న ఆశతో ప్రజలు వున్నారు!

55వ డివిజన్‌లో పెద్ది రమేష్‌కు ప్రజాదరణ!





ప్రచారానికి ప్రజల నుంచి స్పందన.. విస్తృతంగా పర్యటిస్తున్న కూటమి టీడీపీ అభ్యర్థి

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ పశ్చిమ:

55వ డివిజన్‌లో కూటమి టీడీపీ అభ్యర్థి పెద్ది రమేష్ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తూ స్థానికులను కలుస్తున్నారు. ప్రచార కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు.స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలను ప్రస్తావిస్తూ ఓటర్లను కలుస్తున్న పెద్ది రమేష్‌కు ప్రజల నుంచి లభిస్తున్న స్పందనపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే ప్రచారంలో కనిపిస్తున్న జనస్పందనే తుది ఎన్నికల ఫలితాలకు కొలమానం కాదని, ఓటర్ల నిర్ణయమే కీలకమని పరిశీలకులు పేర్కొంటున్నారు.

అడ్డూరికి రోజురోజుకీ తగ్గుతున్న ప్రజాదరణ!

స్వతంత్ర అభ్యర్థి మహదేవ అప్పాజీకి ముందంజ? పశ్చిమ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలు.. ఆసక్తికరంగా మారిన పోటీ!

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అడ్డూరి శ్రీరామ్, స్వతంత్ర అభ్యర్థి మహదేవ అప్పాజీ మధ్య రాజకీయ పోటీపై ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. అడ్డూరి శ్రీరామ్‌కు ప్రజాదరణ తగ్గుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతుండగా, మహదేవ అప్పాజీకి ప్రజల మద్దతు పెరుగుతోందనే చర్చ స్థానిక రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

అప్పాజీకి పెరుగుతున్న మద్దతు?....స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మహదేవ అప్పాజీ తన ప్రచారం ద్వారా ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక ప్రజలతో మమేకం కావడం, డివిజన్ సమస్యలను ప్రస్తావించడం వంటి అంశాలు ఆయన ప్రచా రంలో కీలకంగా మారాయి. ఆయనకు లభిస్తున్న స్పందన ఎన్నికల పోటీలో ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

అడ్డూరికి సవాళ్లు తప్పవా?....అడ్డూరి శ్రీరామ్‌కు ప్రజాదరణ తగ్గతోందన్న ప్రచారం నేపథ్యంలో ఆయన ఎన్నికల వ్యూహం, కార్యకర్తల సమన్వయం, ప్రచార కార్యక్రమాలకు లభిస్తున్న స్పందనపై చర్చ జరుగుతోంది. అయితే ప్రజాదరణలో మార్పును నిర్ధారించడానికి విశ్వసనీయమైన సర్వేలు లేదా క్షేత్రస్థాయి గణాంకాలు అవసరం.

ఓటరు తీర్పే కీలకం!...మహదేవ అప్పాజీకి నిజంగానే ఆధిక్యం ఉందా? అడ్డూరి శ్రీరామ్ తన ప్రచారంతో పరిస్థితిని మార్చుకోగలరా? అన్న ప్రశ్నలకు ఎన్నికల ఫలితాలే స్పష్టమైన సమాధానం ఇవ్వనున్నాయి. ప్రస్తుతానికి ఈ ఇద్దరి మధ్య పోటీ స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

బ్యాలెట్ బాక్సుల భద్రతలో నిర్లక్ష్యానికి తావులేదు

జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు

కృష్ణా యూనివర్సిటీ, పెడన పల్లోటి స్కూల్‌లో స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి, కృష్ణా జిల్లా, బ్యూరో

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. కృష్ణా యూనివర్సిటీ, పెడనలోని పల్లోటి స్కూల్ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను గురువారం ఆయన పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, పోలీసు సిబ్బంది విధుల కేటాయింపు, నిరంతర నిఘా తదితర అంశాలను సమీక్షించారు. బ్యాలెట్ బాక్సుల భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, అభ్యర్థులు, వారి ప్రతినిధులు కూర్చునేందుకు ఏర్పాట్లు చేయడం, పోలీసు బందోబస్తు పటిష్టం చేయడం, వాహనాల పార్కింగ్, రాకపోకల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఎస్ఎస్‌టీ బృందాల నిరంతర నిఘా

- సమష్టి భాగస్వామ్యంతో నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు చర్యలు - ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

స్థానిక సంస్థలకు సంబంధించి జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్ గురువారం కొండపల్లిలో పర్యటించారు. స్థానికంగా ఏర్పాటుచేసిన స్టాటిక్ సర్వైలెన్స్ (ఎస్ఎస్‌టీ) బృంద కార్యకలాపాలను పరిశీలించారు. అదేవిధంగా దొనబండ చెక్‌పోస్టును పరిశీలించారు. కొండపల్లి మునిసిపల్ కార్యాలయాన్ని సంద ర్శించి అక్కడ వ్యయ పరిశీలన బృందాల పనితీరును అడిగితెలుసుకున్నారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయాల నమోదు, ఖర్చులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ, వ్యయ వివరాల పరిశీలన, నివేదికల సమర్పణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల సం ఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అభ్యర్థి ఎన్నికల వ్యయాన్ని పారదర్శకంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, బహుమతులు లేదా ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులు, ముఖ్యమైన కూడళ్ల వద్ద నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించ కూడదని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

అర్నాబ్ గాయం చేసింది





ప్రజాభూమి, కృష్ణా బ్యూరో:

నవంబరు ఒకటవ తేదీన మచిలీపట్నం నగర పాలక సంస్థకు ఎన్నికలు జరగనున్నాయి. హోరాహోరీగా ఎన్నికల ప్రచారం జరుగుతుండగా తుఫాను రూపంలో ఎన్నికల ప్రచారానికి రెండు రోజులపాటు అంత రాయం ఏర్పడింది. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం రాత్రి వరకూ నగరంతోపాటు జిల్లా అంతటా భారీ వర్షాలు కురిశాయి. ఎవరూ ఎక్కడికీ కదల్లేని పరిస్థితి. వాహనాల్లో కూడా వెళ్లి ప్రచారం చేసుకునే వెసులుబాటు లేకపోయింది. వర్షం, ఈదురుగాలులవల్ల ప్రజలు బయటకు రాలేకపోయారు.విద్యుత్ సరఫరా మంగళవారం సాయంత్రం నుంచే ఆగిపోయింది. బుధవారం రాత్రి వరకూ విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ పునరుద్ధరణకు నిర్విరామంగా ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. ల్యాండ్ ఫోనులు, సెల్ ఫోనులు పనిచేయలేదు. సమాచారాలు లేక రాష్ట్రమంతా చిన్నబోయింది. రాష్ట్రంలో ఎక్కడ ఏం జరుగుతుందో తెలియక ప్రజలు ఆందోళనకు గురయ్యారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా, ప్రపంచమంతా మన చేతుల్లోనేవుందని, క్షణంలో ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకోగలుగు తున్నామని గర్వపడుతున్నాం. ప్రకృతిముందు మనం తలవంచక తప్పదం లేదు! గురువారం 29వ తేదీ. ఆ తేదీ తర్వాత రెండు రోజులే ఎన్నికలకు సమయం వుంది. ఈ నెల 30వ తేదీతో ఎన్నికల ప్రచారాన్ని ముగించాలి. 31వ తేదీన ఆయా పార్టీల నాయకులు ఎన్నికల ఏర్పాట్లలో బిజీగా వుంటారు.ఈ అకాల తుఫాను ప్రభావం రాష్ట్ర మంతటా పడటంతో ఆయా పార్టీల నాయకులు, పోటీలో వున్న వారంతా దిగాలుపడ్డారు. వర్షాల వల్ల ఎవరినీ కలవలేకపోవడం జరుగుతోంది!ఈ వర్షాలు ఇంతటితో ఆగిపోతే పర్వాలేదు. కాస్త ఉపశమనం కలుగుతుంది. లేకపోతే రాజకీయాలు కూడా మారిపోయే పరిస్థితిలు వస్తాయి. విద్యుత్ సరఫరాను గురువారం నాటికి పూర్తిగా అధికారులు పునరుద్ధరించక పోతే ప్రజలు నుంచి కూడా నిరసనలు వ్యక్తమయ్యే పరిస్థితి వస్తుం దేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గతంలో వచ్చిన తుఫానుల కంటే ఈ 'ఆర్నబ్' తుఫాను ప్రభావం బలంగా వుండి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. దీని ప్రభావం ఎన్ని రోజులు వుంటుందో తెలియదు గానీ రోజువారీ కూలి పనులకు వెళ్లి కుటుంబాలను పోషించుకునే వారికి కోలుకోలేని దెబ్బే. కుటుంబాలను పోషించుకోవడానికి అప్పులు చేయక తప్పదు! ఎన్నికలు సమీపిస్తున్న ఈ సమయంలో ఇటువంటి విపత్తు రావటం దురదృష్టమే! రాష్ట్ర ప్రభుత్వం ఈ సమయంలో ప్రజలను ఎలా ఆదుకుంటుందో, ఎలా ఓదార్చుతుందో చూడాలి!

ఉల్లిపాలెం సెగ్మెంట్ వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి మద్దాల నీలిమకు మద్దతుగా ప్రచారం

కోడూరు, రూరల్ ఉల్లిపాలెం :

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉల్లిపాలెం సెగ్మెంట్ వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి మద్దాల నీలిమను గెలిపించాలని కోరుతూ వైసీపీ నాయకుడు గౌతమ్ ఉల్లిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను కలుసుకుంటూ మద్దాల నీలిమకు మద్దతు తెలిపి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.



ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:

ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమం కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టాభి భవన్ నందు ఏఐసీసీ పిలుపుమేరకు ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమం ఇన్చార్జిగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ గురువారం మచిలీపట్నం కాంగ్రెస్ ఆఫీస్ నందు మీడియా మిత్రుల సమావేశం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హరికుమార్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సయ్యద్ అజ్మతుల్లా హుసైనీ మాట్లాడుతూ భారతదేశంలో ఓట్ల చోరీ జరుగుతుంది దీనికి ప్రధాన సూత్రధారులు ముగ్గురు మోడీ అమిత్ షా ఎలక్షన్ కమిషనర్ చైర్మన్ జ్ఞానేశ్వర్ వీరు ముగ్గురు భారత ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. వారికి అనుకూలమైన ఓట్లు ఉంచి ప్రతిపక్ష నాయకుల ఓట్లను చోరీ చేస్తున్నారు. దీని ద్వారా భారత రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అనేక సందర్భాలలో తెలిపారు. అయినా ఎన్నికల కమిషనర్ నిమ్మకి నీరు పెట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ పాకల పాటి హరికుమార్ రాజు మాట్లాడుతూ నూతనంగా పోటీ చేస్తున్న జడ్పిటిసి సభ్యులు మరియు ఎంపీటీసీ సభ్యులు మున్సిపల్ కార్పొరేటర్లు వారు గ్రామాల స్థాయిలో విస్తృతంగా పర్యటించి జరగబోవు ఎన్నికల్లో విజయం సాధించాలని అదేవిధంగా 2029 నాటికి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఇది ఒక ఎక్సర్‌సైజ్ లాంటిదని భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏఐసీసీ పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు అబ్దుల్ మతిన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆఫీసు అడ్మిన్ కొడమంచిలి చంద్రశేఖర్, పిసిసి మెంబర్ నల్లబోలు కుమారి మరియు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు వెలిసాలా సుబ్ర హ్మ ణ్యం, మచిలీపట్నం మేయర్ అభ్యర్థి రహీ ఘున్నిసా, స్టేట్ మైనారిటీ సెల్ చిన్న బాజీ మరి యు జడ్పిటిసి సభ్యులు కార్పొరేట్ అభ్యర్థులు వివిధ సంఘాల నాయకులు మరియు మైనారిటీ నాయకులు మహమ్మద్ దాదా సాహెబ్ కిసాన్ సెల్ నాయకులు గరికిపాటి శంకర్ ఎస్సీ సెల్ నాయకులు ఎన్ కుమార్ లింగాల సుధాకర్ రావు, జనార్దన్, జెన్యావుల లీల కృష్ణ అమ్మాజీ చిలుకోటి ప్రసాద్ వర్మ రౌతు రాంబాబు పి జ్యోతి జన్ను వెంకటేశ్వరరావు తమల ఝాన్సీ రాణి మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

ప్రజాభూమి
జనరల్ 13
శుక్రవారం 30 అక్టోబర్ 2026

ఆర్నాబ్ తుఫాన్ బీభత్సం.. అపార నష్టం చిత్ర మాలిక

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

బంగాళా ఖాతం లో ఏర్పడ్డ ఆర్నాబ్ తీవ్ర తుఫాన్ దెబ్బకు రైతాంగానికి కాకుండా అందరికీ కోలుకోలేని నష్టం మిగిల్చింది. 27వ తేది ఆరు గంటలకు ప్రారంభమైన తుఫాన్ ప్రభావం 28వ తేదీ సాయంత్రం 6గంటల వరకు విలయ తాండవం చేసింది. ఏకంగా 140 కిలోమీటర్ల స్పీడుతో వీచిన భికర గాలులు ప్రకృతి బీభత్సం సృష్టించింది. ఎక్కడ చూసినా కొబ్బరి చెట్లు గాలులు దెబ్బకు విరిగిపడ్డాయి. కొన్ని చెట్లు కోకటివేలతో పడిపోయాయి. అరటి చెట్లయితే నామరూపాలు లేకుండా పడిపోయాయి. ఒకటి రెండు నెలల్లో పంట చేతికొచ్చే పంట చేతికొచ్చే వరిచేలు నెలకొరిగి పోయాయి.



ఇక రొయ్య, చేప సాగు రైతు లకు తుఫాన్ భీబత్సం భారీ నష్టం కలుగ చేసింది.

ఈ తీవ్ర వాయుగుండ ప్రభావం రైతంగానికి నష్టం వేల కోట్లు రూపాయలు ఉంటుంది అని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పంటల బీమా వర్తింప చేయాలనిరైతంగం కోరుతున్నారు. భారీ వృక్షాలు కోకటివేలతో పడిపోవడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. వాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా విద్యుత్ లేకపోవడంతో ప్రజలంతా అంధకారంలోనే మగ్గాల్సి వస్తుంది వెంటనే విద్యుత్తు పునరుద్ధరించాలని కోరుతున్నారు.

అర్ణబ్ తుఫాన్‌తో కొత్తపేట నియోజకవర్గంలో భారీ నష్టం

- రహదారులపై పడిన చెట్ల తొలగింపులో స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు
- రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది, పంట నష్టం అంచనాలు వేయిస్తున్నాం

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

అర్ణబ్ తుఫాన్ ప్రభావంతో కొత్తపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో పంటలు, రహదారులు, విద్యుత్ వ్యవస్థతో పాటు పలు ప్రాంతాల్లో ఇళ్లకు నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఉదయం నుంచి పర్యటించిన ఆయన, సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు.

కొత్తపేట మండలం పలివెల వంతెన నుంచి మోడేకుర్రు శివారు వరకు రహదారిపై కూలిన చెట్లను తొలగించేందుకు కూటమి నాయకులతో కలిసి జేసీబీలను ఏర్పాటు చేసి సహాయక చర్యలను ఎమ్మెల్యే దగ్గరుండి పర్యవేక్షించారు. చెట్లు తొలగించడంతో వాహనాల రాకపోకలకు మార్గం సుగమమైంది. తుఫాన్ కారణంగా వరి, అరటి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మరో పది రోజుల్లో కోతలు కోసుకుని ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకోవాలని భావించిన రైతులకు తుఫాన్ తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. ఆత్రేయపురం మండలంలోని పులిదిండి, వద్దిపర్రు, లొల్ల, ఉచ్చిలి తదితర గ్రామాల్లో అరటి



తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఎకరాకు సుమారు రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు పంట నష్టంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆత్రేయపురం మండలంలో పలు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే, దెబ్బతిన్న ఇళ్లను కూడా పరిశీలించారు. నాలుగు మండలాల్లోని పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని, వారికి రాత్రి భోజనం, బుధవారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

అమలాపురం--రావులపాలెం మార్గంలో సహాయక చర్యలు

అమలాపురం--రావులపాలెం ప్రధాన రహదారిపై భారీగా చెట్లు కూలిపోవడంతో రాత్రివేళ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయని ఎమ్మెల్యే తెలిపారు. హైదరాబాద్ నుంచి వస్తున్న బస్సులు కూడా అమలాపురం వైపు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పలివెల కండ్రిగ వద్ద పెద్ద చెట్లు కూలిపోవడంతో వాహనాలు ముందుకు కదలలేక నిలిచిపోయాయని చెప్పారు. బస్సుల్లో ఉన్న చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాత్రంతా వాహనాల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రహదారిపై కూలిన చెట్లను తొలగించి బస్సులు, కార్లు అమలాపురం వైపు వెళ్లేలా చేసేందుకు స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల వరకు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.

10 వేల ఎకరాలకు పైగా పంటలకు నష్టం

ఆత్రేయపురం మండలంలో 5 వేల ఎకరాలకు పైగా వరి, మరో 5 వేల ఎకరాలకు పైగా అరటి సాగు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తుఫాన్ ప్రభావంతో కొత్తపేట, రావులపాలెం మండలాలతో పాటు ఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లోనూ రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పంట నష్టం అంచనాలు వేయిస్తున్నామని తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు

తుఫాన్ కారణంగా పడిపోయిన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించడం, దెబ్బతిన్న విద్యుత్ లైన్లను సరిచేసి సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రహదారులను ముందుగా క్లియర్ చేసి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యుత్, ఇతర మౌలిక వసతుల పునరుద్ధరణపై అధికారులు దృష్టి సారించారని చెప్పారు. అధికారులతో పాటు కూటమి నాయకులు కూడా సహాయక చర్యల్లో విస్తృతంగా పాల్గొంటున్నారని ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు తెలిపారు.

విద్యుత్ పునరుద్ధరణలో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం

- అదనపు సిబ్బంది, సామగ్రిని సమకూర్చి పనులు వేగవంతం చేయాలి
- మచిలీపట్నం, పెడనలో పునరుద్ధరణ పనుల పరిశీలన

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

అర్నాబ్ తుఫాను ప్రభావంతో వీచిన బలమైన ఈదురుగాలుల కారణంగా కృష్ణా జిల్లాలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో, పునరుద్ధరణ పనుల్లో జాప్యంపై జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డీకే బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు అదనపు సిబ్బంది, అవసరమైన పరికరాలు, సామగ్రిని సమకూర్చుకుని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావంతో మచిలీపట్నం పట్టణ పరిధిలో 11 కేవీకి చెందిన ఐదు ఫీడర్లు నిలిచిపోవడంతో సుమారు 15 వేల మంది విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం ఐదు బృందాలు పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమై ఉండగా, పనుల వేగాన్ని పెంచేందుకు అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మరో 15 ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన పునరుద్ధరణ పనులను సాయంత్రంలోగా పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు.

పెడనలో పనులపై క్షేత్రస్థాయి సమీక్ష

పెడన పట్టణంలో 33 కేవీ విద్యుత్ లైన్ నిలిచిపోవడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పర్యటించి పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఏపీసీపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో పాటు జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ అంతరాయం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనులకు అవసరమైన సిబ్బంది, పరికరాలు, ఇతర సామగ్రిని వెంటనే సమకూర్చుకుని,



క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు సిబ్బంది సహాయం కోసం ఒంగోలు నుంచి విద్యుత్ శాఖ బృందాలు చేరుకోనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వారి సహకారంతో మిగిలిన పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు విద్యుత్ అంతరాయం వల్ల కలుగుతున్న అసౌకర్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలని, సరఫరా పునరుద్ధరణ పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

పర్వతనేని మారుతాంబకు ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి నూజీవీడు

ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామానికి చెందిన నూజీవీడు నియోజకవర్గ ఐ,టీడీపీ ఉపాధ్యక్షులు పర్వతనేని రమణ కుమార్ నాయనమ్మ పర్వతనేనిపాండురంగారావు (కాట్రేని పాడు రాజా) తల్లిగారైన శ్రీమతి పర్వతనేని మారుతాంబ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని మంత్రి కొలుసు పార్థసారథిఎమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. పేరు పేరునా కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె కుటుంబానికి చేసిన త్యాగాలు, ప్రేమను, అనురాగాన్ని గుర్తు చేసుకొని ఘన నివాళులు అర్పించారు.మంత్రి వెంట నూజీవీడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యనమందల శ్రీనివాసు, గ్రామ పెద్దలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ బీసీ, మహిళల ఓటర్ జాబితా తుది ప్రచురణ విడుదల

- మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పురపాలక సంఘం పరిధిలోని 44 వార్డులకు సంబంధించి ఎన్నికల నిమిత్తం ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మహిళల ఓటర్ జాబితా తుది ప్రచురణ ఫారం 6 ద్వారా విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ డి కిరణ్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రచురణ ప్రతులను పురపాలక సంఘం, ఆర్ డి ఓ, తాసిల్దార్ కార్యాలయంల లో వద్ద ప్రదర్శించినట్లు తెలిపారు. కావున ఓటర్లు ప్రజలు గమనించవలసిందిగా కమిషనర్ కిరణ్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తుఫాను ప్రభావం నుంచి సాధారణ స్థితికి తాళ్లపూడి

- గ్రామాల్లో వర్షపు నీటి తొలగింపు.. పంట పొలాలు, కాల్వలు, చెరువుల పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి:

తుఫాను ప్రభావంతో తాళ్లపూడి మండలంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని తహసీల్దార్ లక్ష్మి లావణ్య తెలిపారు. గ్రామాల్లో చేరిన వర్షపు నీటిని తొలగించే చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. బుధవారం నాటి పరిస్థితులపై స్పందించిన ఆమె.. గజ్జరం వద్ద రోడ్డుపై పడిన చెట్టును తొలగించే విషయంలో విద్యుత్ శాఖ అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు.

కొవ్వాడ కాల్వ పరిస్థితి, గజ్జరం చెరువు, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించినట్లు తెలిపారు. తుఫాను పునరావాస కేంద్రాల్లో బాధితులకు భోజన సదుపాయం కల్పించి, అనంతరం వారిని ఇళ్లకు పంపించినట్లు తహసీల్దార్ వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిస్థితులను పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా వాడపల్లి వెంకన్న
వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు గురువారం ఉదయం దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు విష్వక్సేన పూజతో కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం పుణ్యాహవచనం, ఋత్విక్ వరుణ, దీక్షాధారణ, అగ్నిప్రతిష్టాపన, అకల్మష హోమం, దిగ్దేవతా ప్రార్థన, విశేషార్చన అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థప్రసాదాలను పంపిణీ చేసారు. అలాగే సాయంత్రం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మృత్తికాసంగ్రహణం, శాలావిహారణ, అంకురార్పణ, వాస్తుపూజ, అగ్నిమధనం, త్రేతాగ్ని ప్రణయనం, వాస్తుహోమం, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలు



సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు. రాత్రికి పరావాసుదేవ అలంకరణలో స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సేవతో బ్రహ్మోత్సవాల తొలిరోజు కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగనున్నాయి.

ఏలూరు బార్ అసోసియేషన్ సభ్యులతో
ఎన్డీఏ కూటమి నేతల ప్రచారం

ప్రజాభూమి ఏలూరు

నగర కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు విజయంతో పాటు,కూటమి కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఇందులో భాగంగా గురువారం ఏలూరు అడ్వకేట్ బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ సభ్యులతో ప్రచార కార్యక్రమం నిర్వహించి,కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి),ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు బార్ అసోసియేషన్ సభ్యులను కలుసుకుని నగర అభివృద్ధి,ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన వంటి అంశాలను ప్రస్తావిస్తూ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి



గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోనే సీతారామారావు,ప్రధాన కార్యదర్శి నిమ్మల జ్యోతికుమార్,వైస్ ప్రెసిడెంట్ నిశంకర కృష్ణారావు,పితాని దుర్గాప్రసాద్,లైబ్రరీ సెక్రటరీ కొట్టారు కృష్ణ కిషోర్,పి. విజయానంద్,మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, జనసేన నాయకులు నారా శేషు,బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మిత్రధర్మాన్ని పాటించి సమిష్టిగా ప్రచారాన్ని ముమ్మరం చెయ్యాలి

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి నూజీవీడు

నూజీవీడు మునిపాలిటీలో గురువారం 34 వార్డులో కూటమిపార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా,అధికారిక కౌన్సిలర్లు అభ్యర్థులతో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి డోరు టూ డోరు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ రెండున్నర ఏళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమిపార్టీ అభ్యర్థులను ఘనవిజయం సాధించేలా సంపూర్ణ మద్దతును ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నూజీవీడు నియోజక వర్గంతో పాటు మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, పట్టణ ప్రజలు తమ సంపూర్ణ మద్దతును ఇవ్వాలని మంత్రి కోరారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, 85 శాతం పైగా పనులు జరిగాయని అన్నారు. మరల మరో రూ 155 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని మంజూరు కాగానే మిగిలిన పనులు చేపడతామని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యఖర్చులు భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్ల రూపాయలు ఆర్థిక సాయం అందేలా కృషిచేసినట్లు మంత్రి తెలిపారు. సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ తమకు కలిగిన ప్రయోజనాన్ని ఇతరులకు వివరించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. మానవత్వం ఉన్న కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాలు ప్రజలు దీవించి, పోటీచేస్తున్న అభ్యర్థులందరినీ మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా, పోటీలో ఉన్న అధికారిక అభ్యర్థులు, కూటమిపార్టీ నాయకులు,వార్డునాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 30 అక్టోబర్ 2026



చిత్తపూరులో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన హరినాథ్

ప్రజా భూమి ప్రతినిధి – చాట్రాయి.

సీపీఐఎంఎల్ లిబరేషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం చాట్రాయి మండలం చిత్తపూరు నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు డి హరినాథ్ గురువారంప్రారంభించారు. ఏలూరు జిల్లా పరిషత్ చాట్రాయి జడ్పిటిసిఅభ్యర్థిగా పోటీ చేస్తున్న దుర్గం పుల్లారావు, చిత్తపూరు ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న కలపాల జ్యోతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హరినాథ్ ప్రసంగిస్తూ మతోన్మాద ఫాసిస్ట్ శక్తులను ఓడిద్దాం సనాతన ధర్మాన్ని వ్యతిరేకిద్దాం! విద్యా వైద్యం ఉపాధి గౌరవప్రదమైన జీవనానికై పోరాడుదాం రాజకీయ ఆర్థిక సామాజిక సమానత్వాల కోసం పోరాడదాం అని పిలుపునిచ్చారు.గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, ప్రజల కనీసం నివాస గృహాలు, రోడ్లు,పారిశుద్ధ్యం, ఉపాధి, పెన్షన్లకై పోరాడుదాం. రాజ్యాంగాన్ని కాపాడుదాం!ప్రజల కోసం నిత్యం పనిచేసే ఎర్రజెండా ముద్దుబిడ్డలు కామ్రేడ్లు దుర్గం పుల్లారావు, కలపాల జ్యోతిని, మూడు నక్షత్రాల జెండా గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగాహరినాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మండల కార్యదర్శి కలపాల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు చాట్ల బాబురావు, దుర్గం పూజిత, పరికల కళావతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాటాకులగూడెం టిడిపి కూటమి
ఎంపీటీసీ అభ్యర్థి జాస్తి హేమ విస్తృత ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం తాటి ఆకులగూడెం కూ టమి టిడిపి అభ్యర్థి జాస్తి హేమ పాలచర్ల బ్రిందికలపాడు తాటి ఆకులగూడెం గ్రామాల్లో విస్తృత ప్రచారం టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, టిడిపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు ఏలూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం, గూడపాటి పుల్లయ్య చౌదరి ఆధ్వర్యంలో జాస్తి సత్యనారాయణ, జాస్తి హేమ గ్రామాల్లో గురువారం ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎంపీటీసీగా గెలిపిస్తే గ్రామాల్లో సిసి రోడ్లు మౌలిక సదుపాయాలతో పాటు త్రాగునీరు సౌకర్యం సీసీ ట్రైన్లు వంటి సమస్య లూ పరిష్కారానికి కృషి చేస్తానని జాస్తి హేమ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జడ్పిటిసి కూరం నాగమణి ఎంపీటీసీగా నన్ను సైకిల్ గుర్తు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జాస్తి సత్యనారాయణ ,మాజీ సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన నాయకులు రాయి సుబ్బారావు, దొంగ మురళి, గంధం వెంకటేష్, గంధం రాజేష్, మంగరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో అవినీతి రూపుమాపడం
ప్రతీ ఒక్కరి బాధ్యత

- అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ జి.వి. కృష్ణారావు




ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా.

అవినీతి నిర్మూల ప్రతి ఒక్కరి బాధ్యత అని అవినీతి విరోధక శాఖ డిఎస్పి కృష్ణారావు అన్నారు. ఏలూరు ఏసీబీ డిఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా సమాజంలో అవినీతిని రూపుమాపడం కోసం అవినీతి నిరోధక శాఖ కళాశాలల స్థాయిలో విద్యార్థులకు, ప్రభుత్వ కార్యాలయాలలోను , వివిధ రంగాలలోని ప్రజలకు విస్తృత అవగాహనకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. ప్రజలకు కరపత్రాల ద్వారా ప్రముఖ కూడళ్లలో గోడ పత్రికల ద్వారా అవగాహన నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో అవినీతిని రూపుమాపడం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాలలో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా 9440446157, 9440446158, 9440446159 ఫోన్ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదీదారుని వివరాలు గో ప్యంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయ ప్రతినిధులతో అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. అవినీతి నిరోధక శాఖ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసు, సిబ్బంది, పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధే మా నమ్మకం.. ప్రజల ఆశీస్సులే మా బలం

- రామచంద్రపురంలో ఎన్నికల ప్రచార జోరు పెంచిన మంత్రి సుభాష్
- చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో కలిసి 7, 8వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం





ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రచారాన్ని ఉధృతం చేశారు. పట్టణంలోని 7 వ వార్డులో గురువారం మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావు, 7వ వార్డు కూటమి అభ్యర్థి రాయుడు మణికంఠ,(బిజెపి) ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకురాలు మజ్జి పద్మావతి, చిక్కాల దొరబాబు, కర్రి చిట్టిబాబు లతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను నేరుగా కలుసుకుంటూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నవంబర్ 1న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు 32 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

చైర్మన్‌కు ఒక ఓటు.. వార్డు అభ్యర్థికి మరో ఓటు... వేయండి.

ఈసారి మున్సిపల్ చైర్మన్‌ను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఓటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని మంత్రి సుభాష్ సూచించారు. చైర్మన్ అభ్యర్థికి, వార్డు కౌన్సిలర్ అభ్యర్థికి వేర్వేరుగా ఓటు వేసి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.పట్టణ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, చైర్మన్‌తో పాటు వార్డు కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

30 ఏళ్ల రాజకీయ అనుభవం.. ఉన్న నాయకుడు టిడిపి అభ్యర్థి శేషారావు

మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు విద్యావంతుడని, సుమారు 30 ఏళ్ల రాజకీయ అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై విస్తృత అవగాహన కలిగిన నాయకుడని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. రామచంద్రపురం పట్టణం మరింత అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందాలన్నా స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు. అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలు తమ ఓటు ద్వారా పట్టణ భవిష్యత్తుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే స్థానిక ఎన్నికల్లో తమకు ప్రజల మద్దతు తెస్తాయని మంత్రి సుభాష్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు.

గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న నష్టాలను, ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. పట్టణ ప్రగతి, సంక్షేమ పథకాల కొనసాగింపు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతోందని తెలిపారు. అభివృద్ధిని కొనసాగించాలంటే ప్రజల మద్దతు అవసరం. రామచంద్రపురం పట్టణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని మంత్రి సుభాష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

వార్డుల్లో ఉత్సాహంగా ప్రచారం.. కూటమి అభ్యర్థులకు మద్దతు కోరిన మంత్రి

7వ వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి సుభాష్, చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని కోరారు. ప్రచారంలో భాగంగా స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కూటమి బీజేపీ అభ్యర్థి రాయుడు మణికంఠ, కర్రి చిట్టిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కుటుంబాల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి




ప్రజాభూమి ప్రతినిధి నూజీవీడు

నూజీవీడు పట్టణంలో గురువారం సాయంత్రం 14వ వార్డు అపార్ట్మెంట్లు దగ్గర ఖాళీస్థలంలో "నూజీవీడు మాదిగ ఆత్మీయ కలయిక" కార్యక్రమంలోముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మరో ముఖ్యఅతిథిలుగా శాసనమండలి సభ్యులు వర్ల రామయ్య,ఏపి మహిళలు సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి పీతల సుజాత లు పాల్గొన్నారు. కూటమి పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా, పోటీలో ఉన్న అధికారిక అభ్యర్థులు సభకు పరిచయాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు మరియు దళిత వర్గాలు సమగ్ర అభివృద్ధికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులందరికీ పారదర్శకంగా అందిస్తోందని తెలిపారు. నూజీవీడు పట్టణాన్ని అన్నిరంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కూటమి అభ్యర్థులు విజయంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఎస్టీ, ఎస్సీ, ముస్లిం మైనార్టీ, అన్ని వర్గాలు ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేసే కార్యక్రమాలు చేసింది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. కూటమిపార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతు తెలిపి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల బరిలో ఉన్న కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి, ప్రజాసేవకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూప్రజాభిమానం ఉన్న ప్రజానాయకులు మంత్రి కొలుసు పార్థసారథి గొప్పనాయకులు అని, ఆయన నియోజకవర్గంలో మాదిగల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొనుట నాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాలు హక్కులు పరిరక్షణ, అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందని పేర్కొన్నారు. మాదిగ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి, వారి సామాజిక న్యాయానికి కూటమి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలు అత్యంత కీలకమైనవని, ఈ ఎన్నికల్లో కూటమి పార్టీల తరపున పోటీచేసే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి ప్రజావ్యతిరేక శక్తులకు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. బలహీనవర్గాలు ఐక్యతతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని, కూటమి విజయానికి మాదిగ సోదరులు పూర్తిమద్దతు ప్రకటించాలని ఆయన కోరారు.ఏపి మహిళలు సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి పీతల సుజాత మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలు సంక్షేమం, అభివృద్ధి, మహిళలు ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు.?స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి, ప్రజాసంక్షేమ పాలనకు బాసటగా నిలవాలని కోరారు.అన్ని వర్గాలు కుటుంబాలు సమాజంలో ఆర్థికంగా, సామాజిక పరంగా, శాంతియుతంగా జీవించాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో తుఫాన్ విపత్తులను ఎప్పటి కప్పుడు పరిస్థితిని గమనిస్తూ, ఒక్క ప్రాణనష్టం జరగకుండా చూశారని అన్నారు.

అన్నివర్గాలు ప్రజలు పోటీచేస్తున్న అభ్యర్థులనుఆశీర్వదించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో ఏపి అగ్రిమిషన్ వైస్- చైర్మన్ మరియు నూజీవీడు నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమిపార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా, పోటీలో ఉన్న కౌన్సిలర్లు అభ్యర్థులు, మాదిగ సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, మాదిగ సంఘపెద్దలు, ఎక్కువ సంఖ్యలో ఎస్సీ ప్రజలు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కాజులూరులో కూటమి పొత్తు ధర్మానికి నేతలు మూట్లు

- కాజులూరు,జగన్నాథగిరి గ్రామాల్లో జనసేన టిడిపి అభ్యర్థులకు బి ఫారాలు అందజేసిన నేతలు
- అనివార్యమైన కూటమి అభ్యర్థుల ఫ్రెండ్లీ పోటీ
- పార్టీలు,గుర్తుల కేటాయించిన రిటర్నింగ్ అధికారులు



కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి

కాజులూరు మండలంలో ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి కూటమి బలపరిచిన అభ్యర్థులకు కూటమి ధర్మాన్ని విస్మరించి టిడిపి, జనసేన నేతలు ఆయా పార్టీల అభ్యర్థులకు ఒకే ఎంపిటిసి స్థానానికి రెండు పార్టీల అభ్యర్థులకు బి ఫారాలు అందజేసి కూటమి ధర్మాన్ని విస్మరించారు.దీంతో కాజులూరు-1, జగన్నాథగిరి గ్రామాల్లో అక్కడ అభ్యర్థులు రెండు పార్టీల నుండి బి ఫారాలు అందజేయడంతో అయోమయానికి గురయ్యారు. దీంతో ఆయా చోట్ల ద్విముఖ పోటి జరగాల్సి ఉండగా త్రిముఖ పోటీ అనివార్యమైంది.కూటమి పార్టీల అధినేతలు సిఎం చంద్రబాబు నాయుడు,ఉప సిఎం పవన్ కళ్యాణ్ తరుచూ ఆయా పార్టీల శ్రేణులకు పదేపదే హెచ్చరికలు చేస్తుంటే రాష్ట్ర వ్యాప్తంగా క్రింది స్థాయి శ్రేణులు వారి హెచ్చరికలకు అణుగుణంగా మసలుకున్నా నేతలు మాత్రం అవేమి తమకు వర్తించవంటూ తామపని తాము చేసుకుంటున్నారు. ఇందుకు ఉదాహరణ రామచంద్రపురం నియోజకవర్గంలో జనసేన, టిడిపి నేతలు ఎంపిటిసి అభ్యర్థులకు బి ఫారాలు అందజేసిన తీరు స్పష్టం మౌతోంది.మండల పరిధిలో 20 ఎంపీటీసీ స్థానాలకు 48 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. బిజెపి పార్టీ నుండి ఒకరు, తెలుగు దేశం పార్టీ నుండి 11 మంది,జెనసేన పార్టీ నుండి 10 మంది, వైకాపా నుండి 20 మంది, స్వతంత్ర అభ్యర్థులుగా 6 గురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ ముగిసేసరికి మొత్తం 48 మంది పోటీలో ఉన్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని జగన్నాథగిరి ఎంపిటిసి స్థానానికి వైకాపా తరపున గుత్తుల లోవరాజు, టిడిపి తరపున వనుం సత్యనారాయణ, (సత్తిబాబు) జనసేన తరపున బెజవాడ ఉదయ్ లక్ష్మణప్రసాద్, పోటీలో ఉన్నారు.టిడిపి అభ్యర్థి సత్యనారాయణకు మంత్రి వాసంశెట్టి సుభాస్ తండ్రి సత్యం,జనసేన తరపున బెజవాడ ఉదయ్ లక్ష్మణప్రసాద్ కు రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు ఆయా పార్టీల తరపున బి ఫారాలు అందజేసారు.దీంతో ఆయా గ్రామాల్లో ఎంపిటిసి స్థానాలకు త్రిముఖ పోటీ అనివార్యమైంది. మండలంలో ఎంపిపి స్థానం టిడిపి కి, జెడ్పీటిసి టికేట్ జనసేన పార్టీలకు కేటాయించారు. ఈనేపద్యంలో మండలంలో ఇలాంటి పరిస్థితిల్లో ఆయా చోట్ల ఎంపిపి జెడ్పీటీసీ అభ్యర్థులు మాత్రం ఓటర్లను ఏవిధంగా ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించాలన్న సందిగ్ధంలో పడనున్నారు. వాస్తవానికి ఇక్కడ ఫ్రెండ్లీ పోటీ కాని జరిగితే మాత్రం వైకాపా తరపున పోటీ చేసిన అభ్యర్థులకు మాత్రం గెలిసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఇది ఇలాఉండగా కాజులూరు మండలంలో ఎంపిపి, జెడ్పీటీసీ స్థానాలు జనరల్ కేటగిరీలో కేటాయిస్తారని మండలంలో ఆశావాహులు ఉత్కంఠతో ఎదురుచూసారు. తీరా రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో ఆశావహులను నిరాశకలించాయి.ఏది ఏమైనా రానున్న ఎన్నికల్లో పరిణామాలు ఏవిధంగా ఎవరికి అనుకూలంగా ఉంటాయో అని ఓటర్లు సైతం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు ఇలాంటి పరిస్థితుల్లో కూటమి అభ్యర్థులు గెలుపుకు బి ఫారాలు అందజేసిన నేతలు ఏవిదంగా సమర్థించుకుంటారో వేసి చూడాల్సిందే.

ప్రజాభూమి

జనరల్ 15

శుక్రవారం 30 అక్టోబరు 2026

ప్రతీ గృహములో తెదేపా సంక్షేమ, అభివృద్ధి బీజాలు

కూటమి శ్రేణుల గెలుపుకి ప్రతీ కార్యకర్త పనిచేయాలి

దేవీపట్నం మండలంలో విస్తృత ప్రచారం చేసిన ఎమ్మెల్యే

పాల్గొన్న స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబురమేష్,సీతంశెట్టి వెంకటేశ్వరరావులు



ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి బీజాలు ప్రతీ గృహంలో ఉన్నాయని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. దేవీపట్నం మండలంలో ఆమె జనసేన జడ్పీటీసీ అభ్యర్థి చారపు వెంకట రాయుడు మరియు ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కొరకు మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్ ల సౌజన్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పై వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చెప్పాం.. చేస్తున్నాం..అనే కోణంలో విస్తృత ప్రచారం చేశారు. ఇంకా చేయాల్సిన హామీలన్నీ క్రమం తప్పకుండా అమలు చేసే సమర్థ ప్రభుత్వం తమదే అన్నారు. స్థానిక ఎన్నికల్లో జెడ్పీటీసీ అభ్యర్థిగా చారపు వెంకట రాయుడిని, వీూజ అభ్యర్థులను ఆశీర్వదించా లని ఓటర్లను అభ్యర్థించారు.

తెలుగుదేశం అభ్యర్థుల విస్తృత ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

రంప ఎంపీటీసీ అభ్యర్థి పొడియం సీతామహాలక్ష్మి తెలుగుదేశం పార్టీ R&R కాలనీ సీతపల్లి లో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న కూటమి నాయకులు సీతపల్లి గుడి చైర్మన్ కుంజం బాపన్న దొర, మాజీ సీతపల్లి గుడి చైర్మన్ పండా బాబీ, కంగల మనోహర్, మాజీ సర్పంచ్ చవలం బాపన్న దొర,కుంజం రామకృష్ణ దొర, కొమరం రాము తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా

పంట నష్టాల నివారణకు చర్యలు

- పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే తొలగించాలి
- శాస్త్రవేత్తల సూచనలపై రైతులకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ:

అర్నబ్ తుపాను ప్రభావంతో జిల్లాలో వ్యవసాయ రంగానికి ఎదురైన నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, పంట నష్టాల అంచనాను వాస్తవ పరిస్థితుల ఆధారంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. తిరువూరు మండలం, మల్లెల గ్రామంలో పర్యటించారు. గ్రామం లోని వరి పొలాలను సందర్శించి, గాలులకు నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. పంట ఏ దశలో ఉందో, ఎంత విస్తీర్ణంలో పైరు పడిపోయిందో, దిగుబడి, ధాన్యం నాణ్యతపై ఎలాంటి ప్రభావం పడే అవకాశం ఉందో వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంట పొలాల్లో నిలిచిన మురుగునీటిని వెంటనే బయటకు తోడేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటంతోపాటు, గింజలు మొలకెత్తకుండా, ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరి పంట నేలకొరిగిన పరిస్థితుల్లో గింజలు మొలకెత్తడం, ధాన్యం రంగు మారడం, ఫంగల్ సంబంధిత సమస్యలు తలెత్తడం వంటి వాటిని తగ్గించేందుకు పంట పరిస్థితిని బట్టి తగిన నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వీటిపై శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలను రైతులకు తెలియజేయాలన్నారు. రైతులకు ఎదురైన ఇబ్బందులను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు సరైన సమయంలో సాంకేతిక సూచనలు అందించడం, పంటలను సాధ్యమైనంతవరకు కాపాడుకునేలా మార్గనిర్దేశం చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతులకు అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట తిరువూరు ఆర్డీవో ఎ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి

-వడ్డీగూడెం, రేఖపల్లి, రాజుపేటలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం





ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

వి.ఆర్.పురం మండలంలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం వడ్డీగూడెం, రేఖపల్లి, రాజుపేట గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి జడ్పీటీసీ అభ్యర్థి వాళ్ల విష్ణుప్రియతో పాటు వడ్డీగూడెం ఎంపీటీసీ అభ్యర్థి గొంది చంద్రయ్య, రేఖపల్లి ఎంపీటీసీ అభ్యర్థిని పాయం రమాదేవి, శ్రీరామగిరి ఎంపీటీసీ అభ్యర్థి ముత్యాల పోసిబాబులకు ఓటు వేసి గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసింది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మంచి పాలన, అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, వాళ్ల రంగారెడ్డి, బొర్రా నరసింహారావు, ఆచంట శ్రీను, ముత్యాల చంద్రశేఖర్, జనసేన వీర మహిళ బాగుల ప్రమీల, అంజన్‌రావు, బీజేపీ జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, కడుపు రాజు, అచ్చిరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణలో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం

- అదనపు సిబ్బంది, సామగ్రిని సమకూర్చి పనులు వేగవంతం చేయాలి
- మచిలీపట్నం, పెడనలో పునరుద్ధరణ పనుల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం



అర్నాబ్ తుఫాను ప్రభావంతో వీచిన బలమైన ఈదురుగాలుల కారణంగా కృష్ణా జిల్లాలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో, పునరుద్ధరణ పనుల్లో జాప్యంపై జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డీకే బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు అదనపు సిబ్బంది, అవసరమైన పరికరాలు, సామగ్రిని సమకూర్చుకుని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.తుఫాను ప్రభావంతో మచిలీపట్నం పట్టణ పరిధిలో 11 కేవీకి చెందిన ఐదు ఫీడర్లు నిలిచిపోవడంతో సుమారు 15 వేల మంది విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం ఐదు బృందాలు పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమై ఉండగా, పనుల వేగాన్ని పెంచేందుకు అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మరో 15 ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన పునరుద్ధరణ పనులను సాయంత్రంలోగా పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు.

పెడనలో పనులపై క్షేత్రస్థాయి సమీక్ష

పెడన పట్టణంలో 33 కేవీ విద్యుత్ లైన్ నిలిచిపోవడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పర్యటించి పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఏపీసీపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో పాటు జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.విద్యుత్ అంతరాయం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనులకు అవసరమైన సిబ్బంది, పరికరాలు, ఇతర సామగ్రిని వెంటనే సమకూర్చుకుని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అదనపు సిబ్బంది సహాయం కోసం ఒంగోలు నుంచి విద్యుత్ శాఖ బృందాలు చేరుకోనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వారి సహకారంతో మిగిలిన పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలకు విద్యుత్ అంతరాయం వల్ల కలుగుతున్న అసౌకర్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలని, సరఫరా పునరుద్ధరణ పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.





మైనర్ బాలికపై
లైంగిక దాడి.. నిందితుడి అరెస్ట్

అదృశ్యమైన బాలికకు సురక్షితంగా ఆచూకీ.. పోక్సో చట్టం కింద కేసు నమోదు



ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

పోలవరం జిల్లా అడ్డతీగల మండలంలో అదృశ్యమైన 17 ఏళ్ల మైనర్ బాలిక ఆచూకీని పోలీసులు గుర్తించారు. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా అపహరణ, లైంగిక దాడి, బెదిరింపులకు సంబంధించిన ఆరోపణలు వెలుగులోకి రావడంతో కేసును పోక్సో చట్టం కిందకు మార్చారు. ఈ కేసులో నిందితుడిగా పేర్కొన్న పలివెల వినయ్ (21)ను గురువారం పోలీసులు అరెస్ట్ చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.

అదృశ్యంపై ఫిర్యాదు.. పోలీసుల దర్యాప్తు

పోలీసుల వివరాల ప్రకారం.. అడ్డతీగల మండలంలోని ఓ గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక అక్టోబర్ 20వ తేదీ తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకుండా పోయింది. దీంతో బాలిక బంధువు అదే రోజు అడ్డతీగల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తొలుత అదృశ్యం కేసుగా నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి బాలిక ఆచూకీని గుర్తించారు.

బాధితురాలి వాంగ్మూలంతో కీలక విషయాలు

దర్యాప్తులో భాగంగా బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేయగా, వీరభద్రపురం గ్రామానికి చెందిన పలివెల వినయ్ తనను అపహరించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు, ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించినట్లు ఆమె వెల్లడించిందని పోలీసులు తెలిపారు.బాధితురాలి వాంగ్మూలం, సేకరించిన ఆధారాల మేరకు అక్టోబర్ 25న కేసులో భారతీయ న్యాయ సంహిత (దీచీూ)లోని సంబంధిత సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(ర్) తీ/ష 6 కింద నిబంధనలను చేర్చినట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.

పాపంపేట వద్ద అరెస్ట్.. జైలుకు తరలింపు

ఈ కేసులో నిందితుడిగా పేర్కొన్న పలివెల వినయ్‌ను అక్టోబర్ 29న పాపంపేట గ్రామం వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు అడ్డతీగల పోలీసులు వెల్లడించారు. అనంతరం అతడిని జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ నిమిత్తం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.ఈ కేసు దర్యాప్తును అడ్డతీగల పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి. వినోద్ నిర్వహిస్తున్నారు.

మైనర్ బాలికల రక్షణ కీలకం

మైనర్ బాలికలపై నేరాలకు సంబంధించి బాధితులకు సకాలంలో రక్షణ కల్పించడం, ఫిర్యాదులపై వేగంగా స్పందించడం, నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం అత్యంత కీలకం. బాధితురాలి గోప్యతను కాపాడటం, ఆమెకు అవసరమైన మానసిక సహకారం అందించడం కూడా అంతే ముఖ్యం.

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రచారానికి శ్రీకారం..!

జడ్పీటీసీ అభ్యర్థి ఆకుల అరుణ ఆధ్వర్యంలో మూడో వార్డులో ఇంటింటి ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి-నార్పల

నార్పల మండలం సుల్తాన్‌పేట మూడో వార్డులో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి అడుసుమల్లి ఇందుప్రియ ఎన్నికల ప్రచారాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభించారు.జడ్పీటీసీ అభ్యర్థి ఆకుల అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని ఇందుప్రియకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామదేవత పెద్దమ్మ తల్లి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.టెంకాయ చెట్ల వీధితో పాటు మూడో వార్డులోని ఎస్సీ కాలనీ,ఇందిరమ్మ కాలనీ, తిమ్మారెడ్డి రైస్‌మిల్ ప్రాంతం,దుగుమర్రి రోడ్డు పరిసరాల్లో పర్యటిస్తూ ఓటర్లను నేరుగా కలుసుకుని మద్దతు కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు ఉమామహేశ్వర నాయుడు, ఆలం శిరీష,బాలికల పాఠశాల కమిటీ చైర్మన్ తులసి,ప్రకాష్ నాయుడు,స్టోర్ డీలర్ నాగేంద్ర ప్రసాద్,యూనిట్ ఇన్‌చార్జులు శివానాయుడు,నడిమింటి రాము, హరీష్, వార్డు మెంబర్ రాంభూపాల్ రెడ్డి,మహేష్, గణేష్,రంగాపురం నరేంద్రతో పాటు పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మచిలీపట్నం డ్రైవర్స్ కాలనీలో కత్తితో దాడి

తండ్రి, కుమారుడికి గాయాలు.. ఆసుపత్రిలో చికిత్స

ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం

మచిలీపట్నంలోని డ్రైవర్స్ కాలనీలో కత్తితో జరిగిన దాడిలో ఇరువురికి గాయాలయ్యాయి. ఏనుగు సుబ్బారావు, సురేష్‌లపై కోసూరు నాగరాజు కత్తితో దాడి చేసినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనలో సుబ్బారావు, సురేష్ తీవ్రంగా గాయపడగా, జరిగిన పెనుగులాటలో నాగరాజుకు కూడా గాయాలైనట్లు తెలిసింది.స్థానికుల సమాచారం మేరకు క్షతగాత్రులను మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు.

గేదె విషయంలో వివాదం..

సుమారు పది రోజుల క్రితం గేదెకు సంబంధించిన విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తినట్లు సమాచారం. పశువులు నాగరాజు ఇంటివైపు వెళ్లడంతో మొదలైన వివాదం ఘర్షణకు దారితీసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కత్తితో దాడి జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.

సమాచారం అందుకున్న చిలకలపూడి పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని సీఐ నబీ తెలిపినట్లు సమాచారం.



పోలీసుల విచారణ అనంతరం దాడికి గల పూర్తి కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.